بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

ప్రపంచ వ్యాప్తంగా అహ్మదీయ జమాఅత్ సాధిస్తున్న అద్భుత ప్రగతి

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# వార పత్రిక బదర్ ఖాదియాన్

Weekly BADAR Qadian Telugu

సంపుటి 7
సంచిక 51-52
వార్షిక చందా 600/- రూ॥

Postal Reg. No. GDP-38/2020-2022 | 22-29 డిసెంబర్ 2022 క్రి.శ. | 22-29 ఫతహ్ 1401 హి.శం. | 27 జమాదిఉల్ అవ్వల్ 05 జమాదిఉస్సాని 1444 హి. ఖ.

**నేను ఎంతో గొప్పగా, పూర్తి నమ్మకంతో తెల్పునదేమనగా, నేను నిజాయితిపై ఉన్నాను. దేవుని అనుగ్రహం వలన ఈ మైదానంలో నాకే విజయం లభిస్తుంది.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:**

" నేను ఎంతో గొప్పగా, పూర్తి నమ్మకంతో తెల్పునదేమనగా, నేను నిజాయితిపై ఉన్నాను. దేవుని అనుగ్రహం వలన ఈ మైదానంలో నాకే విజయం లభిస్తుంది. నా దూరదృష్టి వెళ్ళినంత వరకు నేను పరిశీలనతో చూడగా ఈ ప్రపంచమంతయు నా సత్యత వలన నా అడుగుజాడలో ఉన్నట్లుగా చూస్తున్నాను. అతి సమీపంలోనే నేను అత్యంత ఘనమైన విజయాన్ని పొందుతాను. ఎందుకనగా నా వాక్కును బలపర్చుటకు మరొక నాలుక మాట్లాడుతుంది. నా చేతికి బలాన్ని చేకూర్చడం కోసం మరొక చేయి పని చేస్తుంది. కాని ప్రపంచం ఆ చేతిని చూడడం లేదు. కాని నేను మాత్రం ఆ చేతిని చూస్తున్నాను. నాలో నుండి ఒక దైవాత్మ మాట్లాడుతుంది. ఆ ఆత్మ నా ఒక్కొక్క పదానికి, వాక్యానికి జీవం పోస్తుంది. పైగా ఆకాశంలో ఒక ఉత్సాహం, ఉప్పెన ఉప్పొంగుతుంది. ఒక తెప్పలి వలే అతడు ఈ మట్టి మనిషిని నిలబెట్టాడు. కావున ప్రాయశ్చిత ద్వారము మూయబడని ప్రతి వ్యక్తి నేను నేనుగా నిలబడలేదని తెలుసుకొనును. సత్యవంతుడి గుర్తించని కన్నులు కూడ కన్నులేనా?. ఆకాశ పిలుపు పట్ల అవగాహనయే లేని వారిది కూడ ఒక జీవితమేనా?. "

**(రూహాని ఖజాయిన్ సంపుటి 3, ఇజాలే అవ్‌హామ్ పుట 403)**




దివి 01 అక్టోబర్ 2022న మస్జిద్ ఫతేహ్ అజీం (అమెరికా) ప్రారంభోత్సవ కార్యక్రమములో హుజూర్ అన్వర్ ప్రసంగించుతున్న దృశ్యం.




మస్జిద్ ఫతేహ్ అజీం (అమెరికా) యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమములో జాయిన్ నగర మేయర్ హుజూర్ అన్వర్ చేతికి నగరపు తాళం చెవులను అందిస్తూ.




మస్జిద్ ఫతేహ్ అజీం (జాయిన్ అమెరికా) యొక్క అందమైన దృశ్యం.




హుజూర్ అన్వర్ మస్జిద్ ఫతేహ్ అజీం (అమెరికా)ను ప్రారంభిస్తున్న దృశ్యం.




మస్జిద్ బైతుల్ అక్రామ్ (డేలస్, అమెరికా) యొక్క అందమైన దృశ్యం.





దివి 08 అక్టోబర్ 2022లో మస్జిద్ బైతుల్ అక్రామ్ (అమెరికా) యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమములో హుజూర్ అన్వర్ ప్రసంగిస్తున్న దృశ్యం.




దివి 01అక్టోబర్‌న హుజూర్ అ న్వర్ అయ్యదహుల్లాహ్ తలా బినస్రిహిల్ అజీజ్ గారు Lake Country News - Sun Prior ప్రతినిధులకు ఇంటర్వ్యూ ఇస్తున్న దృశ్యం.




దివి 07 అక్టోబర్ 2022న హుజూర్ అన్వర్ మస్జిద్ బైతుల్ ఖయ్యూమ్ (ఫోర్ట్ వర్త్, అమెరికా) ను ప్రారంభిస్తున్న దృశ్యం.



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం (1835-1908)




శాంతి దూత హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

بسم اللہ الرحمن الرحیم

نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ
وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ
خدا کے فضل اور رحم کے ساتھ
ھوالنّاصر

**అల్లాహ్ తాలా నాకు పదే పదే తెల్పుచున్నాడు. అతడు నాకు చాలా గౌరవాన్ని ప్రసాదించును. నా అభిమానాన్ని ప్రజలలో హృదయాలలో నాటును. నా జమాఅత్‌ను ప్రపంచ వ్యాప్తముగా విస్తరించును.నా వర్గీయులు విజ్ఞానం, వివేకంలో ఎంతగానో ప్రావీణ్య తను సాధించుదురు. వారు తమ సత్యతేజస్సుతో, తమ ఆధారాలతో, సంకేతాలతో అందరి నోరులను మూయించెదరు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీటి త్రాగును. ఈ జమాఅత్ వేగంగా విస్తరించును. అభివృద్ధి చెందును. చివరికి భూమండలంపైనే ఆధిక్యతను సాధించును.**

**నేడు ప్రపంచంలో మసీహ్ మౌవూద్ (అ) జమాఅత్ స్థాపించబడని ఖండమనేదియే లేదు.**
**అదే విధముగా తమ వంతు భాగాన్ని వసూలు చేసుకోని మతమే లేదు.**

**బదర్ పాఠకులకు సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి విశ్వాస భరితమైన ప్రత్యేక సందేశం.**

ఇస్లామాబాద్, యు.కే.
ఎంఏ 18-10-2022

ప్రియమైన బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు
అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ కాతహు.

అల్లాహ్ తాలా దయ వలన బదర్ వార పత్రిక " విశ్వవ్యాప్తముగా అహ్మదియ్య జమాఅత్ యొక్క విశేష పురోగాభివృద్ధి" నే అంశంపై ఒక ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్న క్రమంలో నన్ను ఒక సందేశంను పంపమని కోరినారు.ావున నేను చేయుచున్న దుఆ ఏమిటనగా అల్లాహ్ తాలా ఈ సంచికకు అన్ని విధాల శుభములు చేకూర్చుగాకా! ఆమీన్.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా తెల్పుచున్నాడు. **లం తర కైఫా జరబల్లాహు మసలన్ కలిమతన్ తయ్యిబతిన్ అన్‌లుహా సాబితున్ వ్వ ఫర్‌ఉహా ఫి స్సమాయి .తూతీఇ ఉకులహా కుల్ల హీనిన్ బి ఇజ్‌ని రబ్బిహా** (ఇబ్రాహీం 25, 26) అనగా అల్లాహ్ తాలా ఏ విధముగా ఉదహరించి వివరించాడో మీరు గ్రహించలేదా?. క పవిత్ర మాట ఒక పవిత్ర వృక్షమును పోలి ఉండును. దాని వేర్లు (భూమిలోకి) గట్టిగా పాటుకొని స్థిరముగా ఉండును. దాని శిఖరము ఆకాశమును అందుకొని యుండును. అది ఎల్లప్పుడు తన ప్రభువు ఆదేశానుసారవే తన ఫలములను ఇచ్చును. విధముగా మానవులు ఉపదేశమును పొందవలెనని అల్లాహ్ వారి కొరకు ఉదాహరణలను ఇచ్చెను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు: ˊసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో హుజూర్ (స) మరియు హుజూర్ (స)ారి అనుచరులకు లభించినటువంటి మహత్వపూర్వక సంకేతాలు మరేవరికి ల భించలేదు. హుజూర్ (స) తరువాత కూడ ఖుర్ఆన్ కరీంను స్వచ్ఛతతో ఆచరించువారిపై కూడ ఈ మహత్వపూర్వక సంకేతాలు బహిర్గతమవుతూనే వచ్చాయి. టిని అర్థం చేసుకున్న ప్రతి వివేకవంతుడు ఖుర్ఆన్ కరీంకు తోడుగా మహత్వలంపై పూర్తి అధికారం కల్గిన ఒక దైవం ఉన్నాడని, అతడు ఎవరి పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తాడో వారికి అసాధారణమైన రీతిలో సామాగ్రిని, సహాయంను అందిస్తాడని ఎంతో సులువుగా అర్థం చేసుకోగలడు. నేడు కూడ అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభముల వలన కూడ ఈ సూక్తికి ఎన్నో విశేషమైన భావాలు బహిర్గతమయ్యాయి. బిఇజ్‌ని రబ్బిహా యొక్క ఫలితాలే నేటి తాజా సంకేతాలు. హుజూర్ (అ) తరువాత హుజూర్ (అ) గారి జమాఅత్‌తో అదే విధముగా వ్యవహరిస్తున్నాడు. వ్యవహారం వలనే ఒకవైపు తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికి మరోవైపు జమాఅత్ రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది. ఫసుబ్‌హానల్లాహి వల్ హందులిల్లాహి వల్లాహు అక్బర్.

(తఫ్సీరే కబీర్ సంపుటి 3, పుట 475)

అల్లాహ్ తాలా అనుగ్రహాలపై మనం ఒకసారి దృష్టిని సారించినచో మనం కృతజ్ఞతలు తెల్పడానికి చాలా పెద్ద పట్టికయే మన ముందుకు వస్తుంది.లేదా మనలను కృతజ్ఞత తెలుపమని అవి ఆకాంక్షిస్తుంటాయి. కొన్ని చోట్ల జమాఅత్ ఆధ్వర్యంలో కొనసాగుచున్న పాఠశాలలు, ఆసుపత్రిల అభివృద్ధి నివేదికలను విన్నచో, చదివినచో కృతజ్ఞతలు తెలుపాలనే ఉత్సాహం కల్గుతుంది. కొన్ని చోట్ల ఆసుపత్రులలో స్వస్థత పొందిన పేదవారి ముఖంలో కనిపించే సంతృప్తిని చూసినచో మరియు వారు జమాఅత్‌ను ఆశీర్వదించే పదాలను విన్నచో కృతజ్ఞతలు తెలుపాలనే ఉత్సాహం కల్గుతుంది. కొన్ని చోట్ల మానవసేవా కార్యక్రమాలలో భాగంగా పేదవారి

కి మంచినీటి సౌకర్యాలను కల్పించినందుకు పేద పిల్లల ముఖములో విరబూసే చిరునవ్వును చూసినచో అల్లాహ్‌తాలాను కొనియాడాలనిపిస్తుంది. 7నుండి 8 సంవత్సరాల ఆ పిల్లల సంతోషం (వర్ణనాతీతం). తమ ఇంటి అవసరాల కోసం ఈ పిల్లలు 2 నుండి 3 మైళ్ళ దూరం నుండి నీళ్ళు తెచ్చుకునేవారు. కాని నేడు వారికి వారి ఇంటి గుమ్మం ముందు నీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. అందుకు వారు జమాఅత్‌కు కృతజ్ఞతలు తెల్పుచుంటారు. అందువలన జమాఅత్ కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుతుంది. అదే విధముగా మనం జమాఅత్ అభివృద్ధికి చెందిన నివేధికలను చదివినప్పుడు, విన్నప్పుడు, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించిన మిషన్ హౌజ్‌లు, మస్జిద్‌లను చూసి కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపాలి అనే ఉత్సాహం కల్గుతుంది. కొన్ని చోట్ల విశ్వాసభరిత ప్రగతికి చెందిన అద్భుత ఘంట్టాలను విన్నచో అల్లాహ్ తాలాను కొనియాడుతూ అతని ముందు వొాకరిల్లుతుంటాము. అదే విధముగా మనం ధార్మిక ప్రచార కర్తవ్యాన్ని నెరవేర్చుటకు అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన వ్యవస్థలు మరియు వాటి నుండి ప్రయోజనం పొందినప్పుడు కూడ ఈ కాలంలో అతడు ఈ జమాఅత్‌కు ఎనెన్ని సౌకర్యాలు కల్పించాడో అని, అవి 20, 30 సంవత్సరాల వరకు సాధ్యం కావని తెలుసుకొని అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుతాము ప్రతి సంవత్సరం మనకు ఏదో ఒక దేశాన్ని అహ్మదియ్యత్ స్థాపించుటకు అనుగ్రహిస్తున్నందుకు కూడ అల్లాహ్ తాలాకు స్తుతిoచడం, స్మరించడం జరుగుతుంది. ఈ విధముగా మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణి " నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను " మరియు ఆ దైవవాణి పూర్తి గావడాన్ని చూస్తున్నాము. పైగా అందులో మనం కూడ భాగస్వాములము అవుతున్నాము. కొన్నిసార్లు మనం లక్షలాది సహృధయులు అహ్మదియ్యత్‌ను స్వీకరించినందుకు కృతజ్ఞతతో వొాకరిల్లుతాము. ఒకవైపు వ్యతిరేకులు దుష్టత్వపు తూఫాన్‌ను నిలబెట్టినా వారిలో నుండే వీరు అభిమానపు నీరును గార్చే వారు పుట్టుకొస్తున్నారు. ఆపై వారు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి ప్రియ శిష్యుడిపై కూడ దరూద్ పంపుచున్నారు. ఏ దుష్టత్వము ఏ వ్యతిరేకత కూడ వారి సత్యస్వీకరపు ప్రక్రియకు అడ్డుగా నిలువడం లేదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:

" నేడు ప్రపంచంలో మసీహ్ మౌవూద్ (అ) జమాఅత్ స్థాపించబడని ఖండమనేదియే లేదు. అదే విధముగా తమ వంతు భాగాన్ని వసూలు చేసుకోని మతమే లేదు. క్రైస్తవం, హైందవం, బుద్ధయిజం, ఫారసీ, సిక్కు, యూద వంటి అన్ని మతాలలో నుండి హుజూర్ (అ)ను విశ్వసించు వారు వచ్చారు. యురోపియన్, అమెరికన్, ఆఫ్రికన్, ఆసియన్‌లు కూడ హుజూర్ (అ)ను విశ్వసించారు. హుజూర్ (అ) ముందుగానే చేసిన భవిష్యవాణి ఒకవేళ అల్లాహ్ తాలా అందించినది కానిచో మరి ఇదిఎలా పూర్తి గావించబడింది?."

(దావతుల్ అమీర్, పుట 350)

హుజూర్ (అ) సందేశం ప్రపంచ వ్యాప్తముగా విస్తరించు విషయంలో మరియు ప్రపంచం మొత్తం హుజూర్ (అ)ను ఆు హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్లలం గారి ప్రియశిష్యుడిగా, ఒక యోధుడిగా గుర్తిస్తుంది, గుర్తించును అనే విషయంలో ఎలాంటి అనుమానం లేదు.

ఎంటిఏ ద్వారా కూడ అల్లాహ్ తాలా స్వయముగా ప్రపంచానికి సందేశాన్ని అందించడాన్ని నేడు మనం కూడ చూస్తున్నాము. నేను గతంలో కూడ ఎన్నో సార్లు ఈ విషయాన్ని తెలియజేశాను. ప్రాపంచిక సామాగ్రి మన వద్ద సరిపడ లేదు. వ ంన వద్ద ఉన్నటు వంటి ప్రాపంచిక సామాగ్రి దృష్ట్యా మనకు టీ.వి చానల్‌ను, అది కూడ 24 గంటల పాటు నడిపించే, వివిధ భాషలలో కార్యక్రమాలను ప్రసారం చేసే, ప్రపంచపు నలువైపుల దైవ సందేశాన్ని అందించే అవకాశమే లేదు. ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రాంతాలన్నింటిలో ప్రతి ప్రాం తానికి నా జుమా ప్రసంగంపు అనువాదంలు చేరుతున్నాయి. 6 నుండి 7 భాషలలో ప్రత్యక్ష అనువాదంలు కూడ ప్రసారమవుచున్నాయి. ఇవన్నియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానాల ఫలితమే. మరల వాటి ద్వారానే అనగా నా జుమా ప్రస ంగాల ద్వారా, కార్యక్రమాల ద్వారా మరియు ఎంటిఏకు చెందిన వివిధ కార్యక్రమాల ద్వారా సహృదయులు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారు. ఎంటిఏలో ప్రసారమయ్యే జుమా ప్రసంగాలు మరియు ఇతర కార్యక్రమాలు ఏ విధముగా ప్రభావితులయ్యావో? ఏ విధముగా అహ్మదియ్యత్‌పట్ల ఆసక్తి కల్గుతుందో? ఏ విధముగా అల్లాహ్ తాలా అమ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును ప్రసాదిస్తున్నాడో తెల్పుచూ చాలా మంది నాకు లేఖలు వ్రాస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలాతో సమాచారాన్ని పొంది ఎంతో వైభవోపేతమైన ఉజ్వల భవిష్యత్తును గూర్చి వివరిస్తూ ఇలా తెలిపారు:

"అల్లాహ్ తాలా నాకు పదే పదే తెల్పుచున్నాడు. అతడు నాకు చాలా గౌరవాన్ని ప్రసాదించును. నా అభిమానాన్ని ప్రజలలో హృదయాలలో నాటును. నా జమాఅత్‌ను ప్రపంచ వ్యాప్తముగా విస్తరించును. .....నా వర్గీయులు విజ్ఞానం, వివేకంలో ఎంతగానో ప్రావీణ్యతను సాధించుదురు. వారు తమ సత్యతేజస్సుతో, తమ ఆధారాలతో, సంకేతాలతో అందరినోరులను మూయించెదరు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీటి త్రాగును. ఈ జమాఅత్ వేగంగా విస్తరించును.అభివృద్ధి చెందును. చివరికి భూమండలంపైనే ఆధిక్యతను సాధించును. చాలా ఆటంకాలు ఎదురవును. కష్టాలు వచ్చును. కాని అల్లాహ్ తాలా అన్నింటిని మధ్యలో నుండే దూరం చేయును. తమ వాగ్ధానంను పూర్తి చేయును. ... దేవుడు నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు. నేను నీకు శుభములపై శుభములను అనుగ్రహించెదను. ఎంతగా అనగా చక్రవర్తులే నీ వస్త్రముల నుండి శుభములను వెదుకుదురు. కావున ఓ శ్రోతలారా! ఈ విషయాలను గుర్తుపెట్టుకోండి. ఈ భవిష్యవాణులను మీ ఇనుప పెట్టెలలో దాచిపెట్టుకోండి. ఇవి దేవుని వాక్యములు. ఒకరోజు తప్పకుండా పూర్తి గావించబడును." (తజల్లియాతే ఇలాహీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 20, పుట 409)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రియమైన జమాఅత్‌కు అసంఖ్యాకమైన శుభ వార్తలున్నాయి. ఇన్షా అల్లాహ్ విజయపు, అభివృద్ధి ద్వారములు ఎల్లప్పుడు తెరుచుకుంటూనే ఉంటాయి. కావున నేడు తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జవ ాఅత్‌లో పరిగణించుకునే ప్రతి ఒక్కరి బాధ్యత ఏమిటనగా తమ విశ్వాసాన్ని తమ హృదయాలలో స్థిరపర్చుకొని ఎల్లప్పుడు దానికి అనుగుణముగానే నడుచుకోవాలి. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి మార్గంలో నడుచునట్టి ఖిలాఫత్ వ్యవస్థతో ముడివడి ఉంటూ, ఆ విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తూ, ప్రపంచపు అన్ని కోణాలకు ఆ విశ్వాసాన్ని విస్తరింపజేయడం, ప్రపంచంలో దైవ ఏకత్వంను స్థాపించడం హుజూర్ (అ)ను విశ్వసించువారి బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ విషయాన్ని ఇలా తెల్పినారు: అనాధిగా కొనసాగుచున్న దేవుని సాంప్రదాయం ఇది. అతడు రెండు శక్తులను ప్రదర్శించును. రెండవ శక్తి ఖిలాఫత్ వ్యవస్థయే అని మన అందరికి బాగుగా తెలును. కావున ధార్మిక పురోగాభివృద్ధిలో ఖిలాఫత్ వ్యవస్థకు కూడ చాలా ప్రాధాన్యత ఉన్నది. ఇస్లామీయ ధర్మశాస్త్రానికి కూడ ఒక ప్రాధానమైన భాగమే. ఖిలాఫత్ లేకుండా ధార్మిక పురోగాభివృద్ధి సాధ్యం కాదు. ఖిలాఫత్ లేకుండా జమాఅత్ ఐక్యత కూడ సాధ్యం కాదు.

అల్లాహ్ తాలా మనలను నిజమైన కృతజ్ఞతలగల దాసులను చేయుగాకా!, గతంలో కంటే ఎక్కువగా తన అనుగ్రహాలకు, బహుమానాలకు వారసులను చేయుగాకా! రాబోవు ప్రతి రోజు మనం పురోగాభివృద్ధి యొుక్క నూతన మైలురాళ్ళను అధిగమించుదుము గాకా! ఆమీన్.

వస్సలాం

మీ ప్రియమైన ఖలీఫా

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

విషయ సూచిక

సంపాదకీయం
పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల విశ్లేషణ 3
హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు: 4
వ్యాసం:-
"నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను". 5
వ్యాసం:-
"తూర్పు ఆసియా ఖండంలో అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కార్యక్రమాలు." 9
వ్యాసం:-
" యూరఫ్ ఖండంలో అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కార్యక్రమాలు." 17
వ్యాసం:-
"మధ్య ఆసియా ఖండంలో అహ్మదియ్య జమఅత్ అభివృద్ధి కార్యక్రమాలు". 21
వ్యాసం:-
" ఆఫ్రీకా ఖండంలో (బుకీనా ఫాసూ) అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కార్యక్రమాలు" 26

## ప్రపంచపు అన్ని దేశాలలో పరిచయం విస్తరించే పరంపర కొనసాగుతుంది. ప్రజలు అహ్మదియ్యత్‌కు చేరువవుతున్నారు.

### ఈ పరంపర ఏ స్థాయికి చేరుకున్నదో ఈ అంధులకు, దృష్టి హీనులకు ఏమి తెలుసు?.

జల్సా సాలాన ఖాదియాన్ 2022ను పురస్కరించుకొని ప్రచురించ బడుతున్న బదర్ వార పత్రిక ప్రత్యేక సంచికకు హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు "**విశ్వవ్యాప్తముగా అహ్మదియ్య జమాఅత్ యొక్క విశేషమైన అభివృద్ధి**" అనే శీర్షికను నామకరణం చేశారు. ఈ పరిమిత పుటలలో సాధ్యమైనంత వరకు ఈ శీర్షిక యొక్క హక్కును నెరవేర్చుటకు ప్రయత్నిస్తాము. కాని వాస్తవమేమనగా నేడు అహ్మదియ్య జమాఅత్ విస్తరించిన విధానమును చూసినచో దానిని ఈ పరిమిత పుటలలో పేర్కొనడం అసాధ్యమనే చెప్పవచ్చును. ఈ శీర్షికపై ఎల్లప్పుడు లిఖించ బడుతూనే ఉంటుంది. హుజూర్ అన్వర్ గారు సంవత్సరంపు ఆరంభములోనే ఈ శీర్షికకు అనుమతినిచ్చారు. యాధృశ్చికం ఏమనగా ఈ ఆంశాలనే అల్ ఫజల్ ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ దిన ప్రతిక వారు సయ్యదినా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైభవోపేతమైన దైవవాణి " నేను నీ ప్రచారాన్ని ప్రపంచ నలుమూలలకు చేరవేస్తాను" అనే శీర్షికతో మార్చి 21 నుండి మార్చి 26 వరకు 6 భాగాలలో ఆంశాలను ప్రచురించారు. ఆ తరువాత ఆయా ఆంశాలన్నింటిని ఒక పుస్తక రూపంలో అమర్చి తమ వెబ్‌సైట్ www.alfazlonline.org లో పొందు పరిచారు. సంపాదకులైన గౌ॥ హనీఫ్ మహ్‌మూద్‌గారు మరియు వ్యాస కర్త లందరు కృతజ్ఞతలకు అర్హులు. పాఠకులు ఈ విలువైన వ్యాసాల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజాన్ని పొందుతారని ఆశిస్తున్నాము. అల్ ఫజల్ ఆన్‌లైన్ దిన పత్రికకు కృతజ్ఞతలు తెల్పుచూ మాజి సంపాదకులు మరియు ప్రస్తుతం ఘాన జామిఅ అహ్మదియ్యలో ఉపాధ్యాయుడిగా కొనసాగుచున్న గౌ॥ అబ్దుల్ సమీఉ ఖాన్ గారి ఎంతో అద్భుతమైన వ్యాసాన్ని ఈ ప్రత్యేక సంచికలో ప్రచురిస్తున్నాము.

మన ప్రియమైన నాయకులు సయ్యదినా హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు చాలా పనులలో ఉన్నప్పటికి మా అభ్యర్థన మేరకు ఈ ప్రత్యేక సంచిక కోసం ఒక దివ్యమైన సందేశాన్ని మరియు సంతకం చేయబడిన తమ శుభప్రదమైన ఫోటోను కూడ పంపించారు. కావున మేమందరం హుజూర్ అన్వర్ గారికి ఎల్లప్పుడు కృతజ్ఞులమై, అనుగృహితులమై ఉంటూ వారి కోసం ఎల్లప్పుడు **అల్లాహుమ్మ అయ్యిది ఇమామన బి రూహిల్ ఖుదుస్ వ బారిక్ లనా ఫి ఉమ్‌రిహీ వ అమ్‌రిహీ** అని దుఆ చేస్తుంటాము. అదే విధముగా మేము మా వ్యాసకర్తలందరికి కూడ, వారందరు ఎంతో శ్రమించి చాలా విలువైన, ఆధారలతో కూడిన వ్యాసాలను అందించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

ప్రవక్తలు ఒంటరిగానే అవతరిస్తారు. కాని వారు ఒంటరిగా ఉండరు. చాలా త్వరగా ఒక సమాజం వారికి తోడుగా నిలుస్తుంది. వారు ఆ ప్రవక్త కోసం తమ ధన, మాన, ప్రాణలతో పాటు సమయాన్ని అర్పించుటకు కూడ ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటారు. ఎందుకనగా వారు ప్రవక్తలో దైవ స్వరూపాన్ని చూస్తుంటారు. ఎవరైతే దైవ స్వరూపాన్ని సందర్శిస్తారో వారిని ప్రపంచపు ఏ శక్తి భయపెట్టలేదు. అలా ఆ ప్రవక్త అనుయాయులు వారి గ్రామం నుండి నగరానికి నగరం నుండి దేశానికి దేశం నుండి ప్రపంచపు అన్యదేశాలలో వ్యాపిస్తుంటారు. ఇలా అ ప్రవక్త యొక్క భవిష్యవాణి ప్రకారంగా జరుగుతుంది. దీనిని ఆ ప్రవక్త అల్లాహ్ తాలా నుండి తెలుసుకొని ముందుగానే ప్రపంచానికి తెల్పుతాడు. అప్పుడు ఆ ప్రక్రియ వారి సత్యత కోసం ఒక బలమైన నిదర్శ నముగా నిలుస్తుంది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా చాలా సంక్షిప్తముగా ఈ పదాలలో అనగా كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِيْ తెల్పినాడు. ఇదిఖచ్చితముగా నెరవేర్చ బడుతుంది. కావున ఈ ఖచ్చితముగా నెరవేర్చబడు దైవ కార్యపు ఆనవాళ్ళు ఎంతో స్పష్టముగా కనిపించసాగాయి, దృశ్యాలు తేటతెల్లగా కనిపిస్తున్నాయి. నేడు అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తాలా దయానుగ్రహాలతో 213 దేశాలలో విస్తరించింది. సయ్యదినా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎంతో నమ్మకంతో, ఎంతో విశ్వాసంతో అల్లాహ్ తాలా నుండి సందేశాన్ని పొంది ప్రపంచ దేశాలలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపిస్తుందని భవిష్యవాణి చేశారు.

ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఇలా తెలిపారు:

"ఓ ప్రజలారా! వినండి. భూమ్యాకాశములను సృష్టించిన దేవుని భవిష్య వాణి ఇది. అతడు తన ఈ సమాజాన్ని ప్రపంచ దేశాలన్నింటిలో వ్యాపింప జేయును. ఆధారాలు, నిదర్శనాల ద్వారా వారికి ఇతరులందరిపై ఆధిక్యతను ప్రసాదించును. ప్రపంచంలో ఈ ఒక్క సమాజమే ఎంతో గౌరవముగా ప్రస్తావించ బడు ఆ సమయం రాభోవుచున్నది, చాలా సమీపంలో ఉన్నది. దేవుడు ఈ ధర్మానికి, ఈ సమాజానికి మహోన్నత స్థాయిని కల్గియున్నటువంటి శుభములను అందించును. దీనిని నాశనం చేయాలనే చింతనను కల్గియున్న ప్రతి ఒక్కరికి అతడు నిరాశను కల్పించును. ఈ ఆధిపత్యం ప్రళయదినము వరకు కొనసాగును. " (తజ్‌కిరతు ష్షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 66)

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ భవిష్యవాణి ఎంతో వైభవముగా పూర్తి కావడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. అంతేగాకా ప్రపంచపు ప్రతీ మూల, ప్రతీఅణువణువు ఈ భవిష్యవాణి పరిదిలోకి వచ్చే రోజులు కూడ దగ్గరలోనే ఉన్నాయి. అల్లాహ్ తాలా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు " నేను నీ ప్రచారాన్ని ప్రపంచ నలుమూలలకు చేరవేస్తాను" అనే భవిష్యవాణిని 1898లో అవతరింపజేశాడు. అప్పటికి జమాఅత్ కేవలం 10,000 సంఖ్యలో మాత్రమే ఉన్నది. నేడు కోట్లలోకి చేరుకున్నది. ( సంకీర్తనలన్ని అల్లాహ్‌కు చెందును.) అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ వారు " జమాఅత్ సంఖ్య కేవలం 318 మంది" అని ఆరోపణలు చేసినప్పుడు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1898లో రచించిన తమ పుస్తకము "అల్ బలాఘ్"లో ఇలా తెలిపారు:

"మిర్జా సాహెబ్ తమ అనుచరుల సంఖ్యను 318 మందికంటే ఎక్కువ చూపడం లేదని ప్రచారం చేయడం ఇది ఎంతో సత్యదోపిడి అనబడుతుంది. నేను ఉదాహరణ కోసం ఈ సంఖ్యను పేర్కొనాలని చూడగా ఆ సమయంలో గుర్తుకువచ్చిన వారి పేర్లను వ్రాయడం జరిగింది. అంతేగాని ఇంతే సంఖ్యా కాదు. మేము ఈ సంఖ్యతోనే సరిపెట్టుకోవడం లేదు. నిజానికి మేము ఒక వ్యాసంలో నేడు జమాఅత్ సంఖ్య 8000లకు ఏ మాత్రం తక్కువలేదని ఎంతో స్పష్టముగా ప్రచురించాము. కాని ఇది కూడ చాలా కాలం క్రితం ప్రచురించినది. ఇప్పుడు మరో 2000ల సంఖ్య పెరిగిందని, ప్రస్తుతం మా జమాఅత్ సంఖ్య 10,000లకు తక్కువ లేదని

నేను ఎంతో నమ్మకముగా తెల్పుచున్నాను. వీరు పేషావర్ నుండి ప్రారంభమై ముంబై, కలకత్తా, కరాచి, హైదరాబాద్ దక్కన్, మద్రాస్‌తో పాటు అస్సాం, బుఖారా, ఘజ్ని, మక్కా, మదీనా మరియు సిరియా నగరాల వరకు విస్తరించి ఉన్నారు. అంతేగాక ప్రతి సంవత్సరం 300ల నుండి 400ల వరకు ప్రజలు స్వచ్ఛందముగా బైఅత్ చేసి మా జమాఅత్‌లో చేరుతున్నారు. ఒకవేళ ఎవరైన 10 రోజులైన ఖాదియాన్‌కు వచ్చి చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహం ఎంత వేగంగా ప్రజలను మా వైపు ఆకర్షించునట్టు చేస్తుందో తెలుస్తుంది. ఈ జమాఅత్ ఎంత గొప్ప స్థాయికి చేరుకున్నదో, ఏ విధముగా సత్యాన్వేషకులు يَدۡخُلُوۡنَ فِيۡ دِيۡنِ اللّٰهِ اَفۡوَاجًا ను పోలినట్లు ఈ జమాఅత్‌లో చేరుతున్నారో అంధులకు, మందచూపుగలవారికి ఏమి తెలుస్తుంది?." (అల్ బలాఘ్, ఫర్యాదే దర్ద్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పుట 422)

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రజలు జమాఅత్‌లోకి చేరుతున్నారు. ఈ క్రమంలోనే 2019వ సంవత్సరంలో బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిన వారి సంఖ్య 6లక్షల 68 వేల 527 మంది. సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జల్సా సాలాన జర్మని ముగింపు ప్రసంగంను ఉద్దేశించి 7 జూన్ 2015న ఇలా తెలిపారు:

"అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత సంవత్సరాల కంటే ఇక్కడ కూడ (అనగా జర్మనిలో) మరియు ప్రపంచ వివిధ దేశాలలో కూడ జమాఅత్ యొక్క పరిచయం పెరుగుతుంది. ప్రజలు అహ్మదియ్యత్‌కు దగ్గర అవుతున్నారు. చాలా విశ్వృత స్థాయిలో అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రజలు తెల్పుకుంటున్నారు. వివిధ దేశాలలోని పెద్ద పెద్ద నగరాలకు చెందిన ప్రజలు కూడ నేడు అహ్మదియ్యత్‌ను గూర్చి తెల్సుకుంటున్నారు. వారిలో ముసల్మానులు, ముస్లిమేతరులు కూడ ఉన్నారు. " (జర్మని వార్షిక బహిరంగ సభ ముగింపు కార్యక్రమపు ప్రసంగం 7 జూన్ 2015).

గత 8 సంవత్సరాల కంటే నేడు అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి పరిచయం ప్రపంచంలో అంతకు మించిన స్థాయిలో విస్తరిస్తుంది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని నేడు ప్రపంచ వ్యాప్త అభివృద్ధి చెందిన దేశాలలో ఎంతో ఘనంగా ఆహ్వానిస్తు సత్కరిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరు మరియు వారి మారుమూల నగరపు పేరు తెలియని ఆ కాలం ఎక్కడ?. వారి పేరు ప్రపంచ వ్యాప్తముగా విస్తరిస్తున్న, మారుమ్రోగుతున్న నేటి కాలం ఎక్కడ?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమకు అల్లాహ్ తాలా సహాయ సహకారాలు అందుతాయని తెల్పునట్టి 1882లో అవతరించిన దైవవాణులను గూర్చి ప్రస్తావించిన తరువాత ఇలా తెలిపారు:

"ఇది నేను ఒక మారుమూల నగరంలో ఎవరికి తెలియని కాలం నాటి భవిష్యవాణి. ……… కేవలం అహదున్ మ్మిన న్నాస్ ను పోలి ఉండెను. ఎలాంటి పరిచయాలు లేని రోజులు. ఏ ఒక్కరితో కూడ నాకు అనుబంధం లేని రోజులు………… ఆ తరువాత అల్లాహ్ తాలా ఆ భవిష్యవాణిని పూర్తి చేయడం కోసం తన దాసులను నా వైపు మళ్ళించాడు. ప్రజలు తండోప తండాలుగా ఖాదియాన్‌కు వచ్చారు, నేడు కూడ వస్తున్నారు. నగదును, ఇతరములను మరియు వివిధ రకాల బహుమానాలను లెక్కించలేని స్థాయిలో నాకు సమర్పించుకున్నారు. "

(రూహానీ ఖజాయిన్ సంపుటి 22, హఖీఖతుల్ వహీ పుట 261)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక పద్యంలో ఈ విధముగా తెలిపారు.

اِک زمانہ تھا کہ میرا نام بھی مستور تھا ★ قادیاں بھی تھی نہاں ایسی کہ گویا زیر غار
کوئی بھی واقف نہ تھا مجھ سے نہ میرا معتقد ★ لیکن اَب دیکھو کہ چرچا کس قدر ہے ہر کنار
اُس زمانہ میں خدا نے دی تھی شہرت کی خبر ★ جو کہ اَب پوری ہوئی بعد از مُرورِ روزگار
کون در پردہ مجھے دیتا ہے ہر میداں میں فتح ★ کون ہے جو تم کو ہر دم کر رہا ہے شرمسار
تم تو کہتے تھے کہ یہ نابود ہوجائے گا جلد ★ یہ ہمارے ہاتھ کے نیچے ہے اِک ادنیٰ شکار
بات پھر یہ کیا ہوئی کس نے مری تائید کی ★ خائب و خاسر رہے تم، ہو گیا مَیں کامگار

రాబోవు మసీహ్ కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుజూల్ (దిగడం) అనే పదాన్ని ఉచ్చరించారు. సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నుజూల్ అనే పదాన్ని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

" మరల రెండవ ఆంశమేమనగా, మసీహ్ మౌవూద్ అన్ని దేశాలలో ఎంతో త్వరగా ప్రాచుర్యాన్ని పొందాలి మరియు సమయానికి, కాలానికి బహిర్గతం కావాలి. ఎందుకనగా ఏ వస్తువైతే ఆకాశం నుండి క్రిందికి దిగుతుందో దానిని దూరం ఉన్నవారు, దగ్గరున్నవారు, వివిధ ప్రాంతాలలో, కోణాలలో ఉన్నవారందరు చూస్తుంటారు. ఫలితముగా సత్యస్వభావుల దృష్టిలో కూడ ఏ విషయం గోప్యముగా ఉండదు. ఒక దిశ నుండి మరొక దిశకు చేరునట్టి మరియు అన్ని దిక్కులలో ఒక క్షణంలో విస్తరించునట్టి కాంతి వేగంతో వారు దానిని వీక్షిస్తుంటారు. "

(ఖుత్బా ఇల్హామియ ఉర్దూ అనువాదం పుట 3)

కావున అహ్మదియ్య జమాఅత్ అన్ని దిక్కులలో ఒక క్షణను పోలినట్లుగా విస్తరించు రోజులు కూడ దగ్గరిలోనే ఉన్నాయి. ఇన్షా అల్లాహుల్ అజీజ్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ప్రపంచం మొత్తంమీద విజయ పతాకాన్ని ఎగరవేయడానికి 3 శతబ్దాల కాలంగా నిర్ధారించారు. కావున వారు (అ) ఇలా తెలిపారు:

" నేటి నుండి 3వ శతబ్దాం పూర్తి కావడానికి ముందే ఈసా (అ) కోసం ఎదురుచూసే వారందరు ముసల్మానులైన, క్రైస్తవులైన తీవ్ర ఆసంతృప్తికి మరియు అసహనానికి గురై ఆ అసత్య అభిమతాన్ని వదిలేస్తారు. ప్రపంచంలో ఒకే ధర్మము ఉంటుంది. ఒకే మార్గదర్శకుడు ఉంటాడు. నేను కేవలం ఒక భీజాన్ని విత్తడానికి వచ్చాను. కావున నా చేతి ద్వారా ఆ భీజాన్ని విత్తడం జరిగింది. ఇక అది పెరుగుతుంది. పూస్తుంది, దానిని ఎవరు కూడ అడ్డుకోలేరు. "

(తజ్‌కిరహ్‌తు ష్షహాదతైన్, రూహానీ ఖజాయిన్ సంపుటి 20, పుట 67)

తజ్‌కిరహ్‌తు ష్షహాదతైన్‌ను 1903లో రచించారు. ఈ భవిష్యవాణి చేయబడి నేటికి 118 సంవత్సరాలు. 300ల సంవత్సరాలు పూర్తి కావడానికి 182 సంవత్సరాల సమయం ఉన్నది. 182 సంవత్సరాల తరువాత ప్రపంచ మొత్తం మీద అహ్మదియ్య జమాఅత్ విజయ పతాకమును ఎగరవేస్తుంది. కాని అహ్మదియ్య జమాఅత్ నేడు విస్తరిస్తున్న వేగాన్ని చూసినచో, జమాఅత్ పేరు ప్రఖ్యాతలు మరియు ఆధారణను చూసినచో అంతకంటే తక్కువ సమయంలోనే అహ్మదియ్య జమాఅత్ ప్రపంచం మొత్తం మీద విజయ పతాకమును ఎగర వేస్తుందనే నమ్మకం కలుగుతుంది. ఇన్షా అల్లాహుల్ అజీజ్ . ఓ అల్లాహ్! నీవు అలాగే చేయుము. ఆమీన్, సుమ్మ ఆమీన్ . వ ఆఖిరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

(మన్సూర్ అహ్మద్ మస్రూర్)

---

**(3వ పేజి తరువాత)**

ఏ విధముగానైతే అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ గారి సంకేతముగా ఈ సూక్తిని ఖుర్ఆన్ కరీంలో పేర్కొన్నాడో అనగా లి యుజ్‌హిరహూ అల ద్దీని కుల్లిహీ ఆ సంకేతము నాచేతిలో పూర్తి చేయబడింది. (తర్యాఖుల్ ఖులుబ్, పుట 53)

దీని ద్వారా తెలిసినదేమనగా ఆకాశ సంకేతాలను కల్గిన ధర్మమం మరియు సంపూర్ణ ప్రత్యేకతగల తేజస్సు తలపై వెదజల్లు నట్టి ధర్మమే నిజమైన ధర్మం. ఆ ధర్మం ఇస్లాం. క్రైస్తవులలో, సిక్కులలో, హైందవులలో ఎవరైన ఈ విషయంలో నాతో పోటి పడు వారు ఎవరైనా ఉన్నారా?.కావున నా సత్యతకు ఇదే ఒక సంపూర్ణమైన విజేయకేతనం. నాకు వ్యతిరేకముగా ఏ ఒక్కరు కూడ నిలువడం లేదు. కావున ఇప్పుడు మీకు నచ్చినట్లుగా సంతృప్తి చెందండి. నా అవతరణతో ఆ భవిష్యవాణి పూర్తి అయినది. ఇది ఖుర్ఆన్ ప్రేరణ ప్రకారమే బరాహీనే అహ్మదియ్యలో పొందుపర్చబడింది. అదేమనగా హువల్లజి అర్‌సల రసూలహూ బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహూ అలద్దీని కుల్లిహీ (తర్యాఖుల్ ఖులూబ్ 54)

(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 6, పుట 117, ఎడిషన్ 2004, ఖాదియాన్)

సమాప్తం.

**ఈ అధ్యాయమును చదివిన తరువాత ప్రతీ అహ్మదియుని గుండె కొట్టుకోవడం ఆగిపోకుండా వేగంగా కొట్టుకుంటుందని నేను భావిస్తున్నాను. మానవునికి అత్యంత ఘనవిజయం లభించినప్పుడు అతని గుండె వేగంగా కొట్టుకుంటుంది.**

**యురీదూన లియుత్ఫిఉ నూరల్లాహిబిఅఫ్వాహిహిం వల్లాహు ముతిమ్ము నూరిహి వలౌ కరిహల్ కాఫిరూన్ (అస్సఫ్:9)**

అనువాదం: వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పవలెనని దలతురు. కాని అల్లాహ్ తన జ్యోతిని అవిశ్వాసులు ఇష్టపడకున్నను పూర్తి చేసి తీరును.

సయ్యదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ ఆధ్యాయమును గూర్చి ఇలా తెలిపారు.

" ఈ అధ్యాయమును చదివిన తరువాత ప్రతీ అహ్మదియుని గుండె కొట్టుకోవడం ఆగిపోకుండా వేగంగా కొట్టుకుంటుందని నేను భావిస్తున్నాను. మానవునికి అత్యంత ఘనవిజయం లభించినప్పుడు అతని గుండె వేగంగా కొట్టుకుంటుంది. అదే విధముగా ఏదైన బాధ కల్గిన ప్పుడుకూడ. ఇది మానవ స్వభావం. ఏ ఒక్కరు దీని నుండి మినహాయింపు లేరు. ఈ అధ్యాయంలో మన అహ్మద్ అలైహిస్సలాం (దేవుని వేలాది వేలాదిద రూద్‌లువారిపై కురియును గాకా) గారి మరియు మన అహ్మదీయుల ప్రస్తావన కూడ గలదు. అందుకే ఆ స్వభావ రీత్య మనం సంతోషించడం ఒక సమంజసమైన చర్యయే. మరల ఇలా తెలిపారు. ఈ అధ్యాయమును గూర్చి అల్లాహ్ తాలా నాకు ఎన్నో ఆధారాలను నచ్చజెప్పాడు. ఒకవేళ ఎవరైన న్యాయబద్ధముగా చూసినచో మన చేసే వాగ్దానం నిజమైనదని విశ్వసించుటకు అణువంత సంకోచం కూడ కలుగదు. పైగా ఆ ఆధారాలు నిజమైనని కావని తిరస్కరించలేదు.

(అల్ ఫజల్ 18 ఎఫ్రిల్ 1914, పుట 5)

సయ్యదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అల్లాహ్ అన్హు అస్సఫ్ అధ్యాయపు పై సూక్తులను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ప్రజలు తమ నోటి ఊదులతో అల్లాహ్ తేజస్సును ఆర్పేయాలని సంకల్పించుకున్నారు. అవిశ్వాసులకు చెడుగా అనిపించిన కూడ కాని అల్లాహ్ ఆ తేజస్సును వ్యాపింపజేయును. ఇది ఈ కాలానికి చెందినదే అని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలో నోటి ఊదులతో ఇస్లాంను అడ్డుకోవాలని చూడలేదు. వారు ఖడ్గాలు, బల్లెములతో అడ్డుకోవాలని చూశారు. ఆ కాలంలో ముసల్మానులను అంతమొందించుటకు ఖడ్గాన్ని చేతబట్టారు. కాని నోటితో మౌసీహ్ మౌవూద్ కాలంలోనే ప్రజలు ఇస్లాంను తుడిచిపెట్టాలని చూశారు. కాని విఫలులైనారు. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కూడ ఈ విధముగానే ఆలోచించాడు. ఒక అవిశ్వాస ఫత్వా జారి చేయించినచో ఈ పరంపర ఆగిపోతుందని చూశాడు. కాని చివరికి ఏమైంది. మసీహ్ మౌవూద్ (అ)కు వ్యతిరేకముగా లెక్చర్లు, ట్రెక్ట్, సంచికలను పంచిపెట్టు పరంపర కొనసాగింది. కాని అల్లాహ్ ప్రతి దిశ నుండి దశ నుండి వ్యతిరేకులను అణిచివేశాడు.

(అల్ ఫజల్ 20 ఏప్రిల్ 1914, పుట 5)

**హువల్లజి అర్‌సల రసూలహు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అలద్దీని కుల్లిహి వ లౌకరిహల్ ముషిరకూన్ (సఫ్:10)**

అనువాదం: అనువాదం: విగ్రహారాధులు చెడుగా భావించినను తమ ప్రవక్తను మార్గము, సత్య దర్మము నిచ్చి అతడు దానిని ధర్మము (ప్రతి రంగము) ను పూర్తిగా జయింపజేయవలెనని అతడే పంపెను.

సయ్యదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: 'విశ్లేషకులందరు ఈ సూక్తిని గూర్చి ఇది మసీహ్ కాలమును గూర్చియే, అప్పుడు అన్ని ధర్మాలు బహిర్గతమవుతాయని పేర్కొన్నారు. ఇది వాస్తవమే. ఎందుకనగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమయంలో కేవలం రెండు మూడ ధర్మాలే ఉన్నాయి. కాని నేడు చూసినచో ఎన్నో వేలా ధర్మాలు పుట్టుకొచ్చాయి. ఇంక్లోసైకోఫిడియా ఆఫ్ రిలీజియర్స్‌లో వేలాది సంఖ్యలో ధర్మాలు లిఖించ బడ్డాయి. ఈ సూక్తిలో లి యుజ్‌హిరహు అని లిఖించబడింది. అనగా ఆ సమయంలో అన్ని ధర్మాలపై విజయం లభించును. ఆ ధర్మం కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమే. కాని ఎవరి ద్వారా లభిస్తుంది?. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారనే. మరల అల్లాహ్ తాలా మరొక ఆధారాన్ని నాకు చూపించాడు, నచ్చజెప్పాడు. అదేమనగా ఈ సూక్తిలో మౌసీహ్ మౌవూద్ (అ) ను గూర్చియే గలదు. ఎందుకనగా ఈ సూక్తి ఖుర్ఆన్ కరీంలో మూడు చోట్ల వచ్చింది. మూడు సార్లు మసీహ్‌తో పాటుగా ప్రస్తావించడం జరిగింది. (1) తౌబః అధ్యాయపు, రుకూ 5 (2)ఫతహ్ అధ్యాయము రుకూ 4 (3) మరొకటి ఈ చోట.

ఈ మూడ చోట్ల మసీహ్ ప్రస్తానం గలదు. రెండు చోట్ల పేరు స్పష్టముగా ఉన్నది. ఫతహ్ అధ్యాయంలో ఇంజీల్ పేరు కూడ లిఖించబడింది. అందుకు కారణం మసీహ్ మరల అవతరించును. ఈ సంఘటనలన్నియు వారితోనే సంభవించును. అందుకే ఈ సూక్తి ఖుర్ఆన్ కరీంలో అనేక చోట్ల వచ్చింది. అన్ని చోట్ల మసీహ్ పేరుతో పాటు ఈ విషయాన్ని పేర్కొన్నది. అది కాకుండా మరొక కారణమేమి లేదు.

(అల్ ఫజల్ 20 ఏఫ్రిల్ 1914, పుట 5)

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు.: " విజ్ఞానం మరియు వివేకంలు కూడ సామరస్యపరమైన విధానంలోనే అలవడుతాయి. ఖుర్ఆన్ కరీం యొక్క సూక్తి లి యుజ్‌హిరహు అల దీన్ కుల్లిహి లో వాగ్దానం గలదు. అనగా విజ్ఞానం మరియు వివేకంలు మసీహ్ మౌవూద్ కు సంపూర్ణ స్థాయిలో అనుగ్రహించడం జరిగింది. ఎందుకనగా అన్ని ధర్మాలపై విజయాన్ని సాధించు మార్గం కూడ విజ్ఞాన వాస్తవ్యం మరియు వివేకపు సత్యత, స్పష్టమైన ఆధారాలు మరియు దేవుని హెచ్చరికలతో కూడిన సూక్తులు మాత్రమే. వీటి ద్వారనే ధర్మపు విజయం ఆధారపడి ఉంటుంది."

(అర్బయీన్ సంఖ్య 4, పుట 14 అనుబంధం)

నాకు ఈ ఖుర్ఆన్ సూక్తి దైవవాణిగా అవతరించి సుమారుగా 20 సంవత్సరాల కాలం గడించింది. అనగా ఆ సూక్తి ఏమనగా హువల్లజి అర్‌సల రసూలహు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహీ (ఓ అల్లాహ్‌యే తన సందేశహరున్ని ఒక మార్గదర్శకం మరియు స్వచ్ఛమైన ధర్మంతో అవతరింపజేశాడు. అతడే తన ధర్మమునకు అన్ని ధర్మాలపై విజయమును ప్రసాదించును) పైగా ఈ దైవవాణి అర్థమును నాకు ఈ విధముగా నచ్చజెప్పడం జరిగింది. నేను అల్లాహ్ తాలా వైపు నుండి ఎందుకు అవతరించబడ్డాను అనగా, నా చేతుల ద్వారా అల్లాహ్ తాలా ఇస్లాంకు అన్ని ధర్మాలపై విజయాన్ని ప్రసాదించును. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, ఖుర్ఆన్ కరీంలో ఈ సూక్తి అత్యంత వైభవమైన భవిష్యవాణిగా పేర్కొనబడింది. ఈ భవిష్యవాణిని గూర్చి పరిశోధనలు చేసిన ధార్మిక పండితులందరు ఇది మసీహ్ మౌవూద్ చేతుల మీదుగా పూర్తి అవుతుందని ఏకాభిప్రాయానికి వచ్చారు. కావున నా కంటే పూర్వం గడిచిన పోయిన ఎంతోమంది దైవజనులు, దైవసమ్మానితులలో ఏ ఒక్కరు కూడ ఈ భవిష్యవాణిని తమకు అనుకూలమైనదిగా పేర్కొనలేదు. మరియు ఏ ఒక్కరు కూడ ఈ సూక్తిని గూర్చి పై సూక్తి నాపై దైవవాణిగా అవతరించినదని కూడ వాగ్దానం చేయలేదు. కాని నా సమయం వచ్చి రాగానే ఈ సూక్తి నాపై అవతరించింది. పైగా నేనే ఈ సూక్తికి అర్హుడను అని, నీ చేతిలో, నీ కాలంలోనే ఇస్లాం ధర్మం కూడ ఇతర ధర్మాలపై విజయం సాధిస్తుందని నాకు చెప్పడం జరిగింది.

(తర్యాఖుల్ ఖులూబ్ పుట 47)

**(2వ పేజిలో చదువుము)**

**దేవుని అనుగ్రహం వలన ఈ మైదానంలో నాకే విజయం లభిస్తుంది. నా దూరదృష్టి వెళ్ళినంత వరకు నేను పరిశీలనతో చూడగా ఈ ప్రపంచమంతయు నా సత్యత వలన నా అడుగుజాడలో ఉన్నట్లుగా చూస్తున్నాను.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "నేను ఎంతో గొప్పగా, పూర్తి నమ్మకంతో తెల్పునదేమనగా, నేను నిజాయితిపై ఉన్నాను. దేవుని అనుగ్రహం వలన ఈ మైదానంలో నాకే విజయం లభిస్తుంది. నా దూరదృష్టి వెళ్ళినంత వరకు నేను పరిశీలనతో చూడగా ఈ ప్రపంచమంతయు నా సత్యత వలన నా అడుగుజాడలో ఉన్నట్లుగా చూస్తున్నాను. అతి సమీపంలోనే నేను అత్యంత ఘనమైన విజయాన్ని పొందుతాను. ఎందుకనగా నా వాక్కును బలపర్చుటకు మరొక నాలుక మాట్లాడుతుంది. నా చేతికి బలాన్ని చేకూర్చడం కోసం మరొక చేయి పని చేస్తుంది. కాని ప్రపంచం ఆ చేతిని చూడడం లేదు. కాని నేను మాత్రం ఆ చేతిని చూస్తున్నాను. నాలో నుండి ఒక దైవాత్మ మాట్లాడుతుంది. ఆ ఆత్మ నా ఒక్కొక్క పదానికి, వాక్యానికి జీవం పోస్తుంది. పైగా ఆకాశంలో ఒక ఉత్సాహం, ఉప్పెన ఉప్పొంగుతుంది. ఒక తెప్పలి వలే అతడు ఈ మట్టి మనిషిని నిలబెట్టాడు. కావున ప్రాయశ్చిత ద్వారము మూయబడని ప్రతి వ్యక్తి నేను నేనుగా నిలబడలేదని తెలుసుకొనును. సత్యవంతుడి గుర్తించని కన్నులు కూడ కన్నులేనా?. ఆకాశ పిలుపు పట్ల అవగాహనయే లేని వారిది కూడ ఒక జీవితమేనా?. "

(రూహాని ఖజాయిన్ సంపుటి 3, ఇజాలే అవ్‌హామ్ పుట 303)

అల్లాహ్ తాలా నాకు పదే పదే ఇచ్చిన శుభవార్త ఏమిటనగా, అతడు నాకు చాలా వైభవాన్ని అనుగ్రహించును. నా అభిమానాన్ని ప్రజల గుండెలో నాటును. నా వర్గపు ప్రజలు తమ విజ్ఞానం మరియు వివేకంలో ఎంతటి పరిపూర్ణతను సాధించుదురు అనగా వారు తమ సత్యతతో, తమ తేజస్సుతో, ఆధారాలు మరియు సంకేతాలతో అందరి నోర్లు నుమూయించెదరు. ప్రతి ఒక్క జాతి ఈ చెలిమ నుండి నీటిని త్రాగును. ఈ పరంపర చాలా వేగంగా విస్తరించును. ఎంతగా అనగా భూమండలమంతయు వ్యాపించును. అనేక ఆటంకాలు ఎదురవును. సమస్యలు ఎదురవును. కాని అల్లాహ్ తాలా అన్నింటిని మధ్యలో నుండే లేపివేయును. ఆపై తన వాగ్దానంను పూర్తి చేయును. దేవుడు నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు. నేను నీకు శుభములపై శుభములను అనుగ్రహించెదను. ఎంతగా అనగా చక్రవర్తులే నీ దుస్తువుల నుండి శుభములను అన్వేషించెదరు.

కావున ఓ ఆలకించు వారలారా! ఈ విషయాలను గుర్తుపెట్టుకొనుము. ఈ భవిష్యవాణులను మీ ఇనుప పెట్టెలలో దాచుకొనుము. ఇవి దేవుని వాక్యములు. ఇవి తప్పకుండా ఒకరోజు పూర్తి గావించబడును. నేను నాలో ఎలాంటి పుణ్యమును చూసుకోవడంలేదు. నేను చేయవలసిన పనిని కూడ నేను చేయలేక పోయాను. నాకు నేనుగా నేను ఒక అనర్హుడిగా, ఒక కూలి వాడినిగా భావించు కోసాగాను. ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహం మాత్రమే. నాకు ఇది తోడుగా నిలిచింది. కావున ఆ సర్వశక్తివంతుడైన, కరుణామయుడైనా అల్లాహ్‌కు వేలాది వేల కృతజ్ఞతలు. ఈ మట్టి బొమ్మను అతడు ఎలాంటి ప్రావీణ్యతలు లేకున్నను స్వీకరించాడు. " (తజల్లియాతే ఇలాహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 408-410).

" శ్రద్ధగా వినండి! ఈ దైవవాణి అవతరింపజేసినవాడు అతడు ఏమి చెప్పదలచినాడో చూడండి. అతడు నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు. నేను నా తేజస్సును చూపించెదను. నా సృష్టి ప్రదర్శన శక్తితో నిన్ను ఎత్తుకుంటాను. ప్రపంచానికి ఒక భయపెట్టువాడు వచ్చాడు. కాని ప్రపంచం అతనిని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని స్వీకరించును. బలమైన, శక్తివంతమైన దాడులతో అతని సత్యతను బహిర్గతం చేయును.

కావున దేవుని వాగ్దానాలన్నియు పూర్తి కాకముందే ఈ కాలం గడిచిపోదు, మేము ఈ ప్రపంచంను వీడిపోము. ఇదితప్పనిసరి. (నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 463-467)

" దేవుడు తన సహాయ సహకారాలను, తన సంకేతాలను ఇప్పుడే ముగించలేదు. అతని ఉనికి ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. నా సత్యత ఈ ప్రపంచంపై బహిర్గతం కానంత వరకు అతడు వీటిని నిలుపడు. కావున ఓ ప్రజలారా! నా మాటలను ఆలకించువారలారా! దేవునికి భయపడుము. హద్దులు మీరి ప్రవర్తించకుము. ఒకవేళ ఇది మానవ ప్రయత్నమే అయినచో దేవుడు నన్ను ఎప్పుడో నాశనం చేసేవాడు. ఈ పరంపరకు చెందిన ఏ ఆనవాళ్ళు మిగిలేవి కావు. కాని అల్లాహ్ తాలా ఏ విధముగా నాకు సహాయం మీరు చూస్తునే ఉన్నారు. లెక్కలేనన్ని సంకేతాలను ప్రదర్శించాడు. ఎంత మంది శత్రువులు నాతో వాగ్వివాదములు చేసి నాశనమయ్యారో చూడండి. ఓ దేవుని దాసులారా! దేవుడు అసత్యవంతులతో ఈ విధముగానే వ్యవహరిస్తాడా? కొంచమైన ఆలోచించండి.

(తతిమ్మా హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 554)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు: " నేటి కాలంలో ఇస్లాం బలహీన స్థితిలో ఉన్నప్పటికి అల్లాహ్ తాలా తన అవతారుని ద్వారా తన వైపు నుండి ఇస్లాం కొరకు సహాయ సహకారాల సమయం మరల ఆసన్నమైనదని, ప్రజలు తండోప తండాలుగా ఇస్లాంలో చేరుతారని, మరల ముసల్మానులలో పూర్వపు ఆధ్యాత్మికతను జనింపజేయుదును అనే శుభవార్తను మరల వినిపించాడు. కావున గర్వంను ప్రదర్శించని వారు, దేవుని కార్యములను గౌరవించువారు అదృష్టవంతులు. తద్వారా వారి గౌరవం కూడ పెరుగుతుంది."

(హఖాఇఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 4, పుట 532)

ఒకానొక సందర్భములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారు బషీర్ అహ్మద్ ఆర్చడ్ గారిని ఉద్దేశించి తమ ఉపన్యాసంలో ఈ విధముగా తెలిపారు. " నిశ్చయముగా నేడు మీరు ఎవరికి తెలియనివారు, పరిచయ రహితులు. కాని ఒక కాలం తప్పకుండా వస్తుంది. అప్పుడు అనేక జాతులు మీ పేరును ఎంతో గర్వముగా ఉచ్చరిస్తాయి. మీ సేవలను కొనియాడుతాయి. కావున మీరు మీ నడవడికలను, వ్యవహారాలను మీవి గానే భావించకుము. ఇవి కేవలం నా కదలికలు అని ఆలోచించకండి. నిజానికి ఇవన్నియు ఆంగ్లేయుల నడవడికలు. మీ తరువాత వచ్చు వారు మీ ప్రతి కదలికను అనుసరించెదరు. మీ ప్రతి పదానికి అనుగుణముగా నడుచు కొందురు. .......

అహ్మదియ్యత్ ప్రపంచాన్ని జయించిన రోజున, తప్పకుండా జయించును. ఏ శక్తి కూడ దానిని అడ్డుకోలేరు. ఆ రోజున ప్రజల హృదయాలలో మీ గౌరవం పెరుగుతుంది. ఎంతగా అనగా గొప్ప గొప్ప ప్రధాన మంత్రుల కంటే ఎక్కువ గౌరవం," (అల్ ఫజల్ 6 మే 1947)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు : " నేడు షైతాన్ దజల్ రూపంలో సత్యానికి వ్యతిరేకముగా విశ్వరూపాన్ని చూపుతుంది. దీనితో అహ్మదియ్య జమాఅత్ ఆధ్యాత్మికపరమైన యుద్ధం చేస్తుంది. షైతాన్‌కు వ్యతిరేకముగా ఈయుద్ధం చేస్తుంది. యుద్ధాన్ని దైవ గ్రంథాలలో సత్య అసత్యాల చివరి యుద్ధంగా పేర్కొనడం జరిగింది. ఈ యుద్ధంలో విజయం సాధించిన తరువాత ఇస్లాం ప్రపంచం మొత్తంపై ఆధిపత్యమును చాటును. అల్లాహ్ యొక్క ఏకేశ్వరవాదం మానవజాతి మొత్తంలో వ్యాపిచెందుతుంది. ప్రపంచ దేశాలన్ని మరియు జాతులన్నియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి అభిమానంలో మునిగిపోతారు. " (ఖుత్బాతే నాసిర్, సంపుటి 1, పుట 82)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహు తాలా ఇలా తెలిపారు: "మనలను నాశనం చేయాలని కలలు కంటున్నారు. ఇలాంటి వారి కలలు ఎన్నడు పూర్తిగావు. **(8వ పేజి 2వ కాలంలో చదువుము)**

## "నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను"

## దైవవాణి యొక్క పరిచయం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశం భూమండలపు అంచుల వరకు చేరు అద్భుత దృశ్యాలు.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణుల సంచితాల " తజ్కిరా" ద్వారా అల్లాహ్ తాలా హుజూర్ (అ)కు దైవసహాయమును గూర్చి మరియు విశ్వవ్యాప్త విజయాలను గూర్చి చాలా అధికముగా శుభవార్తలను అందించినట్లుగా తెలుస్తుంది. వాటిని ఎన్ని విధాలుగా గుర్తుచేశాడనగా వాటిని చూసినచోఏలాంటి అనుమానం మిగలదు. ఆయా దైవవాణులలో ఒక దైవవాణి ఏమిటనగా, " నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను. " హుజూర్ (అ)పై ఈ దైవవాణి 1898లో అవతరించినది. అనగా నేటి నుండి 124 సంవత్సరాలకు పూర్వం. ఈ ఒక్క దైవవాణియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతను నిరూపించుటకు చాలును. ఈ దైవవాణిని పోలినటు వంటి, సమీప పదాలు కల్గినటు వంటి ఇతర దైవవాణులు కూడ కొన్ని ఉన్నాయి. అవి ఇలా గలవు.

నేను నీకు భూమండలపు అంచుల వరకు గౌరవప్రదములతో కూడిన ప్రాముఖ్యతను చేకూర్చుదును.

(తజ్కిరఅ పుట 149, ఖాదియాన్ 2008)

దేవుడు.......నీ ఆహ్వానాన్ని ప్రపంచ అంచుల వరకు చేరవేయును.

(ఇష్తిహార్ 20 ఫిబ్రవరి 1886, తజ్కిరఅ పుట 112)

అల్లాహ్ తాలా నీ పేరును విస్తరింపజేయాలని, విశ్వంలో నీ పేరును ప్రకాశింపజేయాలని సంకల్పించుకున్నాడు.

(తజ్కిరఅ పుట 282)

అతడు నీ పరంపరను మరియు నీ జమాఅత్‌ను భూమండలంపై వ్యాపింపజేయును. వారికి శుభములను కల్గించును. వారిని వృద్ధి చెయును. వారి గౌరవాన్ని భూమండలంపై స్థిరపర్చును.

(తోహఫతుల్ నద్వా, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 97)

అరబిలో కూడ ఒక దైవవాణి గలదు. " వఅదని ఇన్ని సయన్‌సురని హత్తా యబ్లుఘ్ అమరి మషారిఖల్ అర్జ్ వ మఘారిబుహా "

(తజ్కిరఅ పుట 260)

అనగా: తాను నాకు సహాయం చేస్తాడని అల్లాహ్ తాలా నాతో వాగ్దానం చేశాడు. చివరికి నా వ్యవహారం భూమండలపు అన్ని తూర్పులకు అన్ని పశ్చిమాలకు చేరును.

ఆంగ్లములో కూడ గలదు.

" ఐ షల్ గీవ్ యూ ఏ లార్జ్ పార్టి ఆఫ్ ఇస్లాం".

(తజ్కిరఅ పుట 80)

ఇప్పుడు మనం ఈ క్రింది కోణంలో చూద్దాం.

(1) ఈ దైవవాణుల పరంపర కొనసాగుచున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యతిరేకుల పరిస్థితి ఏమిటి?.

(2) దైవవాణుల సమయంలో హుజూర్ (అ) గారి సందేశం ఎక్కడి వరకు చేరుకున్నది?.

(3)భూమండలపు అంచుల వరకు అంటే అర్థమేమిటి?.

(4) భూమడంలపు అంచుల వరకు హుజూర్ (అ) గారి సందేశం చేరడానికి దేవుని ప్రత్యేక మహత్యపు దృశ్యాలు.

### దైవవాణిని గూర్చి పరిచయం:-

దైవవాణిని గూర్చి తెలుసుకోవడానికి మనం నాలుగు సంవత్సరాలు ముందుకు వెళ్ళుదాము. అనగా 1894 నుండి 1897 వరకు నెలకొన్న పరిస్థితులను గూర్చి చూద్దాం. చరిత్రను చూసినచో తెలియునదేమనగా, ముహమ్మదియ్య సమాజం చాలా కాలం నుండి ఏ మహ్దీ కోసం ఎదురు చూస్తున్నదో ఆ మహ్దీ సంకేతాలలో ఒక సంకేతం సూర్యచంద్రులకు గ్రహణం పట్టడం. ఈ సంకేతం మార్చి, ఏప్రిల్ 1894లో బహిర్గతమైనది. కొందరు సత్యాన్వేషకులు ఆ సంకేతాన్ని చూసి హుజూర్ (అ)ను స్వీకరించారు. కాని సాధారణముగా ముస్లిం సమాజం మాత్రం ఈ సంకేతాన్ని బహిష్కరించింది. ఉలమాలు రకరకాల సాకులను చూపారు. ఆయా ప్రవచనాన్ని ప్రవచనంగా స్వీకరించుటకు తిరస్కరించారు. కథనాన్ని అసత్య కథనముగా పేర్కొన్నారు. పైగా సూర్య చంద్రుల గ్రహణాల కొరకు సృష్టి ధర్మాన్ని కదిలించే విధమైన తేదిలను నిర్ధారించి ప్రకటించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి సమాధానంగా చాలా ఆధారాలను చూపించారు. ఎన్నో పుస్తకాలను రచించారు. అనేక చాలెంజ్‌లను చేశారు. కాని వాటిని స్వీకరించేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉండగా వాటిని తిరస్కరించువారు వేలాది రెట్టింపు సంఖ్యలో ఉన్నారు.

1890లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మసీహ్ మరణాన్ని గూర్చిన దైవవాణిని ప్రకటించారు. అందువలన ముసల్మానులు స్వాభావికముగా కోపగ్రస్తులైనారు. కాని 1895లో హుజూర్ అలైహిస్సలాం హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం సమాధి కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఉన్నదని కనుగొన్నట్లుగా ప్రకటించారు. ఈ ప్రకటన ముసల్మానులు మరియు క్రైస్తవుల బాధతప్త పుండుపై కారం చల్లినట్లుగా నిలిచింది. అందువలన ఈ రెండు జాతుల వరకు నిప్పురవ్వల వలె ఎగిసి పడ్డారు.

1896లో హుజూర్ అన్వర్ గారు ఒక ప్రచార లేఖను కాబుల్ రాజు అయినా అమీర్ అబ్దుర్రహ్మాన్ గారి పేరున పంపించారు. ఆ లేఖను అమరులు హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ షహీద్ గారు తీసుకవెళ్ళారు. అందుకు అమీర్ గారు ఈం జా బయా అని సమాధానం పంపారు. అనగా కాబుల్‌కు వచ్చి ప్రకటన చేసినచో తెలుస్తుంది. ఆ సంఘటన తరువాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కాబుల్‌కు వెళ్ళాడు. అతడు అమీర్‌కు కోపాన్ని కల్గించు విధముగా రెచ్చగొట్టాడు. ఆ తరువాత తిరిగి వచ్చి మిర్జా సాహెబ్ కాబుల్ వెళ్ళినచో ప్రాణాలతో తిరిగి రాలేరు అని మాట్లాడసాగాడు. (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 548) ఆ తరువాత కాబుల్ అమీర్ హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు గారిని హత్య చేయించగా వారు అమరులైనారు. ఆ తరువాత 1903లో హజ్రత్ సాహెబ్జాదాహ్ అబ్దుల్ లతీఫ్ సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు గారిని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని విశ్వసించారనే కారణంతోనే రాళ్ళతో కొట్టించి చంపివేశారు.

1896వ సంవత్సరంలో హుజూర్ (అ)గారు భారతదేశపు ఉలమా లందరికి, ఆస్థాన పండితులకు చాలెంజ్‌నిచ్చారు. అందువలన వారి శిష్యులలో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోయింది. ఘటన ఏమిటనగా, 1906వ సంవత్సరం వరకు వ్యతిరేక ఉలమాలలో అధికులు నాశనమైపోయారు. ప్రాణాలతో మిగిలిన వారు కూడ ఏదో ఒక సమస్యలో చిక్కుక పోయారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 551)

ఫాద్రీ అబ్దుల్లాహ్ ఆథంతో హుజూర్ (అ) 1893లో వాగ్వివాదం (జంగే ముఖద్దస్) చేశారు. దాని చివరిలో హుజూర్ (అ) గారు అబ్దుల్లాహ్ ఆథం నాశనం అవుతాడు అని భవిష్యవాణి చేశారు. కాని అతడు మనస్సులో ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. కావున దేవుని శిక్ష నుండి తప్పించుకున్నాడు. కాని ఆ తరువాత అతడు సత్యాన్ని దాచిపెట్టడం ప్రారంభించాడు. అందుకే చివరికి 27 జులై 1896లో ఒక జబ్బుకు గురై మరణించాడు. ఈ ఘటన క్రైస్తవ ప్రపంచాన్ని తమ ఆవేశంలో, క్రోధంలో ఇంకా హెచ్చుమీరునట్లు చేసింది. చివరికి ఆ మరణానికి ప్రతీకారం తీర్చుకోవడానికే ఫాద్రి మార్టన్ క్లార్క్ హుజూర్ (అ)కు వ్యతిరేకముగా హత్యానేరంను మోపాడు.

1897వ సంవత్సరములో టర్కిరారాజు యొక్క ఉపరాయభారి హుస్సేన్ కామి ఖాదియాన్‌కు వచ్చాడు. అతడు ఖిలాఫతే ఉస్మానియా

విషయంలో ఆంగ్లేయులకు భిన్నముగా హుజూర్ మద్దతును పొందడం కోసం వచ్చాడు. కాని హుజూర్ కు దివ్యస్వప్నం ద్వారా టర్కి సామ్రాజ్యం సరిగా లేదని చూపించడం జరిగింది. అలా నెలకొన్న పరిస్థితుల వలన ఆ సామ్రాజ్యం చక్కబడుతుందనే ఆశ లేకుండెను. అందువలన అతడు టర్కికి వెళ్ళి హుజూర్‌కు వ్యతిరేకముగా కోపాగ్నిని రగిలించే ఒక వ్యాసాన్ని పత్రికలో ప్రచురించాడు. అంతేగాకా అనేక చోట్ల చర్చలు జరిపించాడు. ఆ విధముగా ముసల్మానుల శక్తి వంతమైన ఉస్మానియా సామ్రాజ్యం కూడ హుజూర్ (అ)ను వ్యతిరేకించసాగింది.

హుజూర్ 1893లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించే లేఖ్రాం 6 సంవత్సరాల వ్యవధిలో నాశనమగును అని భవిష్యవాణి చేశారు. 6 మార్చి 1897లో ఈ భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తి గావడంతో హైందవులు మరియు ఆర్యులు హుజూర్ (అ)కు ప్రాణ శత్రువులుగా మారిపోయారు. పైగా హుజూర్ (అ) గారే అతనిని హత్య చేయించారని ఆరోపణలు చేశారు. హుజూర్ (అ) ఇంటిని అన్వేషించారు. పరిశీలించుటకు వచ్చిన పోలీస్ అధికారి మిర్జా సాహెబ్ ఎప్పుడు తప్పించు కుంటున్నారు. కాని ఈ రోజు నా చేతికి దొరికిపోతాడు అని పలికాడు. పైగా హుజూర్ (అ)ను హత్యచేయుటకు కుట్రలు పన్నారు. హంతకులకు బహుమతులను ప్రకటించారు. మౌల్వీ బటాల్వీ ఇలా వ్రాసాడు. లేఖ్రాం హత్యలో మిర్జా సాహెబ్ గారి హస్తం ఉన్నదని ప్రమాణం చేయుటకు సిద్ధముగా ఉన్నాను. ఈ క్రమంలో హుజూర్ (అ)ను ఖైది చేయుటకు ప్రయత్నాలు కూడ జరిగాయి.

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 598)

1898వ సంవత్సరం ప్రారంభములో ఒక మౌల్వీ ముహమ్మద్ భక్ష్ జఅఫర్ జటిలి ఒక ప్రకటనను ప్రచురించి హుజూర్ (అ) మృతి చెందినట్లు ఒక తప్పుడు వార్తను విస్తరింపజేశాడు. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 9) 1898 మధ్యలో హుజూర్ అలైహిస్సలాంపై పంజాబ్ ప్రభుత్వం ఆధాయపన్ను చెల్లించడం లేదని, ప్రభుత్వా ఆధాయానికి నష్టాన్ని చేకూరుస్తున్నారని ఆరోపణలు చేస్తూ హుజూర్ (అ)పై వ్యాజ్యం మోపారు. 1898 చివరిలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ యొక్క గూడాచారం వలన హుజూర్ అలైహిస్సలాంపై శాంతి సామరస్యతలకు భంగం వాటిల్లుతుందని వ్యాజ్యము కూడ వేశారు. ఆపై మిర్జా సాహెబ్ తనను హత్య చేయిస్తారని వాగ్మూలాన్ని కూడ ఇచ్చాడు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై బరాహీనే అహ్మదియ్య యొక్క ప్రారంభపు భాగాల ప్రచురణ తరువాత ముస్లిమేతరుడుఅనే ఫత్వాను జారి చేశారు. (ఆల్మి ఫిత్న తక్ఫీర్ కే ముతఅల్లిఖ్ రసూలే కరీం (స) కి పేషంగోయాఁ, దోస్త్ ముహమ్మద్ షాహిద్ , పుట 16 డెన్మార్క్) ఆ తరువాత 1890లో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ భారతదేశం మొత్తం తిరిగి 200 మంది ఉలమాలతో ముస్లిమేతరుడు అనే ఫత్వాను సమకూర్చి ఎంతో చెడ్డ దూషణలను దూషించసాగాడు.

(హయాతే తయ్యబా పుట 102, షేక్ అబ్దుల్ ఖాదిర్)

ఈ ఘటనలన్నియు అరుస్తూ అరుస్తూ తెల్పునదేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రాణాలు, ధనము, గౌరవ మర్యాదలు అన్ని భయంకరమైన ఆపదలో చిక్కుకున్నాయి. శత్రువులు నలువైపుల నుండి చుట్టుముట్టారు. ఆ పరిస్థితులలో హుజూర్ (అ) శత్రువుల చెర నుండి తప్పించుకుంటారు, శత్రువులు ఓటిమిపాలవుతారు, హుజూర్ అలైహిస్సలాం భూమండలపు అంచుల వరకు గౌరవించబడుతారు, ప్రాచూర్యం పొందుతారు , స్వీకరించబడుతారు అని ఎవరు ఆలోచించగలరు?. అలా ఆలోచించినచో అది ప్రపంచపు దృష్టిలో ఒక పిచ్చోడి ఆలోచనయే అనబడుతుంది. ఈ ఘటనలు తమ జాతి ప్రజల దౌర్జన్యములను భరించలేక దేవుని ఒక మహోన్నతుడు పలాయనం చేస్తుండగా వెంబడించువానికి కిస్రా కడియాలు నీ చేతికి తొడుగబడును అని తెల్పినట్లుగా లేవా?.

## సందేశం ఎక్కడి వరకు చేరుకున్నది?:-

ఈ దైవవాణి అవతరించిన సమయానికి ఇంకా ఈ జమాఅత్‌కు ఎలాంటి నామకరణం కూడ చేయబడలేదు. అప్పుడప్పుడే సిద్ధం చేయబడుచున్న పెళ్ళి కొడుకువలె ఉన్నది. భారతదేశంలో అహ్మదీయులు ఉన్నారు కాని ఒక పటిష్టమైన వ్యవస్థీకరణ గల జమాఅత్ ఏర్పడలేదు. అహ్మదీయులు ఆర్థిక త్యాగాలు చేసేవారు. కాని ఒక క్రమబద్ధమైన చందాల వ్యవస్థ ఏర్పాటు చేయబడలేదు. హుజూర్ అలైహిస్సలాం అవసరానికి తగినట్లు ప్రకటన చేసేవారు. సభ్యులు ఉత్సాహంతో ముందుకు వచ్చేవారు. ఒక్క ముబల్లిఘ్ గాని, ఒక మురబ్బి గాని లేకుండెను. ఒక పత్రిక గాని ఒక సంచిక గాని లేకుండెను. అల్ హకమ్ పత్రిక 1897వ సంవత్సరం చివరిలో వార పత్రికగా అమృతసర్ నుండి ప్రారంభించడం జరిగింది. 1902వ సంవత్సరములో రియాయు ఆఫ్ రిలీజియన్స్‌ను ప్రారంభించారు.

భారతదేశం తరువాత ఇతర దేశాల కంటే ఎక్కువ హుజూర్ (అ) ప్రస్తావన జరుగు దేశం ఇంగ్లాడ్ ఒక్కటే. ఎందుకనగా భారతదేశాన్ని ఆంగ్లేయులు పాలిస్తున్నారు. అందువలన భారతదేశపు వార్తలన్నియు అక్కడికి చేరుకుంటున్నాయి. 1897లో హుజూర్ (అ) గారు తోహఫ ఖైసరియా పేరుతో ఒక ప్రచార లేఖను విక్టోరియా మహారాణి ఇంగ్లాండ్ గారికి వ్రాసి పంపారు. కాని అందుకు కూడ ఎలాంటి ప్రత్యేక సమాధానం రాలేదు.

హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించిన వెంటనే ఒక ప్రకటన ద్వారా అంతర్జాతీయ్య స్థాయి సంకేత బహిర్గతం కోసం ప్రకటన చేశారు. ప్రపంచపు గొప్ప గొప్ప నాయకులు, ధార్మిక మార్గదర్శకులకు తమ సందేశాన్ని గూర్చి సమాచారాన్ని అందించారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు.

“ అల్లాహ్ తాలా దయానుగ్రహాలతో పోరాట మైదానంలో కోట్లాది వ్యతిరేకుల ముందు ఈ వాగ్దానంను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ వాగ్దానాన్ని చూపించడం కోసం సుమారు 30వేల ప్రకటన ప్రతులను పంచిపెట్టడం జరిగింది. 8వేల ఆంగ్ల ప్రకటన ప్రతులను, ఆంగ్ల లేఖలను రిజిస్ట్రీ చేసి భారతదేశపు ఫాద్రీలకు, పండితులకు, యూదులకు పంపించడం జరిగింది. ఇంతటితోనే ఆగకుండా ఇంగ్లాండ్, జర్మని, ఫ్రాన్స్, మరియు యూనాన్, రష్యా, రోమన్ వంటి ఇతర దేశాల యూరప్ దేశాల ప్రముఖ ఫాద్రీల పేరున రాజకుమారులకు, మంత్రులకు కూడ పంపించడం జరిగింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ మరియు భారతదేశాన్ని పాలిస్తున్న రాజకుమారులు ప్రిన్స్ ఆఫ్ వెలిజ్ వలీ గారికి మరియు గ్లేడ్ స్టోన్ మంత్రివర్యులకు, జర్మనీ రాజకుమారులు బిస్మారిక్‌కు కూడ పంపించాను. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన రశీదులతో ఒక ఇనుపపెట్టే నిండిపోయింది. ”

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 1, పుట 649)

దీని ద్వారా తెలియునదేమనగా, ప్రపంచపు ప్రముఖ నాయకు లందరి వరకు హుజూర్ అలైహిస్సలాం గారి వాగ్దానంను గూర్చిన సందేశం చేరిపోయింది. కాని వారిలో ఏ ఒక్కరు కూడ స్వీకరించుటకు ముందుకు రాలేక పోయారు.వారి జాతి ప్రజల వరకైన హుజూర్ (అ) గారి ఈ సందేశాన్ని చేరిందని చెప్పలేని పరిస్థితి. ఎందుకనగా వారి జాతి ప్రజలందరి కి వారి వారి భాషలో తెలియజేయడానికి చాలా పెద్ద వ్యవస్థ కావలసి యుండెను.

## ప్రపంచపు అంచుల వరకు అనగా అర్థమేమిటి?:-

ది ఎండ్ ఆఫ్ ది ఏర్త్ అనగా ప్రపంచపు చివరి అంచు నార్వే.

సాధారణ పరిభాషలో భూమి గుండ్రముగా ఉన్నది. గుండ్రని వస్తువుకు ఒక కోణ అనేది ఉండదు. అందుకే ఈ దైవవాణిలో ప్రపంచపు అంచుల వరకు అని పేర్కొనడంలోని అర్థం అన్ని ప్రాంతాల వరకు అని చెప్పవచ్చును. అనగా భూభాగపు అణువణువుకు నీ ప్రచార సందేశం చేరుతుంది.

ప్రపంచపు అంచులుగా చెప్పుకోదగిన ప్రాంతాలు, జనావాసాలు ముగిసి సముద్ర ప్రాంతం ప్రారంభమయ్యే ప్రాంతాలు.

నార్వేలోని షోవన్ నగరపు ఉత్తర దిశకు చెందిన ఒక ప్రాంతంను ఎండ్ ఆఫ్ ది ఎర్త్ అని పిలుస్తారు.

ఉత్తర ప్రాంతానికి సమీపంలో ఉన్నటు వంటి దేశం ఫన్‌లాండ్‌ను కూడ ప్రపంచపు చివరి అంచుగా పేర్కొనడం జరుగుతుంది. అదే విధముగా అమెరికా, రష్యా, కెనడాల ఉత్తర దిశలను కూడ ప్రపంచపు అంచులుగా పిలుస్తారు. అదే విధముగా దక్షిణ దిశలోని అంటార్కిటికా ఖండాన్ని కూడ ప్రపంచపు చివరి అంచుగా భావిస్తుంటారు. అక్కడ కేవలం కొంత మంది శాస్త్రవేత్తలు మాత్రమే ఉంటారు. వారు శాస్త్ర విజ్ఞానంపై పరిశోధనలు చేస్తుంటారు.

డేట్‌లైన్‌తో ప్రపంచాన్ని రెండు భాగాలుగా విడదీయు ఫిజి ని కూడ ప్రపంచపు అంచుగా పిలుస్తారు.

ప్రపంచములో మొట్టమొదట సూర్యుడు జపాన్‌లో ఉదయిస్తాడు అని అంటారు.

కాహిల్ సముద్రంలో ఉన్నటు వంటి సామ్వా ప్రభుత్వం డిసంబర్ 2021లో తమ కాలమాణంను మార్చుకున్నది. కావున ఈ దేశ ప్రజలు కూడ అందరి కంటే ముందుగా సూర్యుడు ఉదయించడాన్ని చూస్తుంటారు.

ఒకవేళ చిత్రపటంలో ఉత్తరం నుండి దక్షిణం, తూర్పు నుండి పడమరలకు దృష్టిని మరలించి చూసినచో సముద్రపు అంచున ఉన్నటు వంటి దేశాలు, ప్రాంతాలు అన్నియు భూమండలపు అంచులుగా పేర్కొనవచ్చును. వాటిలో గొప్పగొప్ప మరియు అనేక ప్రాంతాలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశం చేరుకున్నది. బహుశా కొన్ని ప్రాంతాలు ఆ సందేశపు తేజస్సును నేటి వరకు కూడ పొందక పోవచ్చును. మరికొన్ని సంవత్సరాలలో ఆయా ప్రాంతాలకు కూడ హుజూర్ అలైహిస్సలాం గారి సందేశం చేరవచ్చును. ఇందులో ఎలాంటి సంశయం లేదు.

## సందేశం చేరువిషయంలో అసాధారణమైన దృశ్యాలు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ దైవవాణి అనగా నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను అందినప్పుడు అందులో తప్పకుండా దేవుని ప్రత్యేక సహాయ సహకారాలు అందుతాయనే సంకేతం కూడ గలదు. దైవ సాంప్రదాయం ప్రకారం ఈ భవిష్యవాణిని పూర్తి చేయడం కోసం దైవ సమాజపు కృషి మరియు ప్రయత్నాలు కూడ తప్పని సరి అవసరం. కావున అందుకు అనుగుణముగా అహ్మదియ్య జమాఅత్ సభ్యులు తమ ప్రాణాలను, ధనమును, గౌరవ మర్యాదలను మరియు సంతానంను త్యాగం చేసి ఈ పవిత్ర సందేశాన్ని ప్రపంచ అంచుల వరకు చేరవేస్తున్నారు. ఈ క్రమంలో వీరమరణాలు కూడ పొందారు. బాధలను కష్టాలను భరించారు. భార్య పిల్లలను వదిలి వేశారు. ఆకలి దప్పికలను తట్టుకున్నారు. గాయపడ్డారు. ఖైదీ జీవితాన్ని అనుభవించారు. కాని ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. దేవుడు కూడ తన వాగ్దానం మేరకు ఆయా త్యాగాలకు ఎంతో ఉత్తమమైన ఫలములను అందిస్తున్నాడు. ఈ క్రమంలో ఒక విశ్వాసభరితమైన ఘటన కూడ గలదు. అనేక ప్రాంతాలలో జమాఅత్ సందేశాన్ని చేరవేయడానికి చాలా కృషి చేయవలసిన అవసరం రాలేదు. కేవలం అల్లాహ్ తాలా మహత్యము వలనే అతని ప్రత్యేక అనుగ్రహం వలనే ఆయా దేశాలలో అహ్మదియ్యత్ భీజం పడిపోయింది.

ఘానాలో ప్రారంభకాలపు ప్రచారం కొరకు ఎలాంటి ఒక క్రమబద్ధమైన ప్రణాళిక ఉండేది కాదు. ఘానాలో ఇక్రాఫో ప్రాంతానికి చెందిన ఒక ముసల్మానుడు యూసుఫ్ నియార్కొ గారికి 1920లో ఒక కల వచ్చింది. అందులో ఒక తెల్లటి వ్యక్తితో పాటు వారు కూడ నమాజ్‌లు సల్పుచున్నారు. వారు తమ కలను గూర్చి నైజీరియాకు చెందిన మిస్టర్ అబ్దుర్రహ్మాన్ పెడర్ గారికి తెలిపారు. అబ్దుర్రహ్మాన్ గారు వారితో ఇలా అన్నారు. నేను ఒక ముస్లిం సంస్థను గూర్చి చదివాను. దాని ప్రధాన కేంద్రం భారతదేశంలో ఉన్నది. దాని మరొక బ్రాంచ్ లండన్‌లో కూడ ఉన్నది. యూసూఫ్ గారు తన కలను మహ్ది ఆపా చీఫ్‌కు తెలుపగా వారు ఒక ముసల్మాను సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందులో వారు అహ్మదియ్య కేంద్రానికి వారి కోసం ఒక ముబల్లిఘ్‌ను పంపించమని ఒక లేఖను వ్రాద్దాం అని తీర్మానించుకున్నారు. ముందుగా ఘానైన్ అహ్మది ముఖ్యులు మహ్ది ఆపా గారు కేప్ కోస్ట్‌కు చెందిన ఒక సిరియా ముస్లిం వ్యాపార వేత్త ద్వారా లండన్‌లో ఉన్న హజ్రత్ డాక్టర్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజియల్లాహ్ అన్‌హు గారి నుండి లండన్ చిరునామ సేకరించి ఆపై ఉత్తర ప్రత్యుత్తరాల పరంపరను ప్రారంభించారు. కొంత నగదును సమకూర్చుకొని ఒక తెల్లజాతి ముబల్లిఘ్‌ను పిలిపించుకోవడం కోసం లండన్ మిషన్ హౌజ్‌కు నగదును పంపారు. అప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి ఆదేశాల మేరకు మార్చి 1921లో హజ్రత్ మౌలాన అబ్దుర్రహీం నయ్యర్ రజియల్లాహ్ అన్‌హు గారిని లండన్ నుండి ఘానాకు పంపించారు.

గాంబియాకు చెందిన మిషన్ హౌజ్‌ను కూడ ఈ విధముగానే స్థాపించడం జరిగింది. గేంబియాకు చెందిన ఒక విద్యార్థిని ఉన్నత విద్యకోసం సేరలేవన్‌కు వెళ్ళింది. అక్కడ ఆమెకు ఒక దుకానంలో నమాజ్ పుస్తకం లభించింది. అందులో అరబి భాషతో పాటు ఆంగ్ల అనువాదం కూడ ఉన్నది. ఆ విద్యార్థిని తన దేశంలో ఎన్నడు అలాంటి పుస్తకాన్ని చూడలేదు. ఆమె ఆ పుస్తకాన్ని కొనుగోలు చేసింది. గాంబియాలో ఉన్నటు వంటి తమ బందువులకు ఆ పుస్తకాన్ని పంపినది. ఆ పుస్తకం సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ వారు ప్రచురించన పుస్తకం. బార ఎంజాయి అనబడే ఒక యువకుడు ఖాదియాన్ జమాఅత్‌తో సంప్రదింపులు జరిపాడు. ఇంకా కొన్ని ధార్మిక పుస్తకాలను పంపించాలని ధరఖాస్తు చేసుకున్నాడు. అతనికి జమాఅత్ ఇంకా కొన్ని పుస్తకాలను పంపించింది. దానితో పాటు మీ ప్రక్క దేశమైన నైజీరియాలో మా మిషన్ హౌజ్ ఉన్నది మీరు అక్కడి వారితో సంప్రదింపులు జరిపి ఇంకా ఎక్కువ విషయాలను తెలుసుకోవచ్చును అని తెలిపారు. ఆ కాలంలో గౌ॥ నసీం సైఫీ గారు నైజీరియా మిష్నరీ ఇంచార్జ్‌గా కొనసాగు చున్నారు. ముందుగా నైజీరియా నుండి ఒక ముఅల్లిమ్ గౌ॥ హంజా సుని అలూ సాహెబ్ గారు గాంబియాకు చేరుకున్నారు. సుమారు ఒక సంవత్సరం పాటు బాంజ్‌వల్ ప్రాంతంలో ప్రచారం చేశారు. వారి తరువాత ఘానా నుండి ఒక ప్రాంతీయ ముఅల్లిమ్ గౌ॥ సయిూద్ జిబ్రీల్ గారు కొన్ని నెలల కోసం అక్కడి వెళ్ళారు. ఆ కాలంలో గేంబియాలో క్రమబద్ధముగా జమాఅత్ అనేది స్థాపించబడలేదు కావున అందుకే గౌ॥ సయిూద్ గారు తమ మెడలో ఒక సంచిని వేసుకొని ఉండేవారు. దానిపై అహ్మదియ్యత్ అని వ్రాసి ఉండేది. వారు తిరుగుతూ ప్రజలకు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేసేవారు. ఆ విధముగా వారు చదువుకున్న యువకులతో అహ్మదియ్య ప్రధాన కేంద్రమైన ఖాదియాన్‌తో బలమైన అనుబంధం ఏర్పడుటకు మరియు సంప్రదింపులు జరుపుటకు ఉత్తర ప్రత్యుత్తరాల పరంపరను కూడ ప్రారంభించారు. ఫలితముగా ఖాదియాన్ నుండి పత్రికలు మరియు సంచికలు కూడ రావడం ప్రారంభమైయ్యాయి.

(అరజే బిలాల్ అజ్ మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ ముబల్లిఘ్ సిల్‌సిలా)

ఇండోనేషియాకు చెందిన 4 యువకులు 1923వ సంవత్సరంలో ధార్మిక విద్యను అభ్యసించుటకు ఖాదియాన్‌కు వచ్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు సన్నిధిలో ధార్మిక విద్యకోసం అభ్యర్థన చేశారు. ఆ క్రమంలోనే వారు అహ్మదియ్యత్‌ను కూడ స్వీకరించారు. ఆ తరువాత వారు అక్కడి నుండే తమ దేశంలో ప్రచారం చేయడం ప్రారంభించారు.

జపాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజియల్లాహు అన్‌హు గారి ప్రచార లేఖల ద్వారా ఇస్లాం యొక్క సందేశం చేరుకున్నది. కాని అక్కడ 1935లోనే సూఫి అబ్దుల్ ఖాదిర్ నయ్యర్ గారి ద్వారా మిషన్ హౌజ్ ఏర్పాటు చేయడం జరిగింది.

తూర్పు దేశాలలో ఉన్నటు వంటి సత్యాన్వేషకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందారు. వారిలో కొందరి పేర్లు ఈ విధముగా గలదు. హాంకాంగ్ చైనాలో హజ్రత్ ఖారి గులాం ముజ్‌తబా రజియల్లాహ్ అన్‌హు గారు, ఖారి గులాం హం సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు గారు ఆస్ట్రేలియాలో హజ్రత్ సూఫి హసన్ మూసీ రజియల్లాహ్ అన్‌హుగారు సెప్టెంబర్ 1903లో

బైఅత్ చేశారు. న్యూజిలాండ్ నుండి హజ్రత్ ప్రోఫెసర్ కలిమెంట్ రెగ్ రజియల్లాహ్ అన్హు గారు మే 1908లో హుజూర్ అలైహిస్సలాంను కలిసిన తరువాత తిరిగి వెళ్ళి బైఅత్ చేశారు. ఫజిలో మొదటి అహ్మదీయులు హాజి ముహమ్మద్ రమజాన్ గారు 1959లో జమాఅత్‌లో చేరినారు.

చైనాలో మన మొదటి ముబల్లిఘ్ సూఫీ అబ్దుల్ ఘఫ్ఫార్ గారు 1935లో అడుగుపెట్టారు. కాని అహ్మదియ్యత్ సందేశం మాత్రం వారికి 1924వ సంవత్సరంలోనే చేరింది. అక్కడ చాలా మంది అహ్మదీయులు ఉన్నట్లు కూడ తెలుస్తుంది. కాని వారు కేంద్రంతో సంప్రదింపులు జరుపలేదు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 8, పుట 312)

అమెరికాను కూడ ఒక క్రొత్త ప్రపంచంగానే పిలుస్తారు. ఒక విధముగా చూసినచో దానిని కూడ ప్రపంచపు అంచుగానే చెప్పుకోవచ్చును. అమెరికాలో అలెగ్జండర్ హుజూర్ అలైహిస్సలాం గారి ఉత్తర ప్రత్యుత్తరాల వలన ముసల్మానుడైనాడు. వారి ద్వారనే మిష్టర్ ఎండర్సన్ గారు 1904లో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారి పేరును హుజూర్ అలైహిస్సలాం అహ్మద్ గా మార్చినారు.

రష్యాకు చెందిన ఉత్తర దిశను కూడ భూమండలపు అంచుగా పిలుస్తారు. రష్యాకు చెందిన విజ్ఞానవేత్త మరియు గొప్ప నవలా రచయిత టలిస్టాయితో హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజియల్లాహ్అన్హు గారు ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించారు. వారికి ఇస్లాం తత్వజ్ఞానపు అనువాదంను అందించగా వారు ఆ పుస్తకాన్ని చదివి దానిని గూర్చి గొప్ప శీర్షకను వ్రాసారు.

ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఈ వాగ్దానం దేవుని వైపు నుండే అవతరించినదని తెల్పడానికి ఈ ఆధారాలు సరిపోతాయి. అన్ని ప్రతికూల పరిస్థితులలో కూడ ఆ వాగ్దానం పూర్తి చేయబడింది. రెండు పదుల సంఖ్యలో ఎన్నో అద్భుతాలు చోటు చేసుకున్నాయి. ఆయా అద్భుతాలలో కేవలం దేవుని అనుగ్రహం ఉన్నదని తెలుస్తుంది. మొత్తానికి ఇది కేవలం దైవవాణియే కాదు. ఇదొక అత్యంత వైభవోపేతమైన సంకేతం. ఈ సంకేతం పూర్తి అయ్యే క్రమంలో చోటు చేసుకున్న అద్భుతాలు భూమండలం మంత వ్యాపించాయి. ఒక భవిష్యవాణి భూమండలపు ప్రతి చోట తన తేజస్సును ప్రకాశింపజేస్తుంది. దేవుని సహాయ సహకారాలతో కూడిన ఒక చరిత్రయే నిండియున్నది. ఈ భవిష్యవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యంనకు ఒక స్పష్టమైన ఆధారం. ఇందుకు ఒక ప్రపంచమే సాక్ష్యముగా నిలిచింది. ఒక తేజస్సుతో లిఖించబడిన పత్రం. అది విశ్వంలోనే తన అచ్చును దించినది. అరబ్ సత్యాన్వేషులు మరియు సిరియా కు చెందిన దైవజనులు నేడు వారిపై దరూద్ పంపుతున్నారు. అరబ్బేతరులు కూడ ఒకే ఒక సంజ్ఞతో తమ ప్రాణాలను అర్పించుటకు కూడ సిద్ధముగా ఉన్నారు. ప్రపంచపు 213 దేశాలలో వారి పతాకం ఎగరవేయబడుతుంది. ప్రతి పతాకం వారి ఆ దైవవాణిని గుర్తు చేస్తుంది.

ఎక్కడి ఖాదియాన్‌కు చెందిన సాధారణ నగరం, ఎక్కడి ఖాదియాన్‌కు చెందిన కొంత మంది ప్రజలు ప్రపంచానికి చెందిన సుదూర ప్రాంతాలను, సముద్రాల మధ్యలో ఉన్న దీవులను కూడ తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పచ్చదనంతో నిండియున్న ప్రాంతాలన్నియు కోటల వలే నిలబడ్డాయి. ఉత్తర మరియు దక్షణ ధృవాలు నీటితో మంచుతో నిండియున్నవి. చమురు సంపదలతో తూళలూగుచున్న ఎడారులు, పాత ప్రపంచమైన, క్రొత్త ప్రపంచమైన జనసాంద్రత గల ప్రాంతాలైన లేక ఆస్ట్రేలియా మరియు కెనడాకు చెందిన సముద్రపు అంచులైన ఇసుక దిబ్బలైన. అన్ని ప్రాంతాలలో ఖాదియాన్‌కు చెందిన ఆ పవిత్ర ప్రవక్త పేరు మారుమ్రోగుతున్నది. ఇక ముందు కూడ అనగా మానవుడు ఈ భూమండలంపై ఉన్నంత కాలం మారుమ్రోగుతూనే ఉంటుంది. ఒక సమయం తప్పక వచ్చును. అష్రఖతిల్ అర్జు బినూరబ్బిహా (అజ్జుమర్:70) ప్రపంచమంతయు తన సంరక్షకుని తేజస్సుతో ప్రకాశించును. ఇన్షా అల్లాహ్.

(కృతజ్ఞతలతో అల్ ఫజల్ దినపత్రిక)

(4వ పేజి తరువాత )

నా ప్రియమైన నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కలలే పూర్తిగావించబడును. వారి సత్య శిష్యులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కలలు పూర్తిగావించబడును. ప్రపంచం మొత్తంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకమును ఎగరవేయబడును. ఇస్లాం శత్రువుల కలలన్నియు అసంపూర్తిగానే మిగిలిపోవును. ఎన్నడు పూర్తి గావించబడవు. నిరాశయులైపోవుదురు. కాని ప్రతి నగరంలో, ప్రతి గ్రామములో, ప్రతి వీధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పతాకమును ఎగరవేయబడును. అనగా అది వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకమే. ఇస్లాం శత్రువుల ప్రతీ కల అశేషముగానే మిగిలిపోవును. " (అల్ ఫజల్ జూన్ 9, 1983)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" నేడు ధర్మాన్ని పునరుద్దరించుటకు, కోల్పోయినా ఇస్లాం వైభవాన్ని మరల తీసుకరావడానికి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పక్షంలో నిలబడుటకు అల్లాహ్ తాలా ఏ దైవవీరుడిని అవతరింపజేశాడో అతని అడుగుజాడలో నడిచినప్పుడే, అల్లాహ్ తాలా అతనికి నేర్పించినందున అతడు ఇచ్చిన ఆధారములను, సాక్ష్యాలను ప్రవేశపెట్టినప్పుడే , అతని బోధనలకు అనుగుణముగా ఆచరించినప్పుడే ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకము ఎంతో వైభవముగా, ఎంతో గొప్పగా , ఎంతో గౌరవ ప్రతిష్టలతో ప్రపంచం మొత్తం మీద ఎగరవేయబడును. ఇన్షా అల్లాహ్. ఎగరవేస్తూనే ఉండబడును. "

(అల్ ఫజల్, ఇంటర్నేష్నల్ మార్చి 17, 2006).

అల్లాహ్ ఖుర్ఆన్ మజీద్ లో నమాజ్ ప్రాముఖ్యత మరియు విశిష్టతల గురించి తెలిపిన; ఆజ్ఞల సారాంశం ఈ విధంగా కలదు;- అల్లాహ్; నమాజ్ స్థాపిచేవారికి అద్భుతమైన శుభవార్తలను అందించినాడు, వారి కొరకు గొప్ప,గొప్ప బహుమానాల వాగ్దానం కలదు. మరియు నమాజ్‌ల పట్ల శ్రద్ధ చూపనివారి పై అల్లాహ్ చాలా అయిష్టతను, అసంతృప్తిని వ్యక్తంచేసినాడు. విశ్వాసులకు చిహ్నం నమాజ్. ఎందుకంటే...వాస్తవంగా, విశ్వాసులే నమాజ్‌ను స్థాపిస్తారు. నిర్ణీత సమయంలో చేసే అతిముఖ్యమైన ఆరాధన నమాజ్. నమాజ్ అశ్లీల మరియు అయోగ్యమైన పనుల నుండి ఆపుతుంది. నమాజ్ ద్వారానే అల్లాహ్ మరియు ఆయన రసూల్ (ప్రవక్త)కు విధేయత చూపుతూ, ఆయన ఆజ్ఞలను పాలించి, ఆయన మార్గంలో ధనత్యాగం చేసే సౌభాగ్యం లభిస్తుంది. అల్లాహ్‌ను గుర్తుచేసుకుని, కృతజ్ఞతలు తెలుపుకునేందుకు అత్యుత్తమమైన మార్గం నమాజ్. అల్లాహ్ మరియు ఆయన రసూల్ (ప్రవక్త), విశ్వాసులు నమాజ్ స్థాపించేవారినే ప్రేమిస్తారు. నమాజ్ స్థాపన ద్వారా సత్కార్యాలుచేసే సౌభాగ్యం లభిస్తుంది, సత్కార్యాలు దుష్కార్యాలను దూరం చేస్తాయి.

నమాజ్‌ను స్థాపించేవారి గురించి అల్లాహ్ తఆలా ఇలా తెల్పుతున్నాడు; వారికి ఎలాంటి భయముగానీ, దు:ఖముగానీ ఉండదు. నమాజ్‌ను స్థాపించేవారు అల్లాహ్ గృహాన్ని నిలబెడుతున్నవారు గనుక, వారు అల్లాహ్‌కు తప్ప ఎవరికీ భయపడరు. నమాజ్ మనిషిని బహుదైవారాధన(షిర్క్), అవిశ్వాసం (కుఫర్)నుండి రక్షించి, వ్యక్తిత్వాన్ని మరియు అలవాట్లను సంస్కరిస్తుంది. అల్లాహ్ ఆజ్ఞ ఏమిటంటే, నమాజ్‌లన్నింటినీ రక్షించుకోండి, ముఖ్యంగా పనులు మధ్యలో వచ్చే నమాజులను కాపాడుకోండి. అల్లాహ్ సహాయ, సహకారాలను అర్థించేందుకు, నమాజ్ అన్నింటికన్నా ఉత్తమమైన మార్గము. అల్లాహ్ తఆలా ప్రవక్త(స)తో ఇలా ఆజ్ఞాపించినాడు;-'మీరు, మీ కుటుంబ సభ్యులకు నమాజ్ చేయమని ఆజ్ఞాపించండి. మరియు మీరు స్వయంగా కూడ నమాజ్‌లు స్థాపించండి'. నమాజ్‌లో స్థిరత్వాన్ని ప్రదర్శించు వారే, దయామయుడైన అల్లాహ్ దాసులు. ప్రపంచ వ్యాపారంగానీ, ఆట,పాటలుగానీ వారి నమాజుల్లో ఆటంకాన్ని కలిగించలేవు.

# తూర్పు ఆసియా ఖండంలో అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కార్యక్రమాలు.

**(అనీస్ రయీస్ ముబల్లిఘ్ ఇంచార్జ్ జపాన్)**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

తూర్పు ఆసియా ప్రాంతం అనేది ఒక భౌగోళిక పరమైన నామకరణం. ఈ ప్రాంతం మధ్య ఆసియాకు పూర్తి వ్యతిరేకముగా యూరప్ నుండి సుదూర ప్రాంతంలో ఉన్నటువంటి ఆసియా దేశాలు మరియు దీవులతో కూడిన ప్రాంతం. యూరప్ చరిత్రకారుల ప్రకారం మొదటి ప్రపంచ యుద్ధం కంటే పూర్వం వరకు ఉస్మానియా సామ్రాజ్యాన్ని తూర్పు ఆసియా ప్రాంతంగా, దానికి దూరంగా ఉన్నటు వంటి ప్రాంతాన్ని మధ్య ఆసియాగా , ఆ ప్రాంతానికి దూరంగా ఉన్నటువంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న దేశాల భౌగోళిక ప్రాంతాన్ని పశ్చిమ ఆసియాగా పిలువడం జరుగుతుంది. నేటి భౌగోళిక పరమైన విభజనను చూసినచో చైనా, మంగోలియా, జపాన్, కోరియా, ఇండోనేషియా, వెత్‌నామ్, థాయిలాండ్, సింగాపూర్, కంబోడియా, మలేషియాతో పాటు ఇతర అనేక దేశాలు కూడ తూర్పు ఆసియాగానే పిలువబడుతాయి. కొన్ని సందర్భాలలో ఆస్ట్రేలియా మరియు దక్షిణ ఆసియాకు చెందిన దేశాలు యూరప్‌కు దూరంగా ఉండడం వలన తూర్పు ఆసియాలో భాగంగా పేర్కొంటారు.

ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలాఇలా తెలిపాదు: వలిల్లాహి మష్‌రిఖు వల్ మఘ్‌రిబు అనగా తూర్పు, పడమరలు రెండు అల్లాహ్ కొరకే. కావున ఇస్లాం యొక్క సత్యతేజస్సు కూడ తూర్పు దిక్కును ప్రకాశింపజేయాలి. అదే విధముగా పశ్చిమ దిక్కును కూడ అట్టి తేజస్సుతో లాభదాయకం కావలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే అరబ్ దేశం మొత్తం విగ్రహారాధనను వీడి ఏకేశ్వర ఆరాధనకు చెందిన తేజస్సుతో ప్రకాశించినది. చూస్తుండగానే ఇస్లాం కిరణాలు అరబ్ దేశం నుండి బయటికి వెళ్ళి ప్రపంచపు నాలు దిశలకు వ్యాపించినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాన్నిహిత్యం, క్రమశిక్షణనుండి ప్రయోజనం పొందిన అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు హుజూర్ (స) మృతి చెందిన తరువాత ఇస్లాం ప్రచారం చేస్తూ, వ్యాపింపజేస్తూ సాధించిన విజయకేతనాలను ప్రపంచంలో తనదంటూ ఒక చిహ్నాముగా ముద్రించాయి. అవే తూర్పు ఆసియాలో ఇస్లాం స్థాపనకు ఒక మహోద్భుత ఉదాహరణగా నిలిచాయి. ఇస్లాం ప్రపంచంలో ఖడ్గము ద్వారా వ్యాపించిందని భావించేవారి తూర్పు ఆసియాలోని వివిధ జాతులు ఇస్లాంను స్వీకరించిన విధానాలను చూసినచో అవే వారి ఆరోపణలకు సరైన సమాధానాలుగా నిలుస్తాయి. తూర్పు ఆసియాకు చెందిన కొన్ని దేశాలు ప్రత్యేకించి చైనా, ఇండోనేషియా మరియు దీవులలకు చెందిన ప్రాంతాలలో ఇస్లాం యొక్క ప్రచారం మరియు వ్యాప్తి కాలంను క్రి.శ 16 శతాబ్దముగా చెప్పుకోవచ్చును. కాని వాస్తవమేమనగా, ఆయా దేశాలలో కూడ ఇస్లాం యొక్క భీజం ఖులఫాయే రాషిదీన్ కాలంలోనే అనుచరుల ద్వారా పడింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి అనుచరులు కూడ ఇస్లాం ప్రచారం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళేవారు. చైనాలో ఉన్నటు వంటి కోట్లాది ముసల్మానులు ఇందుకు నిదర్శనం. దీని ద్వారా తెలియు నదేమనగా, అక్కడికి కూడ అనుచరులలో ఎవరో ఒకరు వచ్చి ఉండవచ్చును. " (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 482, పుట 1988)

కొన్ని చారిత్రాత్మక ఆధారాలను చూసినచో అవి కూడ ఖులఫాయే రాషిదీన్‌ల శుభప్రదమైన కాలంలోనే ముస్లిం ముబల్లిఘ్‌లు ఇస్లాం సందేశాన్ని తీసుకొని చైనా వరకు వచ్చారు అని బలపరుస్తున్నాయి. ఆ మహోన్నత అనుచరుల జ్ఞాపకార్థాలు, పవిత్ర ఆనవాళ్ళు నేటికి కూడ చైనాలో సురక్షితముగా ఉన్నాయి. సముద్రపు మార్గాల ద్వారా వచ్చిన ఆ ఇస్లాం ముబల్లిఘ్‌ల ప్రస్తావన ఈ పదాలలో పొందపర్చబడింది. :

" సముద్ర మార్గం ద్వారా చైనాకు వచ్చినవారు ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో వచ్చారు. భూమార్గం ద్వారా వచ్చిన వారు బనూ ఉమయ్య ఖిలాఫత్ కాలంలో వచ్చారు. వచ్చిన నలుగురు ముబల్లిఘ్‌లలో ఒకరు కంటన్ నగరంలో నివాసం ఏర్పర్చుకున్నారు. రెండవ వారు యాంగ్‌చూలో స్థిరపడిపోయారు. మూడవ, నాలుగవ వారు చౌంగ చూ నగరంలో స్థిరపడిపోయారు. నేడు మనకు కంటెన్ నగరంలో ఒక పురాతన మస్జిద్ దాయి షన్ జీ పేరుతో ఉన్నట్లుగా మనకు కనిపిస్తుంది. అందులో ఒక ఎత్తైన మినార ఉన్నది. అందులో నేటికి అజాన్ శబ్దం మారుమ్రోగుతూనే ఉంటుంది. ఆ రెండు నిర్మాణాలలో అరబ్ యొక్క నిర్మాణశైలి మనకు కనిపిస్తుంది. "

**(చైని ముసల్మానులు అజ్ బదరొద్దిన్ చైని, పుట 14, ప్రచురణ మాఅరుఫ్ ప్రెస్ ఆజం ఘడ్ 1935 సం॥)**

కొన్ని అనాధార కథనాల మేరకు ఇస్లాం మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హు గారి రాయబారిగా హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజియల్లాహ్ అన్‌హు చైనాకు వచ్చినట్లు గలదు. హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ రజియల్లాహ్ అన్‌హు గారు చైనాకు వచ్చిన విషయం చైనా ముసల్మానుల నానుడిలోనే గాకుండా చైనాలోని ముసల్మానుల చరిత్రలో కూడ అడుగడున మనకు లభిస్తుంది. చైనా యొక్క దక్షిణ నగరమైన గంజ్‌జూ నగరంలో ఉన్నటు వంటి వారి రజిదిగా చెప్పుకునే సమాధి, మరియు మస్జిద్ సఅద్ బిన్ అబూ వఖాస్‌ల ప్రాముఖ్యత కూడ వారు రజి చైనాకు వచ్చారని సంకేతపూర్వకముగా తెల్పుతున్నాయి. నిజానికి హజ్రత్ సఅద్ బిన్ అబూ వఖాస్ రజియల్లాహ్ అన్‌హు గారు చైనాకు వచ్చారని తెలిపే కథనాలన్ని ఆధారరహితములే. కాని చివరికి ఈ విషయంలో అనగా చైనాలో ఇస్లాం వ్యాపించడానికి మాత్రం అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మయినుల ప్రయత్నమే అని ప్రతి ఒక్కరు నోటి పూర్వకముగా తెల్పుతుంటారు.

అనుచరులు తమ పవిత్ర జీవితం మరియు తమ నడవడికల ద్వారానే తూర్పు ఆసియాలో ఇస్లాంకు భీజం వేశారు. ఆ భీజం చైనా చరిత్రపై చెరపని ముద్ర వేసింది. చైనా చరిత్ర విషయంలో పనిచేయు వారు, పరిశోధకులు చైనా ముసల్మానుల విజ్ఞానం మరియు కళల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందినదని చాటి చెప్పారు. ప్రత్యేకించి హలాఖు ఖాన్ చేతుల మీదుగా బాగ్దాద్ వినాశనం, ఖిలాఫతే అబ్బాసీయ అంతం తరువాత ఇస్లామీయ విజ్ఞానం, కళలు నెమ్మదించడం ప్రారంభించాయి. అయినా కూడ ఏ ఏ దేశాలలో, ఖండాలలో ఈ విలువైన సంపద వారసత్వంగా సురక్షితముగా ఉన్నదో ఆయా దేశాలలో చైనా ఒకటి.

**(చీని ముసల్మానులు రచయిత బదరొద్దీన్ చీని పుట 27, ప్రచురణ మఅరిఫ్ ప్రెస్ ఆజం ఘడ్ 1935)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాంయొక్క పునరుద్ధరణ కార్యక్రమము హుజూర్ (అ) శుభప్రదమైన కాలంలోనే తూర్పు మరియు పశ్చిమలతో పాటు భూమండలపు అంచుల వరకు చేరుకున్నది. ఒకవైపు ప్రపంచానికి పూర్తి పశ్చిమ దిశలో ఉన్నటు వంటి ఒక ఖండమైన అమెరికా కూడ ఇస్లాం, అహ్మదియ్యత్‌లతో ప్రకాశించ సాగింది. మరోవైపు ప్రపంచానికి అత్యంత తూర్పు దిశలో ఉన్నటు వంటి తూర్పు అంచు అనగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాకు చెందిన సత్యాన్వేషకులు నేటి కాలపు ఇమాం (అ) ఒడిలో చేరినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలోనే అత్యంత తూర్పు దిశ నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన ప్రముఖులు, అదృష్టవంతుల పేర్లు ఈ విధముగా గలవు.

హాంకాంగ్ మరియు చైనా నుండి

హజ్రత్ ఖారి గులాం ముజ్‌త్బా సాహెబ్ చైనా రజి

హజ్రత్ ఖారి గులాం హం సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు

ఆస్ట్రేలియా నుండి
హజ్రత్ హాజి మూసా హసన్ సాహెబ్ రజియల్లాహ్ అన్హు

న్యూజిలాండ్ నుండి
హజ్రత్ ప్రొఫేసర్ కలిమెంట్ గారు.

**రెండవ ఖిలాఫత్ కాలంలో చైనాలో అహ్మదియ్యత్‌ను గూర్చిన చర్చా:**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు గారు 1924వ సంవత్సరంలో ఒక జుమా ప్రసంగంలో చైనాలో అహ్మదియ్యత్ విస్తరించిన ఒక అద్భుత సంఘటనను తెలియజేశారు: వారు రజి ఇలా తెలిపారు: "ఈ సంవత్సరమే అనగా గత సంవత్సరపు 12 నెలల వ్యవధిలో అహ్మదియ్యత్‌ను గూర్చి ఎన్నో విషయాలు తెలిసాయి. ఈ క్రమంలోనే తెలిసిన విషయమేమనగా, చైనాలో అహ్మదియ్య జమాఅత్ ఉన్నది. అక్కడికి ఎవరు వెళ్ళారు?. అక్కడి వారు ఎలా అహ్మదీయులైనారు?. వాటిని గూర్చి పూర్తి వివరాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. అక్కడి జమాఅత్‌ను గూర్చిన వివరాలు తెలియరాలేదు. మొత్తానికి టర్కీకి చెందిన ఒక పార్లమెంట్ సభ్యుడు చైనాకు వెళ్ళాడు. అతడు తన ప్రయాణంను గూర్చి ఇలా వ్రాసారు. నేను చైనాకు చెందిన కాంటెన్ నగరంలో ఒక వివాదాన్ని విన్నాను. అహ్మదీయులు జామిఅ మస్జిద్‌ను గూర్చి ఇది తమదని ఇతర ముసల్మానులు తమదని వాదిస్తున్నారు. "

**(జుమా ప్రసంగం, 29 ఫిబ్రవరి 1924, ప్రచురణ ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 8, పుట 312)**

మరల హుజూర్ రజి ఇలా తెలిపారు: " కొంత కాలం క్రితం ఒక టర్కీ వ్యక్తి చైనాలోని అహ్మదియ్యత్‌ను గూర్చి తన రచనలో ఇలా వ్రాసాడు. ఒక నగరానికి నేను వెళ్ళాను. అప్పుడు నాకు ఒక మస్జిద్‌ను గూర్చి గొడవ పడుతున్న విషయం తెలిసింది. కొంత మందిని ఆ మస్జిద్‌లో నమాజ్ చదవకుండా అడ్డుకోవడం జరుగుతుంది. వారు ఎవరో అని నేను తెలుసుకోగా వారు అహ్మదీయులని తెలిసింది. వారు భారత దేశపు ఒక మహాత్మున్ని మసీహ్ మౌవూద్ గా విశ్వసించారు. వారిని మేము మా మస్జిద్‌లో నమాజ్ చదవనియ్యము అని వాదించారు. దీని ద్వారా కూడ తెలిసినదేమనగా, చైనాలో కూడ అహ్మదీయులున్నారు. నిజానికి ఇంత వరకు అక్కడికి ఏ అహ్మదీయుడు ముబల్లిఘ్‌గా వెళ్ళలేదు. "

**(ఖుత్బా జుమా, 29 ఫిబ్రవరి 1924, ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 8 పుట 312)**

**తహ్రీఖే జదీద్ పర్యవేక్షణలో మొదటి ప్రచార ఉద్యమం కోసం తూర్పు ఆసియా ఎంపిక.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు గారు తహ్రీఖే జదీద్ వ్యూహరచనను ప్రకటించగా ఆయా ప్రణాళిక ప్రకారం ముబల్లిఘ్‌ల మొదటి బృందంను పంపించడం కోసం హుజూర్ రజి గారు తూర్పు ఆసియా దేశాలను ఎంచుకున్నారు. ఈ బృందం 6 మే 1935 సంవత్సరంలో ఖాదియాన్ నుండి బయలుదేరింది. మొదటి బృందంలో పాల్గొన్న ముబల్లిఘ్‌లు వారు వెళ్ళిన దేశాల వివరాలు ఈ విధముగా ఉన్నాయి.

సింగాపూర్
ముబల్లిఘ్: ముకర్రం మౌలాన గులాం హుస్సేన్ అయాజ్ సాహెబ్.
తేది: మే 6, 1935.
చైనా
ముబల్లిఘ్: ముకర్రం సూఫి అబ్దుల్ ఘఫ్ఫార్ సాహెబ్ భేర్వీ
తేది: మే 6, 1935.
జపాన్
ముబల్లిఘ్: ముకర్రం సూఫి అబ్దుల్ ఖదీర్ సాహెబ్ నియాజ్.
తేది: మే 6, 1935.

తూర్పు ఆసియా దేశాల ముబల్లిఘ్‌లు ఖైదీలుగా బంధించబడడం మరియు అసాధారణమైన త్యాగాలను చేయడం.

ముందుగా తెల్పినట్లుగా తహ్రీకే జదీద్ ప్రణాళిక ప్రకారం మొదటి ముబల్లిఘ్‌ల బృందం కొరకు తూర్పు ఆసియా దేశాలను ఎంపిక చేశారు. 1935వ సంవత్సరంలో ముబల్లిఘ్‌ల మొదటి బృందం ప్రచార మైదానంలోకి వెళ్ళిపోయింది. కాని జపానీయులు మరియు కూటమిగల దేశాలు వారి మౌనం మరియు రెండవ ప్రపంచ యుద్ధం వలన భారత ఉపఖండం నుండి ఇస్లాం సేవకోసం వచ్చిన ముబల్లిఘ్‌లను కూడ అనుమానపు దృష్టితో చూసేవారు. కొన్ని సంవత్సరాలలోనే అది కూడ చూస్తుండగానే తూర్పు ఆసియా దేశాలలో అధిక దేశాలు జపాన్‌తో జత కట్టాయి. అందువలన ఈ ప్రాంతాలలో ఇస్లాంకు సేవచేయుటకు వెళ్ళిన ముబల్లిఘ్‌లను వారు ఖైదీ చేశారు. ఏయే ఏయే ముబల్లిఘ్‌లు ఖైదీలుగా బంధించబడ్డారో, బాధలను అనుభవించారో వారి వివరాలు ఈ విధముగా గలవు.

ముకర్రం సూఫి అబ్దుల్ ఖదీర్ సాహెబ్ నియాజ్ (జపాన్)
ముకర్రం మౌల్వీ గులాం హుస్సేన్ అయాజ్ సాహెబ్ (సింగాపూర్)
ముకర్రం మౌల్వీ అబ్దుల్ వాహిద్ సాహెబ్ (ఇండోనేషియా)
ముకర్రం మౌల్వీ ముహమ్మద్ సాధిఖ్ సమాటరి సాహెబ్ (॥)
ముకర్రం మలిక్ అజీజ్ అహ్మద్ సాహెబ్ (॥)
ముకర్రం మౌల్వీ షా ముహమ్మద్ సాహెబ్ (॥)

ఈ ముబల్లిఘ్‌లను గూర్చి ప్రస్తావించుతూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు:

తహ్రీకే జదీద్‌కు చెందిన కొంత మంది ముబల్లిఘ్‌లు ప్రస్తుతం శత్రువుల చేతిలో బంధీలుగా ఉన్నారు. స్ట్రేట్ సెటిలిమెంట్ సింగాపూర్‌లో మన ముబల్లిఘ్ మౌల్వీ గులాం హుస్సైన్ అయాజ్ గారు ఉన్నారు. జావా సమాట్రాలో మౌల్వీ షా ముహమ్మద్ సాహెబ్ మరియు మలిక్ అజీజ్ అహ్మద్ సాహెబ్‌లు ఉన్నారు. ఈ ముగ్గరు ప్రస్తుతం జపానీయుల చేతిలో బంధించబడ్డారు. మొత్తానికి ఈ ముగ్గరు ఖైధీలుగా ఉన్నారు. మరొకరి ఆచూకి ఇంత వరకు లభించలేదు. "

**(తహ్రీకే జదీద్ ఏక్ ఇలాహి తహ్రీక్ సంపుటి 451, పుట )**

"ఈ రోజే నాకు టెలిగ్రాం ద్వారా ఒక సమాచారం అందినది. జపాన్ ప్రభుత్వం సూఫి అబ్దుల్ ఖదీర్ సాహెబ్‌ను బంధించింది. వారు జపానీయులకు వ్యతిరేకులని వారిపై ఆరోపణలను మోపింది. మనకు ఇది కూడ ఒక క్రొత్త అనుభవం."

**(జుమా ప్రసంగం 15, నవంబర్ 1937, తహ్రీకే జదీద్ ఏక్ ఇలాహీ తహ్రీక్ సంపుటి 1)**

కాని ఈ ముబల్లిఘ్‌లను అన్ని రకాలుగా చిత్ర హింసలకు గురి చేసినా కాని వీరు ఇస్లాంను వ్యాపింపజేయు ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నారు. అల్లాహ్ తాలా వారిని తన అనుగ్రహంతో ముబల్లిఘ్‌ల ప్రయత్నాలకు ప్రతిఫలములను అందిస్తున్నాడు. తూర్పు ఆసియా దేశాలలో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క తేజస్సును ప్రకాశింపజేస్తున్నారు. ఇస్లాం అహ్మదియ్యత్‌ను విస్తరింపజేయు మైదానంలో ఈ ముబల్లిఘ్‌ల ధైర్యసాహసాల ప్రస్తావన మనకు లభిస్తుంది. జపానీయుల కాలంలో ఏ ఒక్కరికి కూడ జపానీయులకు వ్యతిరేకముగా తమ ఇళ్ళలో మాట్లాడే ధైర్యం ఉండేది కాదు. అంతటి భయంకరమైన సమయంలో మౌల్వీ గులాం హుస్సైన్ అయాజ్ గారు ఐ.ఎన్.ఏ క్యాంప్‌లోకి ప్రవేశించి బహిరంగముగానే ప్రచారం చేసేవారు. వారి వెంట ఎల్లప్పుడు జపానీయుల గుడాచారులు అనుసరిస్తున్నప్పటికి వారు తమ ప్రచార హక్కులను నెరవేర్చేవారు.

**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 7, పుట 209)**

" అలాంటి ప్రాంతాలలో కూడ అహ్మదియ్యత్ విస్తరించడం మొదలైనది. అక్కడ మనం ముందుగా ఎంత ప్రయత్నం చేసిన కూడ మనకు విజయం లభించేది కాదు. మలాయలో పరిస్థితి ఏ విధముగా ఉండేదనగా, మౌల్వీ గులాం హుస్సేన్ సాహెబ్ అయాజ్ ను ప్రజలు తీవ్రముగా కొట్టి వీధిలో పడేశారు. కుక్కలు వారిని నాకుతుండేవి. ఇప్పుడు మలాయా నుండి తిరిగివచ్చిన వారు ఇలా తెలిపారు. చాలా మంది ధనవంతులు, హొటల్

యజమానులు ఉన్నత కుటుంబాలకు చెందినవారు సుమారు 70 నుండి 80 మంది వరకు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఈ పరంపర రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నది. ”

**(అల్ ఫజల్ దిన పత్రిక రబ్వా 18 డిసంబర్ 2006, పుట 18)**

తూర్పు ఆసియాకు చెందిన ముబల్లిఘ్‌ల త్యాగాల పరంపరలో ఇండోనేషియా ముబల్లిఘ్ మౌల్వీ ముహమ్మద్ సాధిఖ్ సాహెబ్ సమాటర్ గారి త్యాగమును మరియు సహనం, ఓర్పును ప్రదర్శించిన విధానంను తెల్పుచూ ఆయా ప్రాంతాలలో సేవలకు అంకితమైన ముబల్లిఘ్‌లకు వారు ఒక నిలువెత్తు ఆదర్శం. వారు ఖైదీ చేయబడ్డారు. జపాన్ ప్రభుత్వం వారికి మరణ శిక్షను విధించింది. ఆ శిక్షను అమలు చేయడానికి ఆగష్టు 1945 యొక్క చివరి వారమును తేదిగా నిర్ణయించారు. కాని దేవుని మహాద్భుతమైన శక్తి, దుఆల ఆమోదపు మహత్యముల వలన ఆగష్టు మాసంలోనే రెండవ ప్రపంచ యుద్ధం భీకర స్థాయికి చేరుకొని తన ముగింపుకు చేరుకున్నది. జపాన్ ఓటమిపాలైనది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కేవలం వారి విడుదలయే గాకుండా ఆ ప్రాంతంలో ఇస్లాం అహ్మదియ్యత్ సందేశం చాలా వేగంగా విస్తరించింది. నేడు తూర్పు ఆసియా దేశాలలో చాలా వరకు విశ్వాస భరిత జమాఅత్‌లు స్థిరపడి యున్నాయి. ఉదాహరణగా, కొన్ని దేశాలలోని కొన్ని జమాఅత్ స్థాపించబడిన తేదిలను సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించెదను.

## ఆస్ట్రేలియాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క వ్యాప్తి మరియు కేంద్ర కార్యాలయ స్థాపన:

ఖైర్ పూర్ సింద్‌కు చెందిన పటాన్‌ల 53 జాతులకే నాయకుడైన హజ్రత్ సూఫి హసన్ మూసా ఖాన్ సాహెబ్ రజి గారిని కేవలం ఆస్ట్రేలియా నుండే గాకుండా తూర్పు ఆసియా దేశాలలోనే బైఅత్ చేసి నేటి కాలపు ఇమాం ఒడిలోకి చేరిన మొదటి ఫలముగా చెప్పుకోవచ్చును. వారు ఆస్ట్రేలియా నుండి 1903లో ఒక లేఖ ద్వారా బైఅత్ చేయు భాగ్యమును పొందారు. వారి బైఅత్ లేఖకు సమాధానంగా హజ్రత్ మౌలాన అబ్దుల్ కరీం సాహెబ్ సియల్కొటి రజి గారు బైఅత్ స్వీకరించిన విషయాన్ని తెల్పుచూ ఇలా వ్రాసారు : దేవుడు ఎంతో సుదూర ప్రాంతాలకు చెందిన, అపరిచితులైన వ్యక్తులను ఈ పరంపరలోకి స్వచ్ఛతతో, సత్యనిదర్శనంతో ఏ విధముగా వారి హృదయాలను తెరిచారో చూసినచో ఈ విషయం చాలా సంతోషాన్ని కల్గిస్తుంది. ఇది కేవలం అతని అనుగ్రహం మాత్రమే. ”

**(రిసాల రఫ్ఖాయే అహ్మద్, సంపుటి 2 ఆధారం అల్ ఫజల్ దిన పత్రిక రబ్వా 18 డిసంబర్ 2006, పుట 35)**

ఖిలాఫతే సానియా కాలంలో ఆస్ట్రేలియాలో స్థిరమైన జమాఅత్ ఏర్పడింది. ఖిలాఫత్‌సాలిస కాలంలో 1980లో జల్సా సాలాన రబ్వాకు ఆస్ట్రేలియా నుండి మొదటి బృందం డాక్టర్ ఏజాజుల్ హఖ్ సాహెబ్ (సాబిఖ్ ప్రిన్సిపల్ డెంటల్ కాలేజ్ లాహోర్) అమీరే జమాఅత్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో పాల్గొనుటకు వచ్చారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారి అనుమతితో 1981లో ఆస్ట్రేలియాలో జమాఅత్ అహ్మదియ్య యొక్క మొదటి మస్జిద్‌ను నిర్మించే కార్యక్రమము ప్రారంభించడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా సెప్టెంబర్ 1983లో ఆస్ట్రేలియాకు చేరుకున్నారు. హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఖలీఫా ఆస్ట్రేలియా పర్యటనకు రావడం ఇదే ప్రప్రథమం. ఈ పర్యటనలోనే భాగంగా సిడ్నిలోని మస్జిద్ బైతుల్ హుదాకు శంకుస్థాపన చేయడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారు తమ రెండవ పర్యటనలో భాగంగా ఈ మస్జిద్ ప్రారంభోత్సవంను జులై 14, 1989లో చేశారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత 2006లో మరియు 2013లో రెండుసార్లు ఆస్ట్రేలియాను పర్యటించారు. ఆ పర్యటనలు ఆస్ట్రేలియాలోని అహ్మదియ్యులలో ఉత్సాహంను నింపాయి. ఒక క్రొత్త స్ఫూర్తికి శ్రీకారం చుట్టాయి. ఫలితముగా మస్జిద్‌ల నిర్మాణం, క్రొత్త క్రొత్త ముబల్లిఘ్‌ల రాకపోకలు, జమాఅత్ వార్త పత్రికలు, సంచికల ద్వారా ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచారం, ఇంటర్నేట్ షోషల్ మీడియా ద్వారా ప్రచారం వంటి అభివృద్ధి కార్యక్రమాల ఒక నూతన శకం ప్రారంభమైనది. ఇది కేవలం ఆస్ట్రేలియాలోనే గాకుండా ఆస్ట్రేలియా ఖండం మొత్తం, దానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ద్వీపులలో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశం చేరుకున్నది.

## ఫిజీ ద్వీపులలో అహ్మదియ్యత్ యొక్క ప్రారంభం, కేంద్రియ కార్యాలయపు స్థాపన:

రెండవ ఖలీఫా కాలంలో నుండే ఫిజిలో అన్యమతస్థులకు చెందిన ప్రజలు అధికముగానే ఉన్నారు. ఒక విధముగా చూసినచో ఈ ద్వీవి మొత్తానికి అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం చేయబడింది. కాని ఫిజి నుండి అహ్మదియ్యత్ స్వీకరించి ఖిలాఫతే అహ్మదియ్య నీడలోకి చేరిన మొదటి వ్యక్తి ముకర్రం హాజి రమజాన్ సాహెబ్ గారు మాత్రమే. వీరు 1959లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారి చేతిలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లోకి ప్రవేశించారు.

నేటికి ఫిజి ద్వీపులలో 10 కంటే ఎక్కువ మస్జిద్‌లు ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క స్థిరమైన కేంద్రాలుగా నిలుస్తూ రాంత్రిభవళ్ళు ఇస్లాం సేవలో నిమగ్నమై ఉన్నాయి. ఒక అహ్మదియ్య పాఠశాలయే గాకుండా ఖలీఫాల నాయకత్వంలో ఖుర్ఆన్ కరీం అనువాదము, లిటరేచర్‌ను తయారు చేయడం, కేంద్రీయ ముబల్లిఘ్‌లే గాకుండా ప్రచార కర్తలుగా ఖలీఫా విధేయులతో కూడిన ఒక బృంధం ప్రపంచంలోనే అత్యంత సూదూరముగా ఉన్నటు వంటి ద్వీపులలో ఇస్లాం యొక్క సేవ చేయుటకు అంకితులై ఉన్నారు. ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రపంచస్థాయి నాయకత్వ బాధ్యతలను చేపట్టుతూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ 1983లో మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2006లో ఫజికి చేరుకున్నారు. ఫజీ ద్వీవి మొత్తాన్ని పర్యటించి భూమి అంచుగా పిలువబడే ప్రాంతం వరకు ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని చేరవేసినారు.

## న్యూజిలాండ్‌లో అహ్మదియ్యత్ యొక్క ఆరంభం మరియు కేంద్రీయ కార్యాలయ స్థాపన.

న్యూజిలాండ్ కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన కాలంలో ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించి ప్రకాశించిన అదృష్టవంత ద్వీపులలో ఒక ద్వీవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితపు చివరి కాలంలో ప్రొఫేసర్ కలిమెంట్ గారు భారతదేశానికి ప్రయాణించి ఖాదియాన్‌కు చేరుకున్నారు. 1908లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను సందర్శించు భాగ్యమును పొందారు. న్యూజిలాండ్ తిరిగి వెళ్ళిన తరువాత వారు ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ సాహెబ్ రజి గారితో సంప్రదింపులు జరుపుతూ ఉండేవారు. డిసంబర్ 10 1922లో వారి తుది శ్వాస వరకు జమాఅత్‌తో అనుబంధాన్ని మరియు సంప్రదింపులను కొనసాగిస్తూనే వచ్చారు. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ న్యూజిలాంగ్ పర్యటనలో భాగంగా 7 మే 2006లో వారి సమాధి వద్దకు చేరుకొని దుఆ చేశారు.

నాలుగవ ఖలీఫా కాలంలో 1998 లో న్యూజ్‌లాండ్ యొక్క నగరం ఆక్‌లేండ్‌లో జమాఅత్ అహ్మదియ్య కొంత భూమిని కొనుగోలు చేసి అక్కడ ఇస్లాం అహ్మదియ్యత్‌కు చెందిన ఒక కేంద్రాన్ని పునాది వేశారు. 5వ ఖలీఫా గారి శుభప్రదమైన కాలంలో 2013లో ఇక్కడి బైతుల్ ముఖీత్ మస్జిద్ ప్రారంభోత్సవం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2006లో మరియు 2013లో స్వయముగా

న్యూజిలాండ్‌ను పర్యటించారు. న్యూజిలాండ్ పార్లమెంట్‌తో సహా దేశంలోని అనేక ప్రాంతాలను పర్యటించారు. ఆ విధముగా కూడ అత్యంత తూర్పు దిశలో ఉన్నటు వంటి న్యూజిలాండ్ యొక్క అతి సుందరమైన దీవికి ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని అందించే బాధ్యతను పూర్తి చేశారు.

న్యూజిలాండ్‌లో నేడు ఒక పటిష్టమైన జమాఅత్ స్థిరపడి యున్నది. సత్య ఖిలాఫత్ నీడలో నేడు 3 ముబల్లిఘ్‌లు మరియు డజన్ మంది ధార్మిక ప్రచార కర్తలు దేశంలోని వివిధ ప్రాంతాలలో సేవలలో నిమగ్నమై ఉన్నారు. వార్త పత్రికలు , టీ.వి షోషల్ మీడియాల ద్వారా వివిధ శాఖలకు చెందిన వారి వరకు ఇస్లాం అహ్మదియ్య సందేశాన్ని చేరవేస్తున్నారు. న్యూజిలాండ్ ప్రాంతీయ ప్రజలకు వారి మతృ భాష " మావరి"లో కూడ ఖుర్‌ఆన్ కరీం అనువాదంను ప్రచురించారు.

**చైనాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క స్థాపన.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన కాలంలోనే చైనాలో అహ్మదియ్యత్ యొక్క బీజం పడింది. కాని చైనాలో మొదటి అహ్మదియ్య మిషన్‌ను సూఫి అబ్దుల్ ఘఫూర్ సాహెబ్ భేర్వీగారు ఏర్పాటు చేశారు. వీరు 27 మే 1935 సం॥ వరకు హాంగ్ కాంగ్‌కు చేరుకున్నారు. అక్కడ వీరు చాలా సంవత్సరాల పాటు ప్రచార కార్యకలాపాలను నిర్వహించిన తరువాత తిరిగి ఖాదియాన్‌కు చేరుకున్నారు. వీరి కాలంలో అహ్మదియ్య జమాఅత్ చైనాలో వ్యాపించడం మొదలైనది. అందరి కంటే ముందు చైనా అహ్మది (ఖాదియాన్‌కు చేరిన సమాచారం మేరకు) లీవింగ్ కింగ్ ఫుంగ్ గారు. వీరు కవాయి షో ప్రాంతానికి, సెన్‌టాక్స్ జిల్లా, కవాన్‌టింగ్ రాష్ట్రానికి చెందినవారు.

సూఫి సాహెబ్ గారి కాలంలో " ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి" ని చైనా భాషలో అనువాదించారు. ఫలితముగా అహ్మదియ్యత్ గతంలో కంటే ఎక్కువ వేగంగా చాలా సులువుగా వ్యాపించసాగింది.

సూఫి గారి తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి సూచనల మేరకు 13 జనవరి 1936న షేక్ అబ్దుల్ వాహిద్ ఫాజిల్ గారు చైనాకు బయలుదేరినారు. షేక్ గారు చైనా భాషలో అనువదించిన ఇస్లాం తత్వజ్ఞానంను ప్రచురించడమే గాకుండా కొన్ని ప్రచార కర పత్రాలను కూడ ప్రచురించారు. వారి ద్వారా కూడ ఎంతో మంది సత్యాన్వేషకులు అహ్మదియ్యత్ ఒడిలోకి చేరుకున్నారు. వారు 6 మార్చి 1939లో తిరిగి ఖాదియాన్‌కు చేరుకున్నారు.

షేక్ సాహెబ్ గారు అప్పటికి చైనాలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్న తరుణంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు చౌద్రీ ముహమ్మద్ ఇస్‌హాఖ్ సయాల్కోటి సాహెబ్ గారిని 27 సెప్టెంబర్ 1937లో చైనాకు పంపారు. ఆపై తమ పెన్నుతో ఈ క్రింది విధముగా హితోపదేశాలు వ్రాసారు.

" అల్లాహ్ తాలాయొక్క అభిమానం అన్ని విలువల కంటే గొప్ప విలువ. ఈ సిద్ధాంతంలోనే అన్ని శుభములు అన్ని లాభదాయకములు న్నాయి. ఎవరైతే అల్లాహ్ పట్ల స్వచ్ఛమైన అభిమానాన్ని పెంచుకుంటారో వారు ఎన్నడు అపజేయులు కారు. ఎన్నడు మోసపోరు. మనస్ఫూర్తిగా నమాజ్‌లను చదవవలెను. క్రమం తప్పకుండా చదవండి. దైవస్మరణ చేసుకోండి. ఉపవాసాలను పాటించండి. మరాకిబా అనగా మీ మనస్సు తత్వాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించుకోండి. తక్కువ నిద్రించండి. తక్కువగా తినండి. ధార్మిక విషయాలలో ఎన్నడు హాస్యసంభాషణలు చేయకూడదు, మాట్లాడకూడదు. మానవసేవ చేయండి. వ్యవస్థ పట్ల గౌరవముగా, బాధ్యతగా ఉండండి. ప్రాణాలు పోయినా కూడ వ్యవస్థను వీడనంతగా అనుబంధాన్ని పెంచుకోండి. ఇవే ఇస్లాం యొక్క ఉన్నతమైన విలువలు.

ఖుర్‌ఆన్ కరీంను చాలా శ్రద్ధతో చదవండి, విజ్ఞానాన్ని పెంచుకోండి. అది మనస్సును పవిత్రం చేస్తుంది, మేథస్సును పదును పెడుతుంది. జమాఅత్ యొక్క పుస్తకాలను, పత్రికలను చదవండి.

దేవుని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మసీహ్ మౌవూద్(అ) అతని సేవకుని అభిమానం దేవుని అభిమానపు భాగంలో ఒక భాగమే. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి గొప్ప ప్రవక్త మరెవరు లేరు. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంటి ఉప ప్రవక్త మరొకరు లేరు.

దైవభీతి ఒక ప్రధాన ఆంశం. కాని చాలా మంది ఈ విషయాన్ని అర్థము చేసుకోవడానికి కూడ ప్రయత్నించరు. అందుకు అనుగుణముగా ఆచరించరు.

జమాఅత్ ప్రయోజనాలను ఎల్లప్పుడు ముందుంచుకోండి. ఉన్నతమైన ఆలోచనలు చేయండి. ఓటమిని వ్యతిరేకించడం, ఇస్లాం మరియు అహ్మదియ్యత్ యొక్క విజయమే మన జీవితపరమార్థం కావలెయును.

ఇట్లు . మిర్జా మహ్మూద్ అహ్మద్"

చౌద్రీ ముహమ్మద్ ఇస్‌హాఖ్ గారు సుమారు మూడున్నర సంవత్సరల పాటు చైనాలో అహ్మదియ్యత్ తేజస్సును విస్తరింపజేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. చివరికి 1941వ సంవత్సరములో తిరిగి ఖాదియాన్ కు వచ్చారు.

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 7, పుట 221-222)**

చైనాలో ఇస్లాం, అహ్మదియ్యత్ యొక్క ప్రచార ప్రయత్నాలు ఫలములను అందించడం ప్రారంభించాయి. అల్లాహ్ తాలా ఆ భూభాగంలో ఎంతో గొప్ప స్వచ్ఛమైన మనస్సుగల మహోన్నతులను పుట్టించాడు. అందుకే వారు చైనా భాషలో ఇస్లాం ప్రచార బాధ్యతలను ఎంతో గొప్పగా నెరవేర్చినారు. ఆయా మహోన్నతులలో అనగా ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారిలో ప్రముఖులు ముహమ్మద్ ఉస్మాన్ చూచుంగ్ షీ గారు. వీరు 13 డిసంబర్ 1925లో చైనాలోని ఆన్‌ఖోయి రాష్ట్రములో జన్మించారు. రెండవ ఖలీఫాగారి కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వీరు 13 ఏప్రిల్ 2018లో ఇంగ్లాండ్‌లో మృతి చెందారు. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారి మరణాన్ని గూర్చి వారు జమాఅత్ అందించిన సేవలను గూర్చి, వారి విశిష్టతలను గూర్చి సద్గుణాలను గూర్చి జుమా ప్రసంగంలో తెలిపారు. చైనా భాష తెలిసిన వారందరి కోసం వారు చైనా భాషలో ఇస్లాం అహ్మదియ్యత్‌ను పరిచయం చేయునట్టి లిటరేచర్స్‌ను రూపొందించారు. ఖుర్‌ఆన్ కరీంను చైనా భాషలో అనువాదించారు. చాలా మంది విద్యావంతులు, విద్యార్థులు ఆ అనువాదంను చాలా గొప్ప అనువాదంగా కొనియాడారు.

చైనా భాషలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క లిటరేచర్స్‌ను తయారు చేయడమే కాకుండా ఒక క్రొత్త చైనా వెబ్‌సెట్‌ను కూడ ప్రారంభించారు. అదే విధముగా చైనా భాషలో ఇస్లాం అహ్మదియ్యత్‌ను ప్రచారం చేయడం కోసం చైనా డెస్క్‌ను ఏర్పాటు చేయడం వలన ఇస్లాం అహ్మదియ్యత్‌ను అభివృద్ధి మరియు ప్రచారం చేయుటకు ఒక శాశ్వత కార్యాచరణను నెలకొల్పినట్లు అయినది.

**జపాన్‌లో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క కేంద్ర స్థాపన.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభకాలంలోనే హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజి గారి ప్రచార లేఖలు ద్వారా జపాన్ వరకు ఇస్లాం, అహ్మదియ్యత్ యొక్క సందేశం చేరింది. కాని ఆ దేశంలో ఒక శాశ్వతమైన కేంద్రకార్యాలయము మాత్రం ముకర్రం సూఫి అబ్దుల్ ఖదీర్ నియాజ్ గారి కాలంలో ఏర్పాటు చేయడం జరిగింది. వీరు 4 జూన్ 1935లో కోబే సముద్ర తీరపు నగరంనకు చేరుకున్నారు. వారు అహ్మదియ్యత్ జమాఅత్ తరుపున జపాన్‌కు వచ్చిన మొట్టమొదటి ముబల్లిఘ్. వారు జపాన్‌లో ఉన్న కాలంలో జపానీ భాషను నేర్చుకున్నారు. ప్రచార ప్రసంగాలను ఇచ్చారు. ఇస్లాం పరిచయాన్ని తెల్పునట్టి కొన్ని లిటరేచర్స్‌ను రూపొందించారు. రెండవ ప్రపంచ యుద్ధ ఆరంభం నుండి యుద్ధం ముగిసిపోవడానికి కొన్ని రోజుల ముందు వరకు కొన్ని అనుమానస్పద కారణాల వలన వారిని జపాన్ సంస్థలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. కొన్ని పరిశీలనలు, పరీక్షల తరువాత వారిని వదిలివేశారు.

వారు జపాన్‌లో ఉండగానే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 10 జనవరి 1937లో మౌలాన అబ్దుల్ ఘఫూర్ సాహెబ్‌ను జపాన్‌కు పంపించారు. వారిని జపాన్‌కు పంపిస్తూ హుజూర్ రజి గారు కొన్ని

హితోపదేశాలు చేశారు. వాటిని మనం తూర్పు ఆసియా దేశాలలో పని చేస్తున్న ముబల్లిఘ్ మరియు ప్రచార సేవకులకు ఒక సంపూర్ణ కార్యాచరణగా చెప్పుకోవచ్చును.

**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 6, పుట 219-221)**

ఆ తరువాత రెండవ ప్రపంచ యుద్ధం వలన కొంత కాలం ముబల్లిఘ్‌లు జపాన్‌కు రాకపోకలు సాగించడం ఆగిపోయింది. కాని మూడవ ఖలీఫా కాలంలో అనగా 1969 నుండి మరల జపాన్‌కు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాల మార్గదర్శకాల మేరకు ముబల్లిఘ్‌ల మరియు జమాఅత్ సభ్యుల రాకపోకాలు మరియు ఇస్లాం విస్తరణ సేవ కార్యక్రమాలు కొనసాగాయి. నేటికి కొనసాగు తున్నాయి.

రెండవ ఖలీఫా కాలంలో ముకర్రం ముహమ్మద్ ఔస్ కోబాయాషి గారు ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత మూడవ ఖలీఫా గారి కాలంలో అహ్మదియ్య సెంటర్ నాగోయాను కొనుగోలు చేశారు. నాలుగవ ఖలీఫా గారి కాలంలో జపానీ భాషలో ఖుర్ఆన్ కరీం అనువాదం, ప్రచారం మరియు ఐదవ ఖలీఫా కాలంలో మస్జిద్ బైతుల్ అహద్ వంటి నిర్మాణ కార్యక్రమాలు జపాన్ యొక్క అహ్మదియ్య చరిత్రలో ఒక ప్రధాన మైలు రాళ్ళుగా చెప్పుకోవచ్చును.

### ఇండోనేషియాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క భీజం.

1923లో సమాట్రా నుండి నలుగురు యువకులు మౌల్వీ అబూబకర్ అయ్యూబ్ గారు, మౌల్వీ అహ్మద్ నూరొద్దీన్ , మౌల్వీ జైని దహలాన్ గారు, హాజి ముహ్మూద్ సాహెబ్ గారు ధార్మిక విద్యను అభ్యసించడం కోసం సమట్రా నుండి భారత దేశానికి వచ్చారు. దేవుని మహత్యం వారిని కలకత్తా, లక్నో మరియు లాహోర్ తరువాత ఖాదియాన్‌కు చేర్చింది ఆగష్టు 1923లో ఈ నలుగురు నవయువకులు ఖాదియాలన్‌లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి సన్నిధికి చేరుకున్నారు. ఆపై వారు తమ ధార్మిక విద్యాభ్యాసం కోసం తగిన ఏర్పాట్లు చేయమని అభ్యర్థించారు. కావున హుజూర్ (అ) వారి అభ్యర్థనను స్వీకరించి వారి విద్యాభ్యాసంనకు తగిన ఏర్పాట్లు చేశారు. వారు విద్యను అభ్యసించుచున్న తరుణంలోనే వారికి అహ్మదియ్యత్ యొక్క వాస్తవికత మరియు సత్యత అర్థమైపోయింది. కావున వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఖాదియాన్‌లో బైఅత్ చేయునట్టి ఈ ఇండోనేషియన్ యువకులు బైఅత్ చేసిన తరువాత అహ్మదియ్య తేజస్సును వెంటనే వారి దేశంలో ప్రకాశింపజేయుటకు ప్రయత్నించారు. అక్కడే కూర్చొని ఖాదియాన్‌లోనే ఉంటూ వారు తమ బంధువు మిత్రులకు ప్రచార లేఖలు వ్రాయడం ప్రారంభించారు. ఆ విధముగా ఇండోనేషియాలో ప్రచార కార్యక్రమాలకు దారులు తెరుచుకున్నాయి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి 29 నవంబర్ 1924న యూరప్ పర్యటన నుండి తిరిగి వస్తున్న తరుణంలో హుజూర్ రజిను గౌరవప్రదముగా స్వాగతించుటకు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమములో ఇండోనేషియా నుండి వచ్చిన ఈ విద్యార్థులు హుజూర్ రజితో హుజూర్ ! తూర్పు ఆసియా వైపు ఉన్న ఈ దీవుల వైపు కూడ మీరు ప్రత్యేక శ్రద్ధను చూపించండి అని అభ్యర్థించారు. అప్పుడు హుజూర్ రజి గారు ఇన్షా అల్లాహ్ నేను గాని, నా ప్రతినిధి ఎవరైనా ఒకరు తప్పకుండా మీ దేశానికి పర్యటనకు వెళ్ళుతారు అని వాగ్దానం చేశారు. కావున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు హజ్రత్ మౌల్వీ రహ్మత్ అలీ గారిని ఈ పర్యటనకు ఎంపిక చేశారు. వారిని హుజూర్ రజి ఇండోనేషియాకు ఓడ ద్వారా సాగనంపగా, వారు సెప్టెంబర్ 1925న ఆ దేశానికి చేరుకున్నారు. వారు ముందుగా సమాట్రా లో ఆచియా అనే ఒక చిన్న నగరంలో తాపాతూఆన్ లో నివాసం ఏర్పర్చుకున్నారు. అక్కడి సాంప్రదాయం, ఆచరవ్యవహారాలు మరొక విధముగా ఉన్నాయి. వారి భాష కూడ వేరుగా ఉన్నది. అన్యులు. వారికి తెలిసిన వారు ఎవరు లేరు. కాని ఇవన్నియు ప్రారంభకాలపు సమస్యలు, కష్టాలు. అయినా కూడ హజ్రత్ మౌల్వీ సాహెబ్ గారు తమ ధైర్యాన్ని వీడలేదు, సంకల్పంను మార్చుకోలేదు. వారు అక్కడి భాషను నేర్చుకోవడంతో పాటు వారు వ్యక్తిగతంగా ప్రచారం చేయడం కూడ ప్రారంభించారు. ఆ తరువాత ఉలమాలతో వాగ్వివాదనలు చేశారు. చర్చలు జరిపారు. హజ్రత్ మౌల్వీ సాహెబ్ గారికి అల్లాహ్ తాలా తన సహాయ సహకారాలను అందించాడు. కొన్ని నెలలోనే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇండోనేషియాలో మొదటి జమాఅత్ స్థాపితమైనది. 8 మంది బైఅత్ చేశారు. ఆ తరువాత బైఅత్‌ల పరంపర కొనసాగింది. హజ్రత్ మౌల్వీ సాహెబ్ గారు ప్రారంభంలో కష్టాలను ఎదుర్కొన్నారు. ఆచర వ్యవహారాలు భిన్నముగా ఉన్నాయి. అయినా కూడ మౌల్వీ సాహెబ్ వాటిపై ఆధిక్యతను సాధించారు. అక్కడి ఉలమాలు అహ్మదీయులు పుస్తకాలను, వ్యాసాలను చదవకూడదని, వారి ప్రసంగాలను వినకూడదని ప్రచారం చేయడం ప్రారంభించారు. ప్రాంతీయ పరంగా అహ్మదీయుల సంఖ్య పెరుగు చుండగా, అక్కడి ప్రాంతీయ ప్రజలు అహ్మదీయులను వెలివేయడం ప్రారంభించారు. చివరికి వార్త పత్రికల వారు కూడ ఏ వార్తను ప్రచురించుటకు సిద్ధముగా లేరు. ఏ వ్యాసాన్ని ప్రచురించేవారు కారు. వ్యతిరేకత ఎంతగా పెరిగింది అనగా మౌల్వీ గారి ఇంటి ముందు మూడు మూడు వేల మంది సమూహం నిలబడి నినాదాలు చేసేవారు. దుష్టత్వములకు పాల్పడేవారు. మనస్సును గాయపర్చు విధముగా నినాదాలను చేసేవారు, దూషించేవారు.

ఆ తరువాత మరల హాజి మహ్మూద్ గారు స్వయముగా ఇండోనేషియాకు వెళ్ళారు. మౌల్వీలో ఏదో విధముగా బలవంతపెట్టి వారితో వారు అహ్మదియ్యత్‌ను వీడుచున్నట్లుగా వ్రాయించుకున్నారు. ఈ విషయాన్ని బహిరంగముగా ప్రచురించారు. చాలా పెద్ద ఎత్తున అల్లరులు ప్రారంభమైనాయి. ఆ తరువాత మౌల్వీ సాహెబ్ గారికి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురైనది. కాని తరువాత హాజి మహ్మూద్ గారు మరల స్థిరపడ్డారు. ఉలమాల నటకాలనుండి తమను తాము కాపాడుకోసాగారు. అల్లాహ్ తాలా వారిని కాపాడినాడు. తమ పన్నాగం ఫలించలేదని ఉలమాలకు తెలియగానే వారు ఏకాభిప్రాయంతో హజ్రత్ మౌల్వీ రహ్మత్ అలీ గారిని తమ దేశం నుండి వెళ్ళగొట్టుటకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో వారు ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులను కూడ కలిసారు. కాని అక్కడి ప్రభుత్వం మతపరమైన విషయాలలో మేము తలదూర్చము అని వారికి తేల్చి చెప్పారు. ఈ వ్యతిరేకత ఈ విధముగానే కొనసాగుతూ వచ్చింది. డిసంబర్ 1927లో పడాంగ్‌లో అహ్మదీయేతర ముస్లిం ఉలమాలతో చర్చలు జరిపారు. ఆ చర్చలో గొప్ప గొప్ప ఉలమాలు, షేక్‌లు, వార్త పత్రికల సంపాదకులు, ప్రభుత్వ అధికారులు కూడ పాల్గొన్నారు. ఆ చర్చలో అహ్మదియ్య జమాఅత్ ముబల్లిఘ్‌కు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విజయం లభించింది. దైవాకాంక్ష మేరకు ఇలాగే జరుగవలసి ఉన్నది. వ్యతిరేక ఉలమాలు ఓటమిని చవిచూశారు. దాని ఫలితముగా కూడ అహ్మదియ్యత్ యొక్క ప్రచార మార్గాలు తెరుచుకున్నాయి. ఆ సమయంలో ఇండోనేషియాలో డోకో అనే ప్రాంతంలో జమాఅత్ యొక్క మూడవ స్థాపన కూడ జరిగింది.

**(ఖుత్బా జుమా 11 ఫిబ్రవరి 2011)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాల నిరంతర మార్గదర్శకాలు మరియు ఆసక్తి వలన నేడు ఇండోనేషియాలో ఒక పెద్ద మరియు పటిష్టమైన జమాఅత్ ఏర్పడింది. ఇండోనేషియాలో జామిఅ అహ్మదియ్య స్థాపన కూడ చేపట్టడం జరిగింది. ఇండోనేషియాలోని జామిఅ నుండి బయటికి వచ్చిన ముబల్లిఘ్‌లు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి దేశాలలో జమాఅత్ సేవకొరకు అంకితమైపోతున్నారు. ఎం.టి.ఏ లో ప్రసారమయ్యే ఇండోనేషియన్ కార్యక్రమాలు ఆ దేశంలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచారానికి తోడుగా నిలుస్తున్నాయి. అంతేగాకా ఇండోనేషియన్ డెస్క్ ఏర్పాటు చేయడం వలన ఆ డెస్క్ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క లిటరేచర్స్ తయారు చేయుటకు, ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు ఒక శాశ్వత కార్యాచరణ వ్యవస్థగా నిలిచింది.

### సింగాపూర్‌లో ఇస్లాం ప్రచార కార్యక్రమాలు:

ముకర్రం మౌల్వీ గులాం హుస్సేన్ అయాజ్ గారు 6 మే 1935లో ఖాదియాన్ నుండి సింగాపూర్‌కు బయలుదేరినారు. వీరు 15 సంవత్సరాల వరకు సింగాపూర్‌లో మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి

ప్రాంతాలలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచార, ప్రచురణ కార్యక్రమాలను చేపట్టినారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో వీరు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంత కాలం వరకు వీరు జపానీ సైన్యం చేతిలో బంధీగా ఉన్నారు. వారి ప్రచార ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టాయి. 1937లో ముకర్రం హాజి జఫర్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హాజి గారు ఎంతో స్వచ్ఛత స్వభావం గలవారు, అంకిత స్ఫూర్తి గల అహ్మదీయులు.

1947లో సింగాపూర్‌లో 19వేల 137 చదరపు అడుగుల భూమిని కొనుగోలు చేసి ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచార కేంద్రానికి ఒక శాశ్వతమైన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 1983లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ అన్‌హు తమ సింగాపూర్ పర్యటనలో భాగంగా మస్జిద్ త్వాకు శంఖుస్థాపన చేశారు. ఈ మస్జిద్ జమాఅత్ అహ్మదియ్య సింగాపూర్ యొక్క కేంద్రాలయం.

ముకర్రం మౌల్వీ గులాం హుస్సేన్ అయాజ్ గారి ప్రచార కార్యక్రమాల వలన రాత్రింభవళ్ళు వారి చేసిన కృషి వలన కేవలం సింగాపూర్‌లోనే కాకుండా మలాక, జొహర్, బార్నా, మరియు ఇండోనేషియా, మలేషియా వాటి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి దీవులు కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశంతో ప్రకాశించసాగాయి. ఎంతో మంది సత్యాన్వేషకులు అహ్మదియ్యత్ యొక్క ఒడిలోకి చేరుకున్నారు.

### తూర్పు ఆసియాలో అహ్మదియ్యఖలీఫాల పర్యటనలు:

అహ్మదియ్య జమాఅత్ స్థాపన ప్రారంభమైన నాటి నుండే తూర్పు ఆసియా దేశాలలో ఇస్లాం ప్రచార కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగుతూనే ఉన్నాయి. రెండవ ఖలీఫాగారి కాలం నుండి తూర్పు ఆసియాకు నిరంతరం ముబల్లిఘ్‌లను పంపుచూ ఇస్లాంయొక్క వ్యాప్తి కోసం ఒక పటిష్టమైన కార్యాచరణను రూపొందించడం జరిగింది. కాని ఇస్లాం వ్యాప్తికి అంతర్జాతీయ్య స్థాయిలో నాయకత్వ బాధ్యతలను చేపట్టుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాలు తూర్పు ఆసియా దేశాలను స్వయముగా పర్యటించిన తరువాతే ఆ ప్రయత్నాలను శిఖర స్థాయికి చేర్చడం , అవి చారిత్రక పర్యటనలుగా పేర్కొనడం జరిగింది. ఖలీఫాలు తూర్పు ఆసియా దేశాల పర్యటనల పట్టిక ఈ విధముగా ఉన్నది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా:

| | |
|---|---|
| ఆగష్టు 1983లో | (సింగాపూర్) |
| 25 సెప్టెంబర్ నుండి 7 అక్టోబర్ 1983 వరకు | (ఆస్ట్రేలియా) |
| సెప్టెంబర్ 1983లో | (ఫిజి) |
| 4 జులై నుండి 18 జులై 1989 వరకు | (ఆస్ట్రేలియా) |
| 24 జులై నుండి 28 జులై 1989 వరకు | (జపాన్) |
| 19 జూన్ నుండి 11 జులై 2000 వరకు | (ఇండోనేషియా) |

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ :

| | |
|---|---|
| 5ఏప్రిల్ నుండి 10 ఏప్రిల్ 2006 వరకు | (సింగాపూర్) |
| 11 ఏప్రిల్ నుండి 25 ఏప్రిల్ 2006 వరకు | (ఆస్ట్రేలియా) |
| 25 ఏప్రిల్ నుండి 3 మే 2006 వరకు | ( ఫిజి) |
| 4 మే నుండి 7 మే 2006 వరకు | (న్యూజిలాండ్) |
| 8 మే నుండి 14 మే 2006 వరకు | (జపాన్) |
| 21 సెప్టెంబర్ నుండి 30 సెప్టెంబర్ 2013 వరకు | (సింగాపూర్) |
| 01 అక్టోబర్ నుండి 28 అక్టోబర్ 2013 వరకు | (ఆస్ట్రేలియా) |
| 28 అక్టోబర్ నుండి 6 నవంబర్ 2013 వరకు | (న్యూజిలాండ్) |
| 6 నవంబర్ నుండి 13 నవంబర్ 2013 వరకు | (జపాన్) |
| 16 నవంబర్ నుండి 24 నవంబర్ 2015 వరకు | (జపాన్) |

అహ్మదియ్య ఖిలాఫత్ నాయకత్వంలో ఇస్లాం ప్రచార వ్యవస్థ యొక్క పటిష్ట స్థాపన.

ఇస్లాం అహ్మదియ్య సందేశాన్ని విశ్వవ్యాప్తముగా చేరవేయడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాల పర్యవేక్షణలో, మార్గదర్శకాలను అనుసరించి తూర్పు ఆసియాలోని అనేక దేశాలలో ఎంతో పటిష్టమైన ఇస్లాం ప్రచార వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. తూర్పు ఆసియాకు చెందిన ప్రముఖ భాషలైన చైనీస్, జపానీస్, ఇండోనేషియన్ మరియు వేత్నామితో పాటు అనేక ఇతర భాషలలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదంను ప్రచురించడం జరిగింది.

తూర్పు ఆసియా దేశాలలో జీవనం సాగించే వేలాది మంది అహ్మదియ్య ముసల్మానులు వర్తమాన ఖలీఫాలకు గొప్ప సహాయకులుగా నిలుస్తూ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని నలువైపుకు చేరవేయు కార్యక్రమంలో లీనమైపోయారు. జమాఅత్ వ్యవస్థతోనే గాకుండా ఈ దేశాలలో ఉపశాఖల వ్యవస్థలు, షోషల్ మీడియా బృందాలు, అనేక భాషలకు చెందిన వెబ్‌సైట్‌లు, ఎంటిఏ ద్వారా కూడ ఇస్లాం అహ్మదియ్య సందేశాన్ని చేరవేస్తున్నారు.

చైనీస్ డెస్క్, ఇండోనేషియన్ డెస్క్, జపానీ డెస్క్‌లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను అనువాదిస్తూ, వర్తమాన ఖలీఫాల జుమా ప్రసంగాలను , ప్రసంగాలను మరియు నేటి కాలపు ఆవశ్యకతలకు అనుగుణముగా లిటరేచర్‌లను ఆయా భాషలలో తయారు చేయు కార్యక్రమములో నిమగ్నమై ఉన్నారు.

కేంద్రీయ ముబల్లిఘ్‌లే గాకుండా జామిఅ అహ్మదియ్య ఇండోనేషియా నుండి బయటికి వచ్చిన ముబల్లిఘ్‌లు కూడ తూర్పు ఆసియా దేశాలలో, దీవులలో రాత్రింభవళ్ళు ఇస్లాం ప్రచార కార్యక్రమాలను చేపట్టు చున్నారు. తూర్పు ఆసియాకు దక్కిన మరొక అదృష్టమేమనగా, ఈ భూభాగంలో ఎంతో మంది గొప్ప గొప్ప స్వచ్ఛతా మూర్తులు, జీవిత సమర్పితులు జన్మించారు. నేటికి జన్మిస్తూనే ఉన్నారు. వీరందరు తమ జీవితాలను అల్లాహ్ మార్గంలో అర్పిస్తూ ఇస్లాంకు సేవ చేస్తామనే తమ వాగ్దానాన్ని నెరవేర్చుటకు కృషి చేస్తున్నారు.

తూర్పు ఆసియాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క వ్యాప్తి క్రమంలో ఈ క్రింది ఘటనలు కూడ చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తూర్పు ఆసియా జాతులలో మరియు ఆసియా దేశాలలో ఇస్లాం వ్యాప్తిలో విజయం చేకూర్చడం కోసం దుఆ చేయమని అభ్యర్థిస్తూ ఎంతో సంక్షిప్తముగా కొన్ని ముఖ్యాంశాలను మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

### ఈశాన్య ఆసియాలో నిర్మించబడిన మొట్ట మొదటి మస్జిద్:

మస్జిద్ బైతుల్ అహద్ జపాన్‌కు లభించిన పురస్కారమేమనగా, ఇది ఈశాన్య ఆసియా ఖండపు దేశాలలోనే నిర్మించబడినటు వంటి మొట్ట మొదటి అహ్మదియ్య జమాఅత్ మస్జిద్. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ మస్జిద్‌ను ప్రారంభిస్తున్న సందర్భమును పురస్కరించుకొని చేసిన జుమా ప్రసంగంలోని కొంత భాగం మీ ముందు ప్రవేశపెట్టుచున్నాము.

" ఈ మస్జిద్ కేవలం జపాన్‌కే గాకుండా ఈశాన్య ఆసియా దేశాలైన చైనా, కోరియా, హాంగ్‌కాంగ్, తైవాన్ వంటి దేశాలన్నింటిలో కూడ మొట్టమొదటి జమాఅత్ మస్జిద్. మిగిలిన దేశాలలో కూడ మస్జిద్‌ల నిర్మాణం కోసం మార్గం తెరుచుకొనుటకు అల్లాహ్ తాలా ఈ మస్జిద్‌కు భాగ్యము కల్పించుగాకా! ఆయా దేశాలలో కూడ జమాఅత్ అభివృద్ధిచెందు గాకా!, మస్జిద్‌ల నిర్మాణం కూడ చేపట్టు భాగ్యం లభించుగాకా!. "

**(జుమా ప్రసంగం, 20 నవంబర్ 2015, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11 డిసంబర్ 2015, పుట 8)**

### ఆస్ట్రేలియా ఖండంలో మొట్ట మొదటి మస్జిద్‌కు శంఖుస్థాపన:

ఆస్ట్రేలియాలోని సిడ్ని నగరంలో మస్జిద్ బైతుల్ హుదా యొక్క శంఖుస్థాపన ఆ ప్రాంతంలోనే ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచార అభివృద్ధికి అసాధారణమైన ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ మస్జిద్‌కు శంఖుస్థాపన చేయడానికి ముందు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

"ఇక కొన్ని రోజులలోనే నేను ఇన్షా అల్లాహ్ తూర్పు ఆసియా పర్యటన కోసం పాకిస్తాన్ నుండి బయలుదేరబోతున్నాను. ఈ పర్యటనలో ఆస్ట్రేలియా ఖండంలోనే మొట్ట మొదటి అహ్మదియ్య మస్జిద్‌కు శంఖుస్థాపన

చేయు బాధ్యతను పూర్తి చేయవలసి ఉన్నది. మస్జిద్‌కు శంఖుస్థాపన చేయబడును, అదే విధముగా మిషన్ హౌజ్‌కు కూడ శంఖుస్థాపన చేయబడును. అనగా ఆ మస్జిద్‌కు ప్రక్కనే ఒక మంచి మిషన్ హౌజ్‌ను కూడ నిర్మించబడును. అక్కడ ముబల్లిఘ్ సాహెబ్ తమ అన్ని రకాల బాధ్యతలను నెరవేర్చుతారు. అందువలన జమాఅత్ అహ్మదియ్య చరిత్రలో చాలా ప్రాధాన్యతను సంతరించుకోబోతున్న మస్జిద్ ఇది. ఒక నూతన ఖండంలో మనకు ఆ శంఖుస్థాపన చేయు భాగ్యము లభిస్తుంది. ఇంతకు ముందు ఆస్ట్రేలియా ఖండం ఖాళీగా ఉన్నది. ప్రపంచంలోని ప్రతి ఖండానికి అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఇస్లాం సందేశాన్ని చేరవేయుదుము అని జమాఅత్ చెప్పుకుంటు వస్తుంది. కాని ఆస్ట్రేలియా ఖండంలో ఒకవేళ సందేశం చేరినచో అది కూడ దైవికముగా వ్యక్తిగతమైన ప్రయత్నం ద్వార చేరుకున్నది. ఇందుకోసం జమాఅత్ వైపు నుండి ఎలాంటి మిషన్ హౌజ్‌ను గాని, ఎలాంటి మస్జిద్‌ను గాని నిర్మించలేదు. " **(జుమా ప్రసంగం 2 సెప్టెంబర్ 1983, ప్రచురణ అల్ ఫజల్ దిన పత్రిక 18 డిసంబర్ 2006, పుట 37)**

**ఆస్ట్రేలియాలో ఆధ్యాత్మిక అన్వేషణ యొక్క మొదటి రోజు:**

నిజానికి ఆస్ట్రేలియాలో హజ్రత్‌మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన కాలంలోనే అహ్మదియ్యత్ సందేశం చేరినప్పటికి సిడ్నీలో మస్జిద్ బైతుల్ హుదా నిర్మాణ ప్రాంతమైన భూభాగం కొరకు అది చారిత్రాత్మక రోజు. ఇందుకోసమే ఆస్ట్రేలియా యొక్క గత చరిత్ర పుటల దృష్ట్యా ఈ రోజుకు ఉన్నటు వంటి ప్రాధాన్యత ఏమిటో ఇప్పుడు నేను మీకు తెల్పుతాను. నా దృష్టిలో ఈ రోజు ఆస్ట్రేలియాకు ఆధ్యాత్మిక మరియు ధార్మిక అన్వేషణతో కూడిన మొదటి రోజుగా చెప్పుకోవచ్చును. ఈ రోజు మేము మీకు ధార్మిక మరియు ఆధ్యాత్మిక పరమైన ఉన్నత విలువలను నేర్పించడం కోసం మరొకసారి అన్వేషణను ప్రారంభించాము. కావున ఈ రోజుకు ఆ రోజుతో ఒక అవినాభావ అనుబంధం గలదకు. ఆ రోజున కెప్టెన్ జేమ్స్ కుక్ ఆస్ట్రేలియాను మరల నూతన ఒరవడిలో కనుగోన్నాడు. "

(అల్ ఫజల్ దిన పత్రిక 18 డిసంబర్ 2006, పుట 34)

**తూర్పు ఆసీయా దేశమైన జపాన్ నుండి తహ్‌రీకే జదీద్ యొక్క 80 వ సంవత్సరపు ప్రారంభ ప్రకటన:**

తూర్పు ఆసియా భూభాగానికి లభించిన మరొక ఘనత ఏమిటనగా తహ్‌రీకే జదీద్ యొక్క 80 సంవత్సరపు ప్రారంభమును గూర్చి ప్రకటన చేయడమైనది. ఈ భూభాగం యొక్క ప్రధాన దేశమైన జపాన్ నుండి ప్రకటన వెలువడింది. దివి 8 నవంబర్ 2013న నాగోయాలో జుమా ప్రసంగాన్ని వినిపిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యద హుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారు తహ్‌రీకే జదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటన చేశారు. జుమా యొక్క ఆ శుభప్రదమైన రోజుకు ఉన్న టు వంటి మరొక ప్రత్యేకత ఏమిటనగా జుమా ప్రసంగం ద్వారా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారు జపాన్ లో అహ్మదియ్య జమాఅత్ యొక్క ప్రప్రథమ మస్జిద్ నిర్మాణంను గూర్చి ప్రకటన చేశారు. హుజూర్ అన్వర్ గారు మస్జిద్‌కోసం త్యాగం చేసిన ఆర్థిక త్యాగాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా అన్నారు.

" నేను ముందుగా తెల్పినట్లుగా ఒక క్రొత్త కేంద్రం కొనుగోలు కోసం మీకు శ్రద్ధను కల్పించిన వెంటనే జపాన్ జమాఅత్ వారు ఆర్థిక త్యాగానికి నడుం భిగించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ ప్రాంతాన్ని కొనుగోలు చేశారు. చిన్నపాటి జమాఅత్. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా పెద్ద త్యాగం చేశారు. ఈ కోణంలో చూసినచో చాలా పెద్ద మొత్తంలో నగదును చెల్లించారు. పిల్లలు కూడ తమ జేబు ఖర్చులను చెల్లించారు. మహిళలు తమ ఆభరణాలను చెల్లించారు. కొందరు పాకిస్థాన్‌లో ఉన్నటు వంటి తమ ఇళ్ళను విక్రయించి లేదా మరికొన్ని ఆస్తులను విక్రయించి నగదును చెల్లించారు. కొందరు తమ ప్రియమైన ఆభరణాలను, తమ పూర్వీకుల నుండి వారసత్వంగా లభించిన ఆభరణాలను విక్రయించి ఆ నగదును మస్జిద్ కొరకు చెల్లించారు. మొత్తానికి ఆర్థిక త్యాగాలలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఒకరికంటే మరొకరు ముందుకు వచ్చి తమ వంతుగా త్యాగాలు చేయుటకు పోటి పడ్డారు. చెల్లించారు. అల్లాహ్ తాలా ఈ ఆర్థిక త్యాగాలన్నింటిని స్వీకరించుగాకా!. మీ జమాఅత్ సభ్యుల నగదులో మరియు సంతానంలో అసంఖ్యాకమైన శుభములను, రెట్టింపును అనుగ్రహించుగాకా!"

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 29 నవంబర్ 2013 పుట 8)

**ఇండోనేషియన్ అహ్మదియ్యుల వలే స్వచ్ఛత మరియు ప్రేమను అనుసరించాలని హితోపదేశం.**

తూర్పు ఆసియాలో ఉన్నటు వంటి దీవుల సమూహాన్ని గతంలో తూర్పు హిందు దీవులని పిలిచేవారు. కాని నేడు ఇండోనేషియన్ గా పిలుస్తు న్నారు. ఈ దేశం ప్రపంచ ముస్లిం దేశాలలోనే అత్యంత పెద్ద దేశం. ఒక విధముగా చూసినచో ఇండోనేషియా అతి పురాతన దేశంలోని మొదటి దేశంగా చెప్పుకోవచ్చును. ఇస్లాం యొక్క పునరుద్ధరణ కాలంలో భారత ఉప ఖండం పాకిస్తాన్ మరియు భారతదేశంల నుండి బయటి దేశాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశాన్ని ఇండోనేషియా దేశ ముస్లింలు స్వీకరించినంత గొప్పగా మరే ముస్లిం దేశ ప్రజలు స్వీకరించలేదు. ఇండోనేషియన్ అహ్మది ముసల్మానులలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత చాలా పవిత్రమైన మార్పులు చోటు చేసుకున్నాయి. వారికి ప్రత్యేకమైన అభినందనలు తెల్పుచూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు తమ ఇండోనేషియన్ పర్యటనను గూర్చి ఇలా తెలిపారు:

"నేను ఇండోనేషియా జమాఅత్ సభ్యులలో చూసిన స్వచ్ఛత, ప్రేమాభిమానాలను ప్రపంచపు మరే జమాఅత్‌లో అట్టి స్వచ్ఛత, ప్రేమాభిమానాలను చూడలేదు. బయటి నుండి వచ్చిన ప్రజలు కూడ ఇండోనేషియన్ జమాఅత్ సభ్యులు ఏ విధముగా స్వచ్ఛతలో అందరి కంటే ఎక్కువగా ఎదిగిపోయారో, వారి కన్నుల ద్వారా ఏ విధముగా కన్నీరు కారుతుందో తమ కన్నుల ద్వారా ఆ దృశ్యాలను చూశారు. చిన్నలు, పెద్దలు అందరి కన్నుల నుండి కన్నీరు కారుతుంది. బయటి నుండి వచ్చిన వారు కూడ ఈ సందేశాన్ని గుర్తించుకోండి. మీరు మీ దేశాలకు తిరిగి వెళ్ళిన తరువాత ఇండోనేషియా సభ్యుల వలే స్వచ్ఛత మరియు ప్రేమానురాగాలను తమలో పుట్టించుకోవాలని, వారి వలే పరివర్తనం చెందాలని తెలియజేయండి. " (ఇండోనేషియన్ నివేధిక, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 21 జులై 2000, పుట 2)

శతాబ్దాపు ముగింపుకు ముందే తూర్పు ఆసియాదేశమైన ఇండోనేషియా ఒక పెద్ద అహ్మదియ్య ముస్లిం దేశంగా మారుతుంది. (ఇన్షా అల్లాహ్)

తూర్పు ఆసియాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సందేశం విశ్వత స్థాయిలో అభివృద్ధి చెందిన విషయాన్ని ఇండోనేషియా పర్యటన తెల్పుచూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు ఇలా ప్రసంగించారు. " జమాఅత్ ఇండోనేషియా చాలా కాలం సహనంను వహిస్తూ దుఆలలో నిమగ్నం కావడం వలన నేడు వర్తమాన ఖలీఫా మీ మధ్యలో ఉన్నాడు. హుజూర్ ఇలా తెలిపారు. నూతన శతాబ్దము ముగింపుకు ముందే ఇండోనేషియా అన్ని ముస్లిం దేశాలలో కన్న పెద్ద అహ్మదియ్య ముస్లిం దేశంగా మారుతుంది. ఇన్షా అల్లాహ్."

(ఇండోనేషియన్ నివేధిక, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 7 జులై 2000, పుట 2)

**చైనా ప్రజల కోసం దుఆల విన్నపం:**

ఇస్లామాబాద్‌లోని మస్జిద్ ముబారక్ (యు.కే) ప్రారంభోత్సవం తరువాత వచ్చిన జుమా రోజున సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారు చైనా ప్రజలకు ఇస్లాం అహ్మదియ్య సందేశం అందించుటకు దుఆలు చేయాలని ప్రకటిస్తూ ఇలా తెలిపారు:

" ఈ మస్జిద్‌కు ముకర్రం ఉస్మాన్ చీని గారు పునాది వేశారు. అందువలన అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చైనా ప్రజల భాగం కూడ

ఈ మస్జిద్‌లో ఉన్నది. కావున అల్లాహ్ తాలా చైనాలో కూడ ఇస్లాంను త్వర త్వరగా వ్యాప్తి చెందుటకు అనుగ్రహించాలని మనం దుఆలు చేయాలి. ముకర్రం ఉస్మాన్ చీని గారికి చైనాలో అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం ఏ విధముగా వ్యాపిస్తుంది అని బాగా ఆలోచించేవారు, చాలా ఆకాంక్షను వెల్లడించేవారు. మనం వారి స్థాయి అంతస్థుల కోసం దుఆ చేస్తున్నప్పుడు చైనాలో మరియు ప్రపంచపు అన్ని దేశాలలో కూడ అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాంను వ్యాపింప జేయాలని దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!"

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 10, జూన్2019, పుట 9)

**తూర్పు ఆసియాలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచార కేంద్రముగా జపాన్‌ను తీర్చిదిద్దాలనే ఆకాంక్ష:**

జపాన్ ప్రజలకు ఇస్లాం అహ్మదియ్యత్ పట్ల పూర్తి అవగాహనను కల్పించాలనే ఆకాంక్షను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారు వ్యక్తపరిచారు. ఆ ఆకాంక్షను పూర్తిచేయడం కోసం జపాన్ భూభాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాల అసాధారణ దుఆలకు, ఆసక్తికి కేంద్ర బింధువుగా మారిపోయింది. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు గారు జపాన్‌లో అహ్మదియ్యత్ ప్రచార కార్యక్రమాలకు తూర్పు ఆసియాలోనే అహ్మదియ్యత్ ప్రచార కార్యక్రమాలుగా నిర్ధారిస్తూ ఇలా తెలిపారు:

" జపాన్ ఎంత గొప్ప దేశం. ఒకవేళ మనం అక్కడ మిషన్ హౌజ్‌ను ఏర్పాటు చేసినచో దేవుడు ఇందుకు అనుగ్రహించుగాకా! అక్కడ మన జమాఅత్ స్థాపితమైనచో అహ్మదియ్యత్ యొక్క పిలుపు తూర్పు ఆసియా మొత్తం మారుమ్రోగుతుంది. "

(ఖుత్బా జుమా 19 నవంబర్ 1954)

తూర్పు ఆసియా దేశాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాల నీడలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క ప్రచార కార్యక్రమాలను సంక్షిప్తముగా మీ ముందు ప్రవేశపెట్టాము. ఉదాహరణగా కొన్ని దేశాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆయా దేశాలే గాకుండా నేడు మలేషియాలో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క విశృత ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి మరియు స్థిరమైన కేంద్రాల స్థాపన కూడ జరిగింది. ఫిలపైన్ దీవులలో కూడ ఒక స్వచ్ఛమైన జమాఅత్ ఖిలాఫత్‌తో అనుబంధముగా ఉన్నది. థాయిలాండ్, కంబోడియా, విత్నామ్‌లో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ మొక్కను నాటడం జరిగింది. కొరియాలోకూడ జమాఅత్ స్థాపించబడింది. హిందు మహాసముద్రం మరియు కాహిల్ సముద్రంలోని సుదూర ప్రాంత దీవులలో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క తేజస్సుతో ప్రకాశించసాగాయి. మరియు ఖలీఫాల నాయకత్వంలో మరియు మార్గదర్శకంలో ఇస్లాం అహ్మదియయ్యత్ ప్రచార కార్యక్రమాలు రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్నాయి.

తూర్పు ఆసియలో కూడ ఇస్లాం అహ్మదియ్యత్ అభివృద్ధి చెందుతుంది. సూర్యుని కిరణాల ద్వారా ప్రపంచంలోనే అందరి కంటే ముందుగా వెలుతురును పొందుతున్నట్లుగా ఈ భూభాగం కూడ ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క తేజస్సుతో ప్రకాశించును అని అల్లాహ్ తాలా వాగ్దానం గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" వ ఊహియ ఇలా రబ్బి వ వఅదని ఇన్నహు యన్సురని హత్తా యబ్‌లుఘ అమరి మషారిఖల్ అర్‌జి వ మఘారిబిహా తతమవ్వజ బీ హురిల్ హఖ్ఖి హత్తా యుజిబున్నాస హబాబు ఘవారిబిహా "

అనువాదం: అల్లాహ్ తాలా నాపై దైవవాణిని అవతరించాడు. నాతో వాగ్దానం చేశాడు. అతడు నాకు సహాయం చేయును. ఎంతగా అనగా నా సందేశం ప్రపంచపు తూర్పు పడమరల వరకు చేరును. సత్యపు సముద్రములు కెరటాల వలే ఎగిసిపడును. వాటి ఉన్నతమైన అలలు పిరికి పందలను ఆశ్చర్యపర్చును.

(హుజ్జతున్నూర్, రూహానీ ఖజాయిన్ సంపుటి 16, పుట 408)

సమాప్తం.

అనువాదం: హజ్రత్ అబూ జర్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలా ఇలా ఆదేశించాడు: ఓ నా దాసులారా! మిమ్ములను మీరే బాధించుకోవడాన్ని నేను నిషేదించాను. నేను దారి చూపనంత వరకు మీరందరు తప్పుడు మార్గంలో నడుచువారే. కావున మీరు సన్మార్గం కొరకు నన్ను యాచించండి, నేను మీకు సన్మార్గమును చూపెదను. ఓ నా దాసులారా! నేను ధనధాన్యములను అనుగ్రహించనంత వరకు మీరందరు అలమటిస్తారు. కావున మీరు ధనధాన్యములు కావాలని నన్నే యాచించండి, నేను మీకు తప్పకుండా ధనధాన్యములను అనుగ్రహించెదను. ఓ నా దాసులారా! నేను మీకు వస్త్రములు అందించనంత వరకు మీరందరు నగ్నముగానే ఉంటారు. కావున మీరు వస్త్రముల కొరకు కూడ నన్నే యాచించండి, నేను వస్త్రములను ప్రసాదించెదను. ఓ నా దాసులారా! మీరు రాత్రింభవళ్ళు తప్పులు చేసిన కూడ నేను వాటిని క్షమిస్తాను. కావున మీరు నా నుండి క్షమాపణలు కోరుకోండి. నేను మిమ్ములను క్షమించెదను. ఓ నా దాసులారా! మీరు నాకు ఎద్దైన నష్టాన్ని చేకూర్చలని నిశ్చయించుకున్నను మీరు నాకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేరు. మీరు నాకు ఏదైన లాభమును చేకూర్చాలని భావించినను మీరు నాకు ఎలాంటి లాభమును చేకూర్చలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వీకులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు అత్యున్నత స్థాయి ధార్మికులుగా, నిష్టాపరులుగా మారినను, లేక మీ అందరిలో అత్యున్నత ధార్మికత గల వ్యక్తి స్థాయికి చేరుకున్నను నా అధికారంను ఒక్క అణువు అంత కూడ పెంచలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వీకులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు దుష్టులుగా, దుర్మార్గులుగా మారిపోయినను నా అధికారంను ఒక్క అణువు అంత కూడ తగ్గించలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వీకులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు ఒక మైదానంలో ఏకమై, మీ మీ అవసరాలను గూర్చి నన్ను యాచించినను నేను మీలో ప్రతి ఒక్కరి అవసరాలన్నింటిని తీర్చివేయుదును. అయినా కూడ సముద్రములో సూదిని ముంచి బయటికి తీసినచో సముద్రముపు నీటిలో వచ్చినంత తగ్గుదల కూడ నా ఖజానలో రాదు. ఓ నా దాసులారా! ఇవి మీ కర్మలు. వీటిని నేను లెక్కించెదను. ఆ కర్మల ప్రతిఫలములను నేను తప్పకుండా మీకు ఇస్తాను. కావున ఎవరి ప్రతిఫలములు ఉత్తమముగా వెలువడునో వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలియజే యవలెను. ఒకవేళ ఎవరైన ఇందుకు భిన్నముగా పొందినచో అనగా అపజయమును చూసెదరో వారు తమను తామే నిందించుకోండి. ఎందుకనగా ఇది వారి చెడు కర్మల ఫలితమే.

(ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిల్లతి బాబ్ తహ్‌రీమి జ్జుల్మి, ఆధారం: హదీఖతుస్సా లిహీన్, హదీస్ సంఖ్య 12).

---

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: "నా దాసుడు నన్ను తిరస్కరిస్తున్నాడు, వాస్తవానికి అతడు అలా చేయకూడదు. అతడు నన్ను దూషిస్తుంటాడు, నిజానికి అలా దూషించే హక్కు అతనికి లేదు. దైవాన్ని తిరస్కరించడం అనగా, అల్లాహ్ తాలా ఏ విధముగానైతే ఇప్పుడు మమ్ములను సృష్టించినాడో ఆ విధముగా మరల సృష్టించడు అని భావించడం. దూషించడమనగా, దేవుడు ఒకరిని తన కుమారుడిగా దత్తత తీసుకున్నాడు అని నమ్మడం. వాస్తవానికి నేను స్వయంభువును. అనగా ఎవరి అవసరం లేనివాడను. నాకు ఎలాంటి కుమారుడు లేడు, నేను పుట్టించబడ లేదు. అనగా నేను ఒకరికి కుమారుడను కాను. నాకు సమానులుగా మరెవ్వరు లేరు" అని అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

(మస్నద్ అహ్మద్, హదీఖతుస్సాలిహీన్, హదీస్ సంఖ్య 11).

## యూరప్ ఖండంలో అహ్మదియ్య జమఅత్ అభివృద్ధి

(జావేద్ ఇక్బాల్ నాసిర్, జర్మనీ ముబల్లిఘ్)

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ తీసుకువచ్చిన సందేశాన్ని వారి ఆదేశము ప్రకారం, వారి తర్వాత వారి ఖలీఫాలు, ప్రతినిధులు ప్రజలకు అందిస్తున్నారు, అందిస్తూనే ఉంటారు ఇన్షాఅల్లాహ్!. ఈ రెండవ శక్తి యూరప్ ఖండములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ సందేశాన్ని చేరవేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ, ఇందుకై అన్ని మార్గాలను అనుసరిస్తున్నది. ఒక చోట ముబల్లిగ్‌ను పంపిండం జరిగితే, మరో చోట మస్జిద్‌ల నిర్మాణము ప్రారంభమైంది. మరి కొన్ని చోట్ల మిషన్ హౌజ్‌ల నార్మణానికై ఫ్లాట్లను కొనడముతో పాటు ఇంకొన్ని చోట్ల నిర్మించి ఉన్న ఇండ్లను కొనడం కూడా జరిగింది. నిజమైన సందేశాన్ని చేరవేసేందుకై పర్యటనలు చెయ్యడంతో పాటు, అహ్మదీ సభ్యుల విద్య, శిక్షణకై ప్రశ్నోత్తరాల సమావేషాలు నిర్వహించడము జరిగింది. ఆధ్యాత్మికత అభివృద్ధి కోసం జల్సా సాలానా (వార్షిక మహాసభ)లు ప్రారంభించడము, శారీరక ధృఢత్వం కోసం ఇజ్తిమాలు నిర్వాహణ జరుగుతున్నది. ఇస్లాం ప్రచారము, వ్యాప్తికై ఒక చోట ఫ్లాయిర్స్ పంచాలనే ఆజ్ఞ అందితే, మరో దేశంలో ఎక్కువ మొత్తంలో లిట్రేచర్‌లు ప్రచురించాలనే సలహాలు ఇవ్వడమైంది. ఒక వైపు ఈ దేశాల్లో వీరి, స్థానిక భాషలో ఖురాన్ అనువాదము చెయ్యడం కోసం భాషా పండితుల సహాయం తీసుకోవడంతో పాటు, మరో వైపు ముబల్లిగీన్‌లు యూరోపియన్ దేశాల భాషలు నేర్చుకోవాలని ఆదేశాంచడమైంది. వీరి (అ.స) నాల్గవ ఖలీఫా (రహ్మ) ద్వారా అల్లాహ్ తాలా యొక్క మహోన్నత వరమైన ముస్లిం టెలివిజన్‌ను ప్రారంభించడాన్ని ప్రపంచం చూసింది. మరియు దాని ఛానల్స్ వారి (అ.స) అయిదవ ఖలీఫా చేతుల మీదుగా మొదలు అవడాన్ని యూరప్ మొత్తం చూసింది. ఇదే విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ ఇలా తెల్పినారు;-

"ఎమ్.టీ.ఏ ద్వారా నిజమైన ఇస్లాం సందేశాము ప్రపంచ దేశాలన్నింటికి చేరుతున్నది. ప్రారంభంలో ఒకే ఛానల్, ఒక్క భాషలోనే ఉండేది. ప్రపంచంలో ఇప్పుడు ఎమ్.టీ.ఏ మొక్క ఎనమిది వేర్వేరు ఛానల్స్ నడుస్తున్నాయి. అనేక దేశాల్లో ఎమ్.టీ.ఏ స్టూడియోలు ఏర్పాటై, ఎమ్.టి.ఏ కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నాయి. నేడు ఒక్క చోటనే కాదు, ఆఫ్రికా, నార్థ్ అమెరికా, యూరప్ వంటి అనేక చోట్ల స్టూడియోలు ఏర్పాడ్డాయి. కానీ మనం, మన సాధనాలను చూసుకుంటే ఇది అసాధ్యము. మరియు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా నిజమైన ఇస్లాం సందేశము ప్రపంచమంతా అందుతున్నది."

**(ఖుత్బా జుమఅ, 28-5-2021, ప్రచురణ; అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్, 18 జూన్ 2021, పేజీ: 8-9)**

యూరప్ నుండే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (అయ్య)తో వర్చువల్ సమావేషాల నిర్వాహణ కూడా జరుగుతున్నది. హుజూర్ గారు ఇలా తెల్పినారు:- "కోవిడ్ వ్యాధి వల్ల ఆన్‌లైన్‌లో సందర్శణ లేదా వర్చువల్‌గా కలుసుకోవడం ద్వారా అల్లాహ్ తాలా ఖిలాఫత్‌తో సంబంధాన్ని ఏర్పర్చుకొనేందుకై ఒక కొత్త మార్గాన్ని కూడా చూపించాడు. వీటితోనూ సమావేషాలు జరుగుతున్నాయి. వర్తమాన ఖలీఫాతో, ప్రజలు నేరుగా మార్గదర్శనం పొందుతున్నారు. నేను లండన్ నుండే ఒక సారి ఆఫ్రికా మొక్క దేశంతో, మరోసారి ఇండోనేషియాతో, ఒక సారి ఆస్ట్రేలియాతో, ఇంకోసారి అమెరికాతో కలుసుకొంటుటాను. ఇవన్నీ దైవ సహాయనిదర్శణ దృశ్యాలే!. అల్లాహ్ తాలా మనకు ఖిలాఫత్ వరాన్ని అందించి తన అనుగ్రహ చిహ్నాలను చూపిస్తున్నాడని మనం దాని హక్కును ఎల్లప్పుడూ నెరవేర్చే వారము కావాలని ఎన్నడూ మర్చిపోకూడదు."

**(ఖుత్బా జుమఅ, 28-5-2021, ప్రచురణ; అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్, 18 జూన్ 2021, పేజీ: 9)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబెఅ (నాల్గవ ఖలీఫా) ద్వారా అహ్మదియ్య జమాత్ జర్మనీకి వంద మస్జిద్‌లు నిర్మించాలనే టార్గెట్ ఇవ్వబడింది, కానీ దాని పరిపూర్తి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ గారి కాలములో ఇన్షాల్లాహ్ పూర్తికావచ్చు. వీరి కాలంలోనే యూరప్‌లో కబడ్డీ మ్యాచ్‌లు ఆడటం, చూడడము జరిగింది. వీరి కాలంలోనే క్రికెట్ ఆటగాళ్ళు వారి ఇష్టాన్ని పూర్తి చేసుకొన్నారు. ఈ ఖిలాఫత్ కాలంలోనే యూరప్‌లో సలహాల సమితి ప్రారంభమైంది. ఖిలాఫత్ నీడలోనే యూరప్‌లో అసాలీమ్ తీసుకునే వారికి శరణు లభించింది. అసాధ్యమనుకున్న విషయాలు దీనితోనే సాధ్యమవడాన్ని యూరప్ కళ్ళారా చూసింది. దీని ద్వారానే పలు దేశాల డెస్క్‌ల ఏర్పాటు జరిగింది. యూరప్‌లోని ప్రాంతీయ భాషల్లో ఖురాన్ కరీమ్ అనువాదము వీరి ద్వారానే జరిగింది. యూరప్ ఖండము అనేక దుఆల స్వీకరణకు నిదర్శణంగా నిలిచింది. యూరప్‌లో లేదా ప్రపంచంలో మరే దేశంలోనైనా ఒక వేళ ఏదైనా అన్యాయము జరిగితే వారి (అ.స) ఖలీఫాలు, తమ ఉపన్యాసాలు, ఖుత్బాల ద్వారా దానిని ప్రస్తావిస్తూ నిష్పక్షపాతంగా దానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. బోసినియాలో జరిగిన దౌర్జన్యమే అందుకు నిదర్శణము.

మూడవ ప్రపంచ యుద్ధ అవకాశాలు కన్పిస్తున్న ఈ తరుణంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ యూరప్‌కు చెందిన కొన్ని దేశాల పార్లమెంట్లకు వెళ్ళి ఉపన్యాసించి, దాని వల్ల కల్గే నష్టాల నుండి ప్రపంచాన్ని హెచ్చరించారు. అందులో భాగంగా బ్రిటన్ పార్లిమెంట్ హౌజ్ ఆఫ్ కమిన్స్‌లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్‌గారు 22 అక్టోబరు 2008యొక్క ఉపన్యాసంలో ఇలా తెల్పినారు;-

"గత శతాబ్దములో రెండు ప్రపంచ యుద్ధాలు జరిగినాయి. వాటికి కారణాలు ఏమైనప్పటికీ, లోతుగా పరిశీలిస్తే మొదటి సారి నిష్పక్షపాతంగా వ్యవహరించలేదనే విషయము మనకు చాలా స్పష్టంగా కన్పిస్తుంది. పైకి ఆరిపోనట్టు కన్పించిన అగ్ని, బధబాగ్నిగా మారి తుదకు ప్రపంచాన్నంతటిని రెండవ సారి ఆవహించింది. నేడు కూడా ఆందోళనలు పెరిగిపోతున్నాయి. శాంతి స్థాపనకై చేస్తున్న యుద్ధాలు, తీసుకుంటున్న చర్యలు మూడో ప్రపంచ యుద్ధం రావడానికి ఊతమిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నేటి ఆర్థిక, సామాజిక అంశాలు మరింత క్షీణిస్తున్నాయి. ప్రపంచ శాంతి స్థాపనకై పవిత్ర ఖుర్ఆన్ కరీమ్ కొన్ని ఉన్నత ప్రమాణాలను మనకు ఆందించింది. అసూయ వల్ల శత్రుత్వము పెరుగుతుంది అనడంలో సందేహం లేదు. ఈ అసూయ ఒక్కోసారి స్వీయ గొప్ప అనే భావనతో ఏర్పడుతుంది. మరోసారి ఇతరుల సహజ వనరులను ఆక్రమించుకోవడంతోనూ బయటపడుతుంది. ఇంకోసారి తమ ఆధిక్యతను ఇతరులపై రుద్దాలనుకునే రూపంలోనూ కన్పిస్తుంది. ఈ అత్యాశ, అసూయో తుదకు దౌర్జన్యానికి దారితీస్తుంది. తమ స్వార్ధ ప్రయోజనాలను పొందేందుకై ప్రజల హక్కులను హరించే నియంతల ద్వారా ఇలా జరుగవచ్చు లేదా దౌర్జన్యానికి పాల్పడే సైన్యం ద్వారా కూడా జరుగవచ్చు. బాధితుల రోదనల వలన బయటి ప్రపంచం సహాయము చెయ్యడానికి వస్తుంది. దీనికి కారణం ఏమైనప్పటికీ హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మనకు సూచించిన ప్రమాణాల ప్రకారం మనము దౌర్జన్యము చేస్తున్న వానికి మరియు బాధితునికి ఇరువురికి సహాయము చెయ్యాలి. బాధితునికి సహకరించడం మాకు అర్థమయ్యింది కానీ దౌర్జన్యపరునికి ఎలా సహకరించాలి?. అని అనుచరులు విజ్ఞప్తి చెయ్యగా ప్రవక్త (స.అ.స) ఇలా అన్నారు: వాని దౌర్జన్యాలను ఆపి. లేదంటే అతడు దౌర్జన్యాలు చేస్తున్నా కొద్ది అవి అతన్ని దైవ శిక్షకు అర్హున్ని చేస్తాయి. కావున అతనిపై దయతలచి అతన్ని రక్షించేందుకై కృషిచెయ్యండి. సమాజంలో క్రింది స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఉపయోగపడే సూత్రమిది..........శాంతి స్థాపన కోసం న్యాయంగా వ్యవహరించడము అనివార్యము. ఒక వేళ న్యాయంగా వ్యవహరించినా కూడా శాంతి స్థాపన

ప్రయత్నాలు విఫలమైతే, అందరూ ఏకమై దౌర్జన్యపరునికి వ్యతిరేకంగా యుద్ధము చేసి వాన్ని నిలువరించండి.''

**(ప్రపంచ సంక్షోభము మరియు గొప్ప శాంతి మార్గము, పేజీ; 15,16)**

అలాగే హుజూర్ (అయ్యదహుల్లాహ్....)గారు ది॥ 11 జూన్ 2013న బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ యుద్ధ భయానక విధ్వంసాన్ని వివరిస్తు ఇలా తెల్పినారు;- "గత రెండు ప్రపంచ యుద్ధాల్లో జరిగిన భయంకర విధ్వంసము గురించి మనందరికీ తెలుసు. కొన్ని దేశాల విధానాల వల్ల మరోక ప్రపంచ యుద్ధ పరిస్థితులు ప్రపంచంలో వెలుగుచూస్తున్నాయి. ఒకవేళ మూడో ప్రపంచ యుద్ధం ప్రారంభమైతే పశ్చిమ దేశాలు కూడా సుదీర్ఘకాలం ఉండే దాని భయానక విధ్వంసానికి ప్రభావితమవుతాయి. మనల్నీ, మనము ఆ వినాశనం నుండి రక్షించుకుందాము రండి! మన రాబోవు తరాలను యుద్ధ వినాశకర, భయానక పరిస్థితుల నుండి రక్షించుకుందాము రండి!!. ఈ భయానక యుద్ధము, అణుయుద్ధము అవుతుంది. కావున ప్రపంచము ఖచ్చితంగా అణు యుద్ధము దిశగానే పయనిస్తున్నది.''

**(ప్రపంచ సంక్షోభము మరియు గొప్ప శాంతి మార్గము, పేజీ; 129)**

అలాగే హుజూర్ గారు ది॥ 04 డిసెంబరు 2012న యూరోపియన్ పార్లమెంట్ బ్రెజిల్స్ బెల్జియంలోని ప్రసంగంలో ద్వేషం, యుద్ధానికి దూరంగా ఉండాలని ఉపదేశిస్తూ ఇలా తెల్పినారు;-

"ఈ దౌర్జన్యాలు అంతం కావాలి. ఎందుకంటే వాటిని కొనసాగనిస్తే విద్వేషపు అగ్ని ప్రపంచమంతా వ్యాపించి, ప్రపంచం సమీప ఆర్థిక మాంద్యం వల్ల కల్గిన సమస్యలను కూడా మర్చిపోయోంతగా ఈ ద్వేషం పెరిగిపోతుంది. అందుకు బదులుగా ఇంతకు ముందు కంటే భయానక పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. మన ఊహకందని ప్రాణ నష్టం జరుగుతుంది. కావున రెండవ ప్రపంచ యుద్ధ నష్టాన్ని చూసిన యూరోపియన్ దేశాలు తమ గతం నుండి పాఠాలు చేర్చుకుంటూ ప్రపంచాన్ని వినాశనం నుండి రక్షించడం వారి కర్తవ్యము.''

**(ప్రపంచ సంక్షోభము మరియు గొప్ప శాంతి మార్గము, పేజీ; 129)**

"హ్యూమానిటి ఫస్ట్'' మానవత్వం ప్రథమం యూరప్‌లోని నిరుపేద దేశాల్లో సేవచేస్తూ ఖ్యాతి గడించింది వారి సలహాలు, దుఆల వల్లనే. యూరప్ పాలకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ మాటలను విన్నది ఈ కాలంలోనే. ఆఫ్రికా చక్రవర్తి వార్షిక మహాసభలో పాల్గొని ఖిలాఫత్ శుభాలతో అనుగ్రహించబడింది ఇక్కడే. ఈ కాలంలోనే వర్తమాన ఖలీఫా మాటలను నేరుగా అనువాదించి వివిధ దేశాల ప్రజలకు చేరవేయబడుతున్నాయి. వార్షిక మహాసభ, జమాతు కార్యక్రమాలకై విశాలమైన ప్లాట్లు జమాతు పేరుమీద రిజీష్టరు జరిగింది ఇప్పుడే. ఈ కాలపు మసీహ్ మౌఊద్ (అ.స) గారి ఖలీఫాల ద్వారానే ముబల్లిగీన్‌లను తయారు చెయ్యడం కోసం జామిఆలు తెరువబడ్డాయి. ఇమామ్ మహ్దీ (అ.స) ప్రతినిధుల ద్వారానే యూరప్ అంతటా ఇస్లాం వ్యాప్తికై ప్రణాళికలు రచించబడ్డాయి. ఖలీఫా ఆదేశాల మూలంగానే యూరప్‌లో తహ్రీక్ జదీద్, వఖ్ఫే జదీద్‌లకు స్వీకార్యత లభించింది. వీరి కృషి వల్లనే వసియ్యత్‌లో నూతన ఉత్తేజం కల్గి, మూసీల సంఖ్య గణణీయంగా పెరిగింది. వీరే వాఖిఫీనే నౌ స్కీమ్‌ను ప్రారంభించారు. ప్రపంచమంతా ఇంట్లోనే కూర్చొని చూసిన పెద్ద పెద్ద జల్సాలు యూరప్ నుండే ప్రారంభమయ్యాయి. అటువంటి జల్సానే 2001సం॥ జర్మనీలో జరిగింది. బ్రిటన్‌లో 2001లో **'ఫుట్ అండ్ మౌత్'** వ్యాధి వ్యాప్తి వల్ల బ్రిటన్ వార్షిక సభ నిర్వాహణ సాధ్యం కాకపోవడంతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబే రహ్మాహుల్లాహ్ ఆ సంవత్సరం కేంద్రీయ వార్షిక సభ జర్మనీలో నిర్వహించాలని నిర్ణయించారు. ఆ జల్సాలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబే రహ్మాహుల్లాహ్ గారు జర్మనీ వచ్చి స్వయంగా పోల్గొన్నారు. ఇది మన్ హాయిమ్ మే మార్కెట్‌లో నిర్వహించడం జరిగింది. ఇందులో 60దేశాల నుండి 48వేల ఆరువందల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్మనీలో మొదటి సారి 'ఆల్మీ బైఅత్' విశ్వ బైఅత్ నిర్వహించడం జరిగింది.'' **(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 7 సెప్టెంబరు 2001)**

అల్‌ఫజల్‌కు అన్‌లైన్ ప్రచురితమై కాంతి వేగంతో ప్రపంచాన్ని చుట్టేసే అనుగ్రహం కూడా యూరప్‌కు దక్కింది. అల్‌ఫజల్ దిన పత్రికను అన్‌లైన్‌లో ప్రారంభించే సందర్భంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ అయ్యదహుల్లాహ్ ఇలా తెల్పినారు;-

"అల్‌ఫజల్ మొక్క 106 సంవత్సరాలు పూర్తి అయినందు వల్ల లండన్ నుండి అల్‌ఫజల్ అన్‌లైన్ ఎడిషన్ ప్రారంభమవుతున్నది. ఈ పత్రికను 106సంవత్సరాల క్రితం హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (మొదటి) రజిఅల్లాహ్ అనుమతి, దుఆలతో హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజిఅల్లాహు అనుహు 18 జూన్ 1913న ప్రారంభించారు. పాకిస్తాన్ ఎర్పడ్డ తర్వాత ఇది కొన్ని రోజులు లాహోరు నుండి ప్రచురితమైంది. మరియు ముస్లేహ్ మౌఊద్ (రజి) ఆధ్వర్యంలో ఇది రబ్వా నుండి ప్రచురితమయ్యోది. ఈ పురాతన దిన పత్రిక ఆన్‌లైన్ ఎడిషన్ ది॥ 13 డిసెంబదు 2019నుండి లండన్ నుండి ప్రారంభమవుతుంది. నేడు దీన్ని ప్రారంభిస్తాము. ఇది ప్రపంచమంతా ఇంటర్నేట్ ద్వారా అందరికీ సులభంగా అందుబాటులోకి వస్తుంది. దినికి ఖశ్రీటఝఓఝశ్రీశీఅశ్రీఱఅవ.శీతీస్త్ర అనే వెబ్‌సైట్ కూడా సిద్ధం చెయ్యబడింది. మొదటి సంచిక అందుబాటులోకి వచ్చింది.........ఇందులో అల్‌ఫజల్ యొక్క విశిష్టత, ఉపయోగము గురించి చాలా విషయాలు కలవు. ఇందులో అల్లాహ్ ఉపదేశాల అంశంగా ఖుర్ఆన్ ఆయతులు, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఆదేశపు హదీసులు కూడా ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ వచనాలు ఉంటాయి. అలాగే మరి కొంత మంది అహ్మదీ వ్యాసకర్తల వ్యాసాలు, ఇతర ముఖ్యమైన అంశాలు కూడా ఉంటాయి. అహ్మదీ కవుల పద్యాలు 'నజాలు' ఉంటాయి. ఈ పత్రిక వైబ్‌సైట్‌లోనే కాకుండా ట్విటర్‌లోనూ అందుబాటులో కలదు.''

**(ఖుత్బా జుమఅ: 13 డిసెంబరు 2019, మత్బుఅ అల్‌ఫజల్ ఇంటర్నేషనల్: 3 జనవరి 2020)**

అన్ని చోట్ల తన శాఖలను, కొమ్మలను విస్తరింపజేసి రంగురంగుల ఫలాలను, పుష్పాలను అందిస్తున్న ఫలవంత పచ్చటి చెట్టు యొక్క పరిధిని వివరించడం మానవునికి అసాధ్యమైన పని. అయినప్పటికీ సంక్షిప్తంగా కొన్ని విషయాలను వివరిస్తాను.

## యూరప్‌లో జమఅతు మిషన్ హౌజ్ ప్రారంభము మరియు ఖలీఫాల పర్యటనలు :

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ప్రవచించిన విధంగానే జరిగింది. వారి తర్వాత, రెండవ శక్తి వారి మొదటి ఖలీఫా రూపంలో దర్శమిచ్చింది. కావున అల్లాహ్ అనుగ్రహంతో 1913లో అహ్మదియ్య జమాతు యొక్క మిదటి మిషన్ ఇంగ్లాండులో ప్రారంభమైంది. ప్రచారానికై హజ్రత్ చౌధరి ఫత్హ యుహమ్మద్ సియాల్ సాహెబ్ రజిఅల్లాహును ఈ దేశానికి పంపడం జరిగింది. అల్‌హ్మదులిల్లాహ్! ఇలా హిందుస్తాన్ బయట మొదటి మిషన్ ప్రారంభమైంది. ఆ తర్వాత వర్షించి అల్లాహ్ అనుగ్రహాలను, వరాలను లెక్కించడం లేదా ఒక్క వ్యాసంలో పెర్కొనడం చాలా కష్టమైన పని కనుక యూరప్‌లో ఖలీఫాల కాలంలో ప్రారంభించబడ్డ లేదా అభివృద్ధి చెందిన కొన్ని ప్రచార కేంద్రాల, మిషన్ హౌజ్‌ల గురించి పేర్కొని ఈ వ్యాసాన్ని ముగాస్తాను. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) కాలంలోనే అమెరికాలో సత్య సందేశము చేరింది, కానీ అమెరికాలో పూర్తి స్థాయిలో 1920లో మూడవ ఖిలాఫతు కాలములో ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ సాహెబ్ (రజి) ముబల్లిగ్‌గా అక్కడికి వెళ్ళిన తర్వాత అహ్మదియ్య మిషన్ స్థాపించబడింది. హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజిఅల్లాహు అనుహు గారు 1924లో యూరప్‌లో పర్యటించారు. మరియు ఇటలీ, ఫ్రాన్స్‌గుండా బ్రిటన్ వెళ్ళారు. ఈ విధంగా మసీహ్ ముహమ్మదీ మాటలును ఈ దేశాలన్నింటిలో నేరుగా చేరవేశారు.

తహ్రీక్ జదీద్‌ను ప్రారంభించిన తర్వాత అహ్మదియ్య జమాతు ప్రచారం ఒక నూతన యుగంలోకి ప్రవేశించింది. 1934నుండి 1937వరకు స్పేయిన్, హంగేరీ, అల్బానియా, యుగొస్లేవియా, ఇటలీ మరియు పోలాండ్‌ల్లో జమాతు మిషన్‌లు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కొద్ది కాలానికే

ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, హాలాండ్, జర్మనీ మరియు స్కాట్లాండ్ వంటి అనేక దేశాల్లో జమాతు యొక్క మిషన్‌లు ఏర్పాటు కావడం ప్రారంభమైంది. హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజిఅల్లాహు అనుహు ఏప్రెల్ 1954లో స్విట్జర్లాండ్, హాలాండ్, ఇటలీ, ఆస్ట్రియా, జర్మనీ మరియు ఇంగ్లాండ్‌లలో మరో సారి పర్యటించారు. వారు ఈ పర్యటనలో ప్రతిచోట ఉపన్యాసాల, సందర్శణ ద్వారా అహ్మదియ్యతు సందేశాన్ని చేరవేశారు. 1956లో ప్రచారం కోసం హుజూర్ (రజి) స్కాండినేవియా దేశాలకు ముబల్లిఘీన్‌లను పంపించారు. ఫలితంగా వారు పంపిన ముబల్లిఘీన్‌ల ద్వారా స్వీడన్, డేన్మార్క్ మరియు నార్వే దేశాల్లో అహ్మదియ్య సందేశము చేరింది.

మూడవ ఖలీఫాగారి కాలంలోనూ అహ్మదియ్య జమాతు అభివృద్ధి చెందుతూనే ఉంది. "హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (మూడవ) రహ్మహుల్లాహ్ తాలా 1973లో యూరప్ వెళ్ళి ఇంగ్లాండ్, హాలాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, స్వీడన్, మరియు డెన్మార్క్ దేశాల్లో పర్యటించారు. 1975లో హుజూర్‌గారు మరో సారి యూరప్ వెళ్ళారు. వారు 1976లో అమెరికా, కెనడాలో పర్యటించి తిరుగు ప్రయాణంలో వారు ఇంగ్లాండ్, స్వీడన్, నార్వే, డెన్మార్క్, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్ మరియు హాలాండ్ దేశాల్లో పర్యటించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (మూడవ) రహ్మహుల్లాహ్ తాలా 1980లో మూడు ఖండాల్లోని పదమూడు దేశాల్లో చారిత్రక పర్యటన చేశారు. వీటిలో స్వీడన్, నార్వే, డెన్మార్క్, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా మరియు హాలాండ్, స్పేయిన్, నైజీరియా, ఘానా, కెనడా, ఇంగ్లాండ్, అమెరికాలు కలవు. ఈ పర్యటనలోనే 9 అక్టోబరు 1980న స్పేయిన్‌లో హుజూర్ రహ్మల్లాహ్ మస్జిద్ బషారత్ పునాది వేశారు."

**(అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 22 మే 2020, పేజీ: 29)**

నాల్గవ ఖలీఫాగారి కాలంలో అహ్మదియ్యతు స్వీకరించిన దేశాల్లో యూక్రేయిన్, తాతారిస్తాన్, రుమేనియా, బల్గేరియా, మెసిడోనియా, స్లోవేనియా, బోస్నియా, చెక్ రిపబ్లిక్ మరియు కోస్వో, మాల్టా మొదలగు దేశాలు కలవు. అదేవిధంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె (నాల్గవ) రహ్మహుల్లాహ్, వారి హయాంలో స్వయంగా అనేక పర్యటనలు చెయ్యటం ద్వారా ప్రపంచ వాసులకు ఇస్లాం సత్య సందేశాన్ని నేరుగా అందించే ప్రయత్నం చేసిన దేశాల్లో నార్వే, స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, లక్సమ్‌బర్గ్, హాలాండ్, స్పేయిన్, కెనడా, బెల్జియమ్ మరియు ఐర్లాండ్ దేశాలు ఉన్నాయి. వీటిలో మొట్టమొదటి సారి ఒక ఖలీఫతుల్ మసీహ్ పర్యటించిన దేశాలు కూడ ఉన్నాయి.

అల్లాహ్ తాలా దయవల్ల అహ్మదియ్య జమాతు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. వీరి ఖిలాఫత్‌లో జిబ్రాల్టర్, ఆస్టోనియా, మౌంటినెగ్రూ, లిటీవిఆయా, ఐస్లాండ్, సెర్బియా, లత్వానియా వంటి మరిన్ని యూరోపియన్ దేశాలు ఈ పచ్చని చెట్టుతో కలిసిపోయి దీని ఫలవంతమైన శాఖలుగా మారాయి ఇంకా మారుతూనే ఉన్నాయి. వార్షిక మహా సభ 2019సందర్భంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పినారు;- "అల్లాహ్ దయవల్ల అహ్మదియ్య జమాతు ఇప్పటి వరకూ 213దేశాల్లో వ్యాపించింది. మరియు అల్లాహ్ దయవల్ల గత 35సంవత్సరాల్లో అల్లాహ్ తాలా కొత్తగా 122దేశాలను జమాతుకు ప్రసాధించాడు."

ఇస్లాం నిజమైన బోధనలను ప్రపంచ నలుమూలలా స్థాపించేందుకై హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ స్వయంగా అనేక దేశాల్లో పర్యటించారు. ఇందులో నార్వే, స్వీడన్, డెన్మార్క్ స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, హాలాండ్, స్పేయిన్, కెనడా, బెల్జియమ్ మరియు ఐర్లాండ్ యూరప్ దేశాలు కూడా ఉన్నాయి.

**(మాఖుజ్ అజ్ అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 22 మే 2020, పేజీ: 29)**

## యూరప్ ఖండంలో మస్జిద్‌ల నిర్మాణాల కార్యక్రమములు:

అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాతుకు రెండవ ఖలీఫాగారి కాలంలో స్వంత మస్జిదును నిర్మించుకునేందుకై స్థలాన్ని ప్రసాధించాడు. ఈ సంతోష సందర్భంగా హుజూర్ (రజి) 9 డిసెంబరు 1920న దర్సోలో ఒక జల్సాను ఏర్పాటు చేసి నిర్మించబోయో మస్జిద్‌కు "మస్జిద్ ఫజల్" అనే పేరు పెట్టారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సానీ (రెండవ) 22 ఆగష్టు 1924న లండన్ విచ్చేశారు. అక్కడ వెంబ్లే కాన్ఫ్రేన్స్ మరియు ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అప్పుడే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సానీ (రెండవ)19 అక్టోబరు 1924 ఆదివారం నాడు మస్జిద్ ఫజల్ పునాది వేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సానీ (రెండవ) 22 ఫిబ్రవరి 1957న హమ్‌బర్గ్ మస్జిద్ ఫజ్లేఉమర్ యొక్క పునాది వేయగా, హజ్రత్ చౌధరి సర్ ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ సాహెబ్ (రజి) 22 జూన్ 1957న దీన్ని ప్రారంభించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (మూడవ) రహ్మహుల్లాహ్ జులై 1967లో డెన్మార్క్‌లోని కోపన్ హగన్‌లో నుస్రత్ జహా మస్జిద్‌ను ప్రారంభించారు. మరియు వారు (రహ్మ) 20 ఆగష్టు 1976లో స్వీడన్‌లోని గూటేన్ బర్గ్ నగరంలో నాసిర్ మస్జిద్‌ను ప్రారంభించారు. 1980లో ఓస్లో నగరంలో నూర్ మస్జిద్‌ను, ఇంగ్లాండ్‌లోని బ్రాడ్‌ఫోర్డ్ నగరంలో మస్జిద్ బైతుల్ హ్మద్‌ను ప్రారంభించారు. మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (మూడవ) రహ్మల్లాహ్ యూరప్ పర్యటనలో స్వయంగా స్పేయిన్ వెళ్లి ది॥ 9 అక్టోబరు 1980లో మస్జిద్ బషారత్‌కు పునాది వేశారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె (రహ్మ) స్పేయిన్‌లో 700వందల సంవత్సరాల తర్వాత నిర్మిచబడ్డ "మస్జిద్ బషారత్"ను ప్రారంభించారు, వారు (రహ్మ) బ్రిటన్ నూతన, విశాల మస్జిద్ కై 24 ఫిబ్రవరి 1995న ఐదు మిలియన్ పౌండ్ల ధన త్యాగానికి పిలుపునిచ్చారు, హుజూర్ (రహ్మ) 28 మార్చి 1999న బైతుల్ ఫుతూహ్ నిర్ణీత స్థలంలో ఈదుల్ అజ్‌హియా నమాజ్ చేయించారు, 19 అక్టోబదు 1999 మస్జిద్‌కు పునాది వేయగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ అయ్యదహుల్లాహ్ 3 అక్టోబరు 2003న ప్రారంభించారు. ఈ మస్జిద్‌లో ఒకే సారి 10వేల మంది నమాజు చెయ్యవచ్చు, పశ్చిమ యూరప్‌లో అతి పెద్ద మస్జిద్ ఇదే!. 5 అక్టోబరు 1982లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబే (రహ్మ) ఇంగ్లాండ్ నగరం గిల్లిన్‌ఘమ్‌లో మిషన్ హౌజ్‌ను ప్రారంభించారు, మరియు 7 అక్టోబరు 1982లో వారు (రహ్మ) లండన్ ప్రాంత క్రాయిడెన్‌లో బైతుస్సుబ్‌హాన్ అహ్మదియ్య మిషన్ హౌజ్‌ను ప్రారంభించారు, ఆ తర్వాత 1985లో వారు (రహ్మ) టెలిఫోర్డ్ ఇస్లామాబాద్‌లో మస్జిద్ బైతుల్ ఇస్లాంను ప్రారంభించారు, అనంతరం ఐదవ ఖలీఫా అయ్యదహుల్లాహ్ గారి హయాంలో ఇక్కడే మస్జిద్ ముబారక్ నిర్మితమైంది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబే (రహ్మ) 13 సెప్టేంబరు 1985లో ననస్పీట్ (హాలాండ్)లో నూతన కేంద్రం బైతున్నూర్‌ను ప్రారంభించారు, 17 సెప్టేంబరు 1985లో జర్మనీలోని కొల్న్ నగరంలో బైతున్నాసిర్‌ను ప్రారంభించారు, 22 మే 1986లో స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో అహ్మదియ్య నూతన మిషన్ బైతుర్రహ్మాన్‌ను ప్రారంభించారు, హుజూర్ (రహ్మ) గారు 1992లో జర్మనీలోని గ్రాస్ గెరాఉ నగరంలో బైతుష్షకూర్ మస్జిద్‌ను ప్రారంభించారు.

**(మాఖుజ్ అజ్ అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 21 మే 2021, పేజీ: 70)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమఅ 21 అక్టోబరు 2011లో నార్వే మస్జిద్ గురించి ఇలా తెల్పినారు;- "నార్వేలో బైతున్నాసిర్‌ను ప్రారంభించిన విషయాన్ని మీరు విన్నారు. మాషాఅల్లాహ్ చాలా అందమైన మస్జిదు. మస్జిద్ బైతుల్ ఫుతూహ్ తర్వాత యూరప్‌లో కచ్చితంగా ఇదే అతి పెద్ద మస్జిదు. అక్కడి జమాతు చిన్నదే అయినప్పటికీ, మస్జిదును చూసినప్పుడు చాలా పెద్ద జమాతు లేదా ధనవంతుల జమాతు అని అనిపిస్తుంది. కానీ రెండు అసత్యమే! అది పెద్ద జమాతు కాదు, అక్కడ ధనవంతులు లేరు. మంచి భావన, గొప్ప సంకల్పం కావాలి."

(ఖుత్బా జుమఅ: 21 అక్టోబరు 2011, మత్బుఅ అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 11 నవంబరు 2011, పుట: 6)

**జర్మనీలో 100మస్జిద్‌ల పథక పరిశీలన:-**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె రహ్మహుల్లాహ్ 1989 జర్మనీ వార్షిక మహా సభ సందర్భంగా జమాతు అహ్మదియ్య జర్మనీని శతాబ్ది ఉత్సవ కృతజ్ఞతగా దేశమంతా 100మస్జిదు నిర్మించాలనే ప్రణాళికను ఇచ్చారు. కావున 100మస్జిద్‌ల పథకంలో భాగంగా నిర్మితమయ్యే మొదటి మస్జిద్ "బైతుల్ అహ్మద్"ను విట్లిచ్ నగరంలో నిర్మించారు. 1998లో దీని పునాది వేయగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె రహ్మహుల్లాహ్ 2000సం॥లో దీన్ని ప్రారంభించారు. రాత్రి ఇక్కడే బసచేసి, మరుసటి రోజు ప్రచార సభ్యులతో ఉపన్యసించారు. ఇదే కాదు జర్మనీలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె రహ్మహుల్లాహ్ మస్జిద్ నురుద్దీన్, మస్జిద్ నాసిర్, మస్జిద్ తాహిర్‌లకు పునాది వేశారు. అలాగే మస్జిద్ నూరుద్దీన్‌కు 11 మే 2002న పునాది వేయడం జరిగింది.

2001లో నాసిర్ మస్జిద్ (బ్రేమన్)కు పునాది వేశారు. అలాగే కెయిల్ నగరంలో హబీబ్ మస్జిద్ నిర్మాణానికై 3 సెప్టెంబరు 1999న ప్లాటు కొనడం జరిగింది. నాల్గవ ఖిలాఫత్ కాలంలో కొనుగోలు చేసిన కొన్ని ప్లాట్ల వివరాలు ఇలా కలవు:- బైతుల్ అజీజ్ కోసం 5 ఏప్రెల్ 2000సం॥ ప్లాటు, 7 ఆగష్టు 2000సం॥లో జామిఅ మస్జిద్ (ఓఫిన్ బాఖ్) కోసం ప్లాటు, 20 ఏప్రెల్ 2001సం॥లో (హినోవర్) సమీ మస్జిద్ కోసం ప్లాటు, 14 సెప్టెంబరు 2001వ సం॥లో (వజ్‌బర్గ్) బైతుల్ అలీమ్ మస్జిద్ కోసం ప్లాటు, 12 ఫిబ్రవరి 2002వ సం॥లో అల్‌హుదా (యుసింజెన్) మస్జిద్ కోసం ప్లాటు, 9 డిసెంబరు 2002లో బషీర్ మస్జిద్ కోసం (బెనషీమ్)లో ప్లాట్లు కొనుగోలు చెయ్యడం జరిగింది.

**(మాఖుజ్ అజ్ అల్‌ఫజల్ లండన్, అన్‌లైన్: 4 జూన్ 2020, పేజీ: 6)**

జర్మనీలో నిర్మితమైన మస్జిద్‌ల సంఖ్య 64కు చేరుకుంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమఅ 2022 యూ. కే జల్సా సాలానా (వార్షిక మహా సభ) సందర్భంగా ఇలా తెల్పినారు;- "జర్మనీలో 100మస్జిద్‌ల నిర్మాణ పథకంలో భాగంగా ఈ సంవత్సరం నాలుగు మస్జిదులు నిర్మితమైనాయి. ఇలా ఈ మస్జిదులు సంఖ్య 64కు చేరుకుంది."

**(మఅఖుజ్ అజ్ ఖితాబ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహుతాలా బినస్రిహిల్ అజీజ్ బర్ మొఖ జల్సా సాలానా యూకే, ఫర్మూద: 6 ఆగష్టు 2022)**

నిర్మాణం పూర్తైన మస్జిద్‌లే కాకుండా జర్మనీలో అనేక మస్జిదులు వివిధ దశల్లో ఉన్నాయి. అల్లాహ్ తాలా దయవల్ల అహ్మదియ్య ఖిలాఫత్ నాయకత్వంలో 100మస్జిద్ నిర్మాణ టార్గేట్ పూర్తి అయ్యే సమయం కూడా దగ్గర పడుతున్నది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహుతాలా బినస్రిహిల్ అజీజ్ అహ్మదియ్య జమాతు జర్మనీకి శుభవార్తనందిస్తూ ఇలా తెల్పినారు;- "ఇన్షాఅల్లాహ్ వంద పట్టణాలు లేదా నగరాల్లో మన మస్జిద్‌లు గల మొదటి యూరోపియన్ దేశం జర్మనీయే అవుతుంది. వీటితో అల్లాహ్ నామము ఆ ప్రాంత గగనతలంలో ధ్వనించి, మానవులను తమ దైవానికి దగ్గర చేస్తుంది."

**(ఖుత్బా జుమఅ: 16 జూన్ 2006, మత్బుఅ అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 07 జులై 2006, పుట: 6)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహుతాలా బినస్రిహిల్ అజీజ్ సువాఖ్యాలతో నా వ్యాసాన్ని ముగిస్తాను, వారు (రహ్మ) ఇలా తెల్పినారు;- "ఇన్షాల్లాహ్ (అహ్మదియ్య జమాతు) అభివృద్ధి చెందుతుంది. అల్లాహ్ తాలా మనకు స్థిరత్వాన్ని ప్రసాధించుగాక!. అల్లాహ్ తాలా మనకు జమాతు యొక్క పూర్తి అభివృద్ధిని చూపుగాక!. అల్లాహ్ తాలా మనకు, మన ప్రతిజ్ఞలను పూర్తి చేసేవారిగా చేసి, మన జీవితాల్లోనే ఆయన వాగ్దానాలు పూర్తి అయ్యే దృష్యాలను చూపుగాక!. మన ఆరాధనలు, మన నమాజులు మరియు మన ఆచరణ అల్లాహ్ ప్రసన్నతను పొందేది అవుగాక!. ఖిలాఫత్ నిజమైన ఘణతను మనము అర్థము చేసుకొని, ప్రళయ దినం వరకు ఖిలాఫత్ వరం నుండి అనుగ్రహాన్ని పొందుతూ వెళ్ళేందుకై మనం, మన సంతానానికి దాని గురించి తెలియవచ్చే వారము కావాలి..............అల్లాహ్ తాఆలా అహ్మదియులందరూ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ బోధనలపై నడుచుకుంటూ పూర్తిగా నిజమైన అహ్మదియ్యులుగా మారే అవకాశాన్ని కల్పించుగాక!. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స)ను విశ్వసించని ముసల్మానులందరికీ, అల్లాహ్ తాతా వారి (అ.స)ని విశ్వసించి, బైఅత్ చేసే సౌభాగ్యాన్ని ప్రసాధించుగాక!. మరియు ప్రపంచమంతా మనం ఇస్లాం పతాకము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పతాకము ఎగురుతుండగా చూసి మరియు మనం ప్రపంచమంతా దైవ ఏకత్వ వాదం స్థాపితమవడాన్ని చూడాలి."

**(ఖుత్బా జుమఅ: 28 మే 2021, మత్బుఅ అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్: 18 జూన్ 2021, పుట: 9)**

సమాప్తం.

**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదివించండి.**

సయ్యిద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పినారు:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడుచున్నది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతుగా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికన చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించవలెను. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళీ, తెలుగు, మలయాళం, తమిళం, కన్నడం, ఒరిస్సా వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 9915379255 e-mail:managerbadrqnd@gmail.com **MANAGER**

# మధ్య ఆసియా ఖండంలో అహ్మదియ్య జమాఅత్ యొక్క అభివృద్ధి కార్యక్రమాలు.

( సి. శంషొద్దీన్ మాలాబారి మిషనరి ఇంచార్జ్ ఫలస్తీన్)

మధ్య ఆసియా అనేది ఆసియా ఖండం, ఆఫ్రికా ఖండం, యూరప్ ఖండాల మధ్య ఉన్నటు వంటి ప్రాంతం. ఈ భూభాగానికి ఎంతో చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్నది. ఇక్కడి ప్రాంతంలో కేవలం ఆచార వ్యవహారాలే కాకుండా నేటి ప్రపంచపు ప్రముఖ మతాలుగా గుర్తింపు పొందిన ఇస్లాం, క్రైస్తవ్యం మరియు యూద మతాల పునాదులు కూడ ఈ మధ్య ఆసియాలోనే పడ్డాయి. ఈ మతాల యొక్క పవిత్ర పుణ్య క్షేత్రాలు కూడ ఈ భూభాగంలోనే ఉన్నాయి. ఖుర్ఆన్ కరీంలో పేర్కొనబడిన ప్రవక్తల జీవిత చరిత్ర ఘట్టాలు కూడ ఈ భూభాగ పరిధికి చెందినవే. ఖుర్ఆన్ మజీద్‌లో పేర్కొనబడిన అన్ని రకాల ఫలముల భీజాలు కూడ ఈ భువి నుండే వెలిసినవే. మొత్తానికి మనం ఒకవేళ ఈ రోజున ఈ భూమండలానికి చెందిన గత వెలాది సంవత్సరాల చరిత్రను గనుక పరిశీలించదలచినచో ఆచార వ్యవహారాలు, సాంప్రదాయలు, సిరిసంపదలు ఈ మధ్య ఆసియాలో అధికముగా ఉన్నట్లు, ప్రపంచంలోని మరే ప్రాంతంలో అంతగా లేవని తెలుస్తుంది.

మధ్య ఆసియాకు చెందిన వారసత్వపు ఆనవాళ్ళు మనకు ఎక్కువగా ఆఫ్రికా, అరబ్, ఆర్మేనియాయి, అజరి, బర్‌బర్, యూనాని, యహూది, కర్ద్, ఫారసి, తాజిక్, టర్కి మరియు తర్కామాన్‌లలో కనిపిస్తాయి. కాని ఈ భూభాగంలో అత్యధికముగా మాట్లాడే భాష మాత్రం అరబిక్ ఒక్కటే. ఇతర బాషల విషయానికి వచ్చినచో ఆర్మేనియాయి, అజరి, బర్‌బరి, ఇబ్రాని, కర్ద్, ఫారిసి మరియు టర్కి భాషలు కూడ ఉన్నాయి.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు ఈ భూభాగంలోని దేశాలన్నింటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమానులు ఉన్నారు. కొన్ని చోట్ల తక్కువ సంఖ్యలో, మరికొన్ని చోట్ల ఎక్కువ సంఖ్యలో. కొన్ని చోట్ల పేరుమోసిన ఉలమాల దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారు. మరికొన్ని చోట్ల వివేకంగా వ్యవహరిస్తూ తమ విశ్వాసాన్ని కాపాడుకుంటూ, గోప్యముగా ఉంటూ, తమ సంరక్షకుడి సన్నిధిలో ఫిర్యాదులు చేస్తున్నారు. అంతేగాకా ప్రజలలో చాలా మంది తమ విశ్వాసాన్ని గోప్యముగా ఉంచు కుంటూ నేటి కాలపు ఇమాం జమాఅత్‌లో చేరిపోతున్నారు.

మధ్య ఆసియాలో అధిక సంఖ్యలో అరబ్‌లే ఉన్నారు. కావున అన్నిటి కంటే ఎక్కువగా అరబి భాషనే వారు మాట్లాడుతుంటారు. మొత్తానికి అరబ్ యొక్క గొప్ప గొప్ప పుణ్యక్షేత్రాలు, అరబి మాట్లాడే వారి సంఖ్య అధికముగా ఈ ప్రాంతంలోనే ఉండడం వలన ఇక్కడి అరబ్ ప్రాంతాలను గూర్చి ప్రత్యేకముగా చర్చించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అరబ్ ప్రజలు హుజూర్ (అ)ను స్వీకరిస్తారనే ఎన్నో శుభవార్తలను అందించాడు. ఆ దైవ శుభవార్తలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత కాలంలోనే పూర్తికావడం ప్రారంభమైనాయి. ప్రియనాయకులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి వంశీయులకు కూడ సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశం హుజూర్ (అ) గారి పావనమైన జీవిత కాలంలోనే అనగా 1890వ దశంలోనే అందడం జరిగింది. 1891లో మక్కా ముకర్రమాకు చెందిన ఒక పుణ్యాత్ముడు హజ్రత్ ముహమ్మద్ బిన్ షేక్ అహ్మదుల్ మక్కి గారు (షోఅబ్ అమిర్ వీధికి చెందిన వాస్తవ్యులు) మరియు హజ్రత్ ముహమ్మద్ సయీదుల్ హమీద్ తరాబ్లిసి అష్షామి లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చేతిలో బైఅత్ చేశారు. ఈ ఇద్దరు పుణ్యాత్ములు 313 మంది అనుచరులలో కూడ పరిగణించబడుతారు వీరిని గూర్చి హుజూర్ (అ) గారు తమ రచనలలో పేర్కొన్నారు. వీరే గాకుండా హుజూర్ (అ) జీవితంలో అరబ్‌లకు చెందిన ఎంతో మంది సత్యాన్వేషకులు తమ కన్నుల ద్వారా హుజూర్ (అ) గారి సత్యనిదర్శనాలను చూచి, ఆ తరువాత బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. అరబ్‌కు చెందిన స్వచ్ఛమైన మనస్తత్వం గల, సిరియాకు చెందిన దైవజనుల ఒక్కొక్క బృందం హుజూర్ (అ) జీవిత కాలంలో హుజూర్ అ గారి సాన్నిహిత్యం నుండి లబ్ధి పొందుతూ ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు. రాబోవు అరబ్‌ల కోసం ఒక ఆదర్శవంతమైన ఉదాహరణను వదిలి వెళ్ళారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి కాలంలో కూడ అరబ్‌లకు సందేశం అందించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధను చూపడం జరిగింది. అందుకే అరబి అర్థం చేసుకునే, మాట్లాడే ఉలమాలు కూడ తయారు చేయడం జరిగింది. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఈజిప్ట్‌కు చెందిన హజ్రత్ మౌల్వీ గులాం నబీ సాహెబ్ రజిను ఈజిప్ట్‌కు పంపించారు. మరల 1913లో హజ్రత్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ షా రజి మరియు షేక్ అబ్దుర్రహ్మాన్ ఈజిప్ట్ లను ప్రచారం చేయడం, వారికి జమాఅత్ బోధనలను తెలియపర్చడం కోసం ఈజిప్ట్‌కు పంపించారు.

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ రజియల్లాహ్ అన్‌హు గారు మొదటి ఖలీఫా కాలంలో మొదటి సారి హజ్ చేశారు. ఈ హజ్ ప్రయాణం లోనే వారు రజి కొన్ని అరబ్ దేశాలను కూడ పర్యటించారు. ఆయా దేశాలలో అహ్మదియ్యత్ సందేశాన్ని అందజేయుటకు కావలసిన సమాచారాన్ని సేకరించారు. ఆ తరువాత వారు రజి ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత అనగా 1922లో హజ్రత్ షేక్ మహ్మూద్ అహ్మద్ సాహెబ్ ఇర్ఫానీ రజిను అరబి భాషను నేర్చుకోవడానికి అరబ్‌కు పంపించారు. వారి వలన ఈజిప్ట్‌లో జమాఅత్ కూడ ఏర్పడింది. ఆ తరువాత హుజూర్ (రజి) స్వయముగా అరబ్ దేశాల పర్యటనకు వెళ్ళారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖలీఫాగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి అరబ్ పర్యటనల వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక భవిష్యవాణి పూర్తి గావించబడింది. ఈ క్రమంలోనే మసీహ్ (అ) దిమిష్కస్‌కు తూర్పుదిశలో అవతరించును అనే హదీస్ విశ్లేషణలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

"సుమ్మ యుసాఫిరుల్ మసీహుల్ మౌవూదు అవ్ ఖలీఫతున్ మిన్ ఖులఫాఇ ఇహీ ఇలా అర్జి దమిష్క్. ఫ హాజా మఅనల్ ఖౌలిల్లజి జాఅ ఫీ హదీసి ముస్లిమిన్ అన్న ఈసా యన్‌జిలు ఇంద మనారతి దమిష్ఖి. ఫ ఇన్న న్నజీల హువల్ ముసాఫిరుల్ వారిదు మిన్ ముల్కి ఆఖర"

(హిమామతుల్ బుష్రా, రూహానీ ఖజాయిన్ సంపుటి 7, పుట 225)

అనగా మరల మసీహ్ మౌవూద్ స్వయముగా గాని లేదా వారి ఖలీఫాలలో ఒక ఖలీఫా గాని దిమిష్కస్ వెళ్ళను. కావున దిమిష్కస్ యొక్క మినారహ్‌కు తూర్పు దిశలో మసీహ్ అవతరించును. ఎందుకనగా ఇతర దేశాల నుండి వచ్చే ప్రయాణికుడే వచ్చిదిగడం జరుగుతుంది.

ఈ క్రమంలోనే 1924లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు యూరప్‌ను పర్యటించారు. అప్పుడు హుజూర్ రజి గారు అదన్, యూరప్, సయీద్, ఖాహిర, బైతుల్ ముఖద్దస్, హీఫా, దిమిష్కస్ మరియు బేహ్‌రూత్ వంటి ప్రముఖ అరబ్ నగరాలను కూడ వారు రజి పర్యటించారు. అరబ్ దేశాల పర్యటనలో ఒక ఆసక్తికరమైన మరియు విశ్వాసభరితమైన ఘటన చోటు చేసుకున్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజితమ 12 మంది సహచరులతో కలిసి విమానంలో ప్రయాణిస్తున్నారు. ఒక మిత్రులు హజ్రత్ డాక్టర్ హష్మతుల్లాహ్ గారు ఇలా తెలిపారు. ఒకరోజు హుజూర్ రజి తమ మిత్రులతో కలిసి విమాన ప్రాంగణంలో సామూహికముగా నమాజ్ సల్పుతున్న సమయంలో విమానంలో ఉండే ఒక డాక్టర్ (ఇతడు ఇటలీకి చెందినవాడు) హుజూర్ రజి వైపు సైగా చేస్తూ నెమ్మదిగా ఇలా అన్నాడు: " ఏసూ మసీహ్ మరియు వారి 12 మంది మిత్రులు" . ఆ మాట వినగానేనాకు నాకు చాలా అశ్చర్యం వేసింది. దేవుడు ఎంతగొప్పశక్తివంతుడో చూడండి. యూరప్

నగరానికి చెందిన ఒక వ్యక్తి ఎంతో సత్యమైన, విజ్ఞానమైన విషయాన్ని గ్రహించి పలికాడు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 437)

ఈ ప్రయాణంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి దిమిష్కస్‌లో కొన్ని రోజులు బస చేశారు. ఆ మధ్య కాలంలో అక్కడ ఉన్నటు వంటి ఒక ప్రముఖ ఉలమా, పాండిత్యం గల షేక్ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ మఘ్రిబి గారు ఇలా అన్నారు. ఒక జమాఅత్‌కు గౌరవప్రదమైన ఇమాం అయినందున మేము మిమ్ములను చాలా గౌరవిస్తున్నాము. కాని ఈ ప్రాంతంలో మీ అభిప్రాయాలకు ప్రభావితులయ్యే వారు ఉంటారని ఆశించకండి. ఎందుకనగా మేము అరబ్ వారసులం. అరబి మా మాతృ భాష, హైందవ ప్రాంతుడైన లేదా మరేలాంటి గొప్ప పాండిత్యంగలవారైన మా కంటే ఎక్కువ ఖుర్ఆన్‌ను మరియు హదీస్‌లను అర్థం చేసుకోలేరు. ఆ స్థోమతలేదు అని అన్నాడు. హుజూర్ రజి వారి మాటలను విన్న తరువాత అతని ఆలోచనలను ఖండించారు. ఆ తరువాత చిరునవ్వు చిందిస్తూ" ప్రపంచం మొత్తానికి మేము ముబల్లిఘ్‌లను పంపించాలి. కాని నేను హిందుస్తాన్ తిరిగి వెళ్ళిన తరువాత చేపట్టు నా మొదటి బాధ్యత మీ దేశానికే ముందుగా ఒక ముబల్లిఘ్‌ను పంపించడం అవుతుంది. ఆ తరువాత దేవుని పతాకమును చేత పట్టిన వారి ముందు మీ మొండితనం ఎప్పటి వరకు నిలుస్తుందో చూద్దాం" అని అన్నారు.

(తారీఖే అహ్మద్యిత్ సంపుటి 4, పుట 443)

కావున హుజూర్ రజి అలాగే చేశారు. ప్రయాణం నుండి తిరిగి రావడంతోనే హుజూర్ రజి హజ్రత్ మౌలాన జలాలొద్దీన్ శంష్ రజిను మరియు హజ్రత్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజిగారి వెంట సిరియాకు పంపించారు. అలా వారు అక్కడ తగిన ఏర్పాట్లతో ఒక జమాఅత్‌ను ఏర్పాటు చేశారు. మౌలాన శంష్ గారి ప్రయత్నం వలన సిరియాలో ఆ జమాఅత్ ఇంకా అభివృద్ధి చెందినది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి కాలంలో కబాబిర్‌యే గాకుండా దిమిష్కస్, బెహ్‌రూత్, బాగ్దాద్, ఉర్దన్, అదన్, ఈజిప్ట్, ఈరాన్ మొ॥ దేశాలలో జమాఅత్‌లు స్థాపించబడ్డాయి. ఆయా ప్రాంతాలకు అహ్మది ముబల్లిఘ్‌లు వెళ్ళుతున్నారు. స్వచ్ఛమైన మనస్సులు గలవారిని అల్లాహ్ తాలా జమాఅత్‌కు అనుగ్రహిస్తున్నాడు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు 1955లో రెండవసారి సిరియా దేశ పర్యటనకు వెళ్ళారు. ఆ దేశంలో వారి రజి చేతులతో నాటిన జమాఅత్‌ను అల్లాహ్ తాలా వారి రజి జీవిత కాలంలోనే ఫలములు అందించు వృక్షాలుగా వారి రజికి చూపించారు. ఆ విధముగా అరబ్ దేశాలు సాధారణముగా, సిరియా దేశం ప్రత్యేకముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ద్వారా ఆధ్యాత్మిక పరివర్తనం చెందుతూ విజయాలను సాధించసాగాయి. ఈ క్రమంలోనే ఒక ప్రముఖ సూఫి మరియు దైవ జనులు హజ్రత్ యహయా బిన్ అఖబ్ రహ్మ ముఅల్లిముల్ సబ్‌తైన్ గారి భవిష్యవాణి ముహమ్మదున్ సయజ్‌హరు బఅద హాజ వ యమ్‌లిక ష్షామ బిలా ఖితాలిన్ (అతని తరువాత మహ్‌మూద్ బహిర్గతమవును. అతడు యుద్ధం లేకుండానే సిరియాను జయించును) ఎంతో గొప్పగా పూర్తి అయినది. (పూర్తి భవిష్యవాణి కోసం శంషుల్ మఅరుఫుల్ కబ్‌రి లిల్ షేఖ్ అహ్మద్ బిన్ అలీల్ బూనిల్ ముతవఫ్ఫి 622 హిజిను చదవండి).

ఆ తరువాత సిరియాలో హజ్రత్ జలాలొద్దీన్ శంష్ సాహెబ్ గారిపై హత్యయత్నం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి దుఆల వలన అల్లాహ్ తాలా మహత్యమును చూపుతూ వారికి స్వస్థతను చేకూర్చినాడు. ఆ తరువాత దేవుని ఆకాంక్ష మేరకు మౌలాన శంష్ గారిని హైఫాకు బదిలి చేశారు. ఈ క్రమంలోనే 1928లో హైఫా మరియు కబాబిర్‌లో జమాఅత్ స్థాపన కొనసాగింది. ఈ సందర్భమును పురస్కరించుకొని కబాబిర్ జమాఅత్‌ను గూర్చి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించడం లాభధాయకమే అవుతుందని భావిస్తున్నాము.

**కబాబిర్ జమాఅత్:-**

కబాబిర్‌లో 1928లో హజ్రత్ మౌలానా జలాలొద్దీన్ శంష్ రజి గారి ద్వారా జమాఅత్ అహ్మదియ్య స్థాపన కొనసాగింది. కబాబిర్ జమాఅత్ ప్రారంభం నుండి వంద శాతం అరబ్ అహ్మదీయులతోనే కొనసాగుతుంది. వీరిలో అధికులు పరస్పరం బంధువు మిత్రువులే. 1931లో ఇక్కడ మస్జిద్‌కు శంఖుస్థాపన చేయడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య చరిత్రలో మరియు అరబ్ దేశాలలో నిర్మించబడుచున్న మొట్ట మొదటి మస్జిద్ ఇది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి పేరును సూచించునట్లుగా ఈ మస్జిద్‌కు " జామిఎ సయ్యదినా మహ్‌మూద్ " అని నామకరణం చేశారు. ఈ మస్జిద్ క్రిమిల్ పర్యతంపై సముద్రానికి సమీపంలో ఉన్నది. 1979 తరువాత ఈ మస్జిద్‌ను పెంచడం జరిగింది. ఈ మస్జిద్‌కు రెండు ఎతైన మినారలున్నాయి. అవి తిల్ అబీబ్ హైఫా యొక్క ప్రధాన రహదారి పై నుండి ప్రయాణించు వారికి కూడ దూరంగానే కనిపిస్తుంటాయి. ఇక్కడికి ఎక్కువ మంది పర్యాటకులు వస్తుంటారు. ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చిన పరిచయంతో వెళు ్ళ తుంటారు. ఈ క్రమంలో వారు " మేము ఈ అందమైన ప్రాంతానికి వచ్చి ఈ సుందరమైన మస్జిద్‌లో ఇస్లాం యొక్క నిజమైన సౌందర్యాన్ని ఆస్వాదించాము" అని తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తుంటారు.

కబాబిర్‌ను ఒక జనావాస ప్రాంతంగా "ఔదాఅ" అనే కుటుంబీకులు తీర్చిదిద్దారు. ఉస్మానీ ఖిలాఫత్ చివరి కాలంలో అనగా 1850కి సమీపంలో ముస్మా ఔదఅ నిది అనబడే ఒక వ్యక్తి తన5 గురు కుమారులతో యురోషలంకు సమీపంలోని నాలైన్ అనే ఒక గ్రామానికి వలస వచ్చి క్రిమిల్ పర్వతంపై ఒక మూలన జీవనాన్ని ప్రారంభించారు.

ఆ తరువాత అల్లాహ్ తాలా వారి వంశానికే అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యాన్ని కల్పించాడు. కావున ఔదఅ గారి కుమారులలో ఒకరు 100 సంవత్సరాల వయస్సును పొందారు. వారు తమ కుమారులతో కలిపి బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత క్రీ॥ శే॥ ఔదఅ గారి మనుమలు వారి కుమారులందరు కూడ బైఅత్ చేసి నేటి కాలపు ఇమాం జమాఅత్‌లో చేరిపోయారు.

జమాఅత్ యొక్క పుణ్యాత్ములు, ఉలమాలు ఇక్కడ ముబల్లిఘ్‌లుగా కొనసాగారు. కబాబీర్‌ను మధ్య ఆసియా యొక్క కేంద్రముగా తీర్చిదిద్ధి పెద్ద ఎత్తున విజ్ఞాన మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. 1932 వ సం॥లో మౌలాన అబుల్ అతా సాహెబ్ జలందరి ద్వారా కబాబీర్ నుండి ప్రప్రథమముగా "అల్ బషారత్ అల్ ఇస్లామీయ అల్ అహ్మదియ్య " పేరుతో ఒక అరబి సంచిక ప్రచురణను ప్రారంభించారు. ఆ తరువాత ఆ సంచికయే 1935లో "అల్ బుష్రా " గా పరివర్తనం చెంది ప్రచురించబడ సాగింది. నేటికి ప్రచురించబడుతూనే ఉన్నది. ఆ తరువాత పిల్లల శిక్షణ కోసం, మదర్స అహ్మదియ్య పేరుతో ఒక పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆ తరువాత జమాఅత్ సాంప్రదాయాల ప్రకారం మరియు ఖలీఫాల ప్రోత్సహకాలకు స్పందిస్తూ జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించ సాగారు. 1968 వ సంవత్సరం నుండి జల్సా యౌమే ముస్లేహ్ మౌవూద్, యౌమే మసీహ్ మౌవూద్, యౌమే ఖిలాఫత్ లను కూడ నిర్వహించడం ప్రారంభించారు. ఈ క్రమంలోక్రీ॥ శే॥ మౌలాన బషీరొద్దీన్ ఉబైదుల్లాహ్ ముబల్లిఘ్ సిల్‌సిలా గారి ప్రయత్నాలు అభినందనీయమైనవి. 1986లో అప్పటి ముబల్లిఘ్ ముకర్రం మౌలాన ముహమ్మద్ హమీద్ కౌసర్ గారి ప్రయత్నాల వలన మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య వార్షిక బహిరంగ సభను యౌమే ముస్లేహ్ మౌవూద్ రజి దినోత్సవంతో కలిపి నిర్వహించడం ప్రారంభించారు. ఈ జల్సాలు తరువాత నిర్వహించబడుతున్న (జల్సా సాలాన) వార్షిక బహిరంగ సభల కోసం ఒక పునాదిగా నిలిచాయి.

**కబాబీర్ యొక్క ప్రప్రథమ జల్సా సాలాన:-**

1995లో కబాబిర్‌లో మొదటి సారిగా జల్సా సాలానను నిర్వహించారు. ఈ జల్సాలో కబాబీర్ ప్రజలు కాకుండా ఇతర దేశాల నుండి కూడ అతిథులు పాల్గొన్నారు. మరల 1996లో కబాబీర్‌లో రెండవ జల్సా సాలానను నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహించిన ఈ జల్సా సాలానలో ఒక రోజును యౌమే తబ్లీఘ్‌గా కూడ నిర్వహించుకోవడం జరిగింది. అదే విధముగా 1997లో కబాబీర్‌లో మూడవ జల్సా సాలానను

నిర్వహించారు. ఆ తరువాత ప్రాంతీయ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వలన మూడు సంవత్సరాల పాటు అనగా (1998 నుండి 2000 వరకు) జల్సా సాలానను నిర్వహించలేక పోయారు. ఆ తరువాత నుండి అనగా 2001 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం కబాబీర్‌లో జల్సా సాలానను క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే వస్తున్నారు.

### అరబ్ దేశాలలో ఏర్పడిన సంక్లిష్ట పరిస్థితులు:-

1948లో ఇజ్రాయిల్ దేశం ఏర్పడింది. హైఫా మరియు ఇతర ప్రాంతాల నుండి ముసల్మానులు ఉర్దన్ మరియు సిరియాల వైపు వలస వెళ్ళారు. కాని కబాబీర్ ప్రజలు మాత్రం ఖిలాఫతే అహ్మదియ్య శుభముల వలన, వర్తమాన ఖలీఫాల సూచనలను పాటిస్తూ తమ జన్మస్థలమైన కబాబీర్‌ను వీడకుండా అక్కడే ఉండిపోయారు.వారు తమ భూభాగాన్ని యూదుల చేతికి వెళ్ళకుండా జాగ్రత పడ్డారు. ప్రతి కష్టాన్ని ఎదురించుటకు సిద్ధమైయ్యారు. అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి దుఆల వలన, మార్గదర్శకాల వలన కబాబీర్ ప్రజలు సురక్షితముగా ఉండిపోయారు. తమ మస్జిద్ చుట్టు ప్రక్కల ఉన్న వారితో మంచితనంతో, సంస్కార వంతులుగా ఉంటూ సద్గుణాలనే ఆయుధాలుగా మలిచి శత్రువులను ఓడించారు. నేటికి పూర్తి శాంతి భద్రతలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కాని ఇతర అరబ్ దేశాలను చూసినచో వారి పరిస్థితి చాలా దయనీయంగా కనిపిస్తుంది.

60వ దశాబ్దంలో అరబ్ దేశాలలో రాజకీయ పరంగా పెద్ద ఎత్తున పెను మార్పులు చోటు చేసుకున్నాయి. రాజకీయ అస్థిరత బహిర్గతమైనది. దాని దుష్ప్రాభావం ఎక్కువగా జమాఅత్ అహ్మదియ్యాపైనే పడింది. ఏ విధముగా అనగా జమాఅత్ అహ్మదియ్య కార్యక్రమాలు శిఖర స్థాయికి చేరినప్పటికి అరబ్ దేశాల పరిస్థితులు సరిగా లేనందున పరిమిత స్థాయిలోనే ఉండవలసి వచ్చింది. ప్రచార కార్యక్రమాలను నిర్వహించనందున అహ్మదియ్యత్‌ను స్వీకరించే వారి సంఖ్య సున్నాకు పడిపోయింది. ఇక మిగిలిన అహ్మదీయుల విషయానికి వచ్చినచో వారు కూడ సమస్యలలో చిక్కుకున్నారు, పైగా మానసిక ఒత్తిడని భరించలేక సతమతమై కేంద్రంతో సంప్రదింపులను సరిగా కొనసాగించలేక పోయారు. ఫలితముగా కొంత కాలం వరకు ఆయా ప్రాంతాలలో ఉన్నటు వంటి అహ్మదీయులు నామ మాత్రంగానే ఉండి పోయారు. ఈ మధ్యకాలంలో అహ్మదియ్యత్ యొక్క పటిష్టత మరియు కార్యచరణలను ప్రదర్శించు మహోన్నతులు తెర ముందునుండి కనుమరుగై పోయారు.

### అరబ్ దేశాలలో జమాఅత్ యొక్క పునరుద్ధరణ:-

నాలుగవ ఖలీఫా కాలంలో ఎంటిఏ ద్వారా ప్రత్యేకించి లిఖా మఅల్ అరబ్ అనే కార్యక్రమము ద్వారా అరబ్‌లలో మరల జమాఅత్ పరిజ్ఞానంను పరిచయాన్ని విస్తరింపజేయుటకు ప్రయత్నించగా మరల అన్ని చోట్ల జమాఅత్‌ను గూర్చిన చర్చ పున: ప్రారంభమైనది. మరోవైపు అల్లాహ్ తాలా ఐదవ ఖలీఫా కాలంలో అరబ్‌లలో ఒక ఆధ్యాత్మిక పరివర్తనాన్ని పుట్టించాడు. ఐదవ ఖలీఫా కాలం అరబ్‌ల ధార్మిక, రాజకీయ చరిత్రలో మరిచిపోని కాలంగా నిలిచింది. ఇది దేవుని మహత్యమే. ఐదవ ఖిలాఫత్ కాలంలో అరబ్ దేశాలలో చేపట్టిన జమాఅత్ కార్యక్రమాల వివరణలు చాలా సమయాన్ని కోరుతుంటాయి. కాని ఈ భవదీయుడు కొన్ని ముఖ్య కార్యక్రమాలను గూర్చి సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించును.

### ఐదవ ఖలీఫా కాలంలో అరబ్ దేశాలలో జమాఅత్ అభివృద్ధి:-

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత మరొక సారి మన స్వచ్ఛమైన అరబ్ సోదరుడు ముకర్రం మునీర్ ఔదఅ గారితో " నా ఖిలాఫత్ కాలంలో అరబ్‌లో ప్రచారం కోసం మార్గాలు తెర్చుకుంటాయి. అరబ్‌లలో అహ్మదియ్యత్ పెరుగుతుంది. అసంఖ్యాకముగా వారు అహ్మదియ్యత్‌లో చేరుతారు'' అని అన్నారు. కావున హుజూర్ అన్వర్ గారి ఈ పదాలు నేడు అరబ్‌లో విజయాలు మరియు జమాఅత్ వ్యాప్తి రూపంలో పూర్తి గావించబడుతున్నాయి. ఎం.టి.ఏ 3 అల్ అరబియ్యాను కూడ ఈ పరంపరలోని ఒక వరంగా చెప్పుకోవచ్చును. నేడు ఒక శాశ్వితమైన అరబ్ చానల్ ఉన్నది . అందుకోసం నిరంతరం ప్రసరాలు చేయడానికి కార్యక్రమాలను తయారు చేయడం అసాధ్యమైనప్పటికి అల్లాహ్ తాలా యొక్క దృఢసంకల్పం కల్గిన ఖలీఫా గారి ఆకాంక్ష మరియు పట్టుదల ముందు అవి ఎలా అసాధ్యమవుతాయి?.

### హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అరబ్‌లను ఉద్దేశించి ప్రసంగించడం:-

అల్ అహ్‌వారుల్ ముబాషిర్ అనే ఒక కార్యక్రమములో దివి 8 జూన్ 2008న హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అరబ్‌లను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు:

" అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వ బర్‌కాతహు. ఓ అరబ్ ప్రజలారా!. మీపై అల్లాహ్ తాలా యొక్క అసంఖ్యా అనుగ్రహాలు, బహుమతులు, ఉపకారాలు కురియును గాకా!. ప్రపంచ దృష్టిలో మీ సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికి మీ మనస్సులు మాత్రం తేజస్సుతో నిండి యున్నాయి. ఈ సంఖ్య అతి త్వరలోనే ఇన్షా అల్లాహ్ వేలాది, లక్షలాది మరియు కోట్లాది సంఖ్యలోకి చేరునుగాకా! అని నేను ఆశిస్తున్నాను. ...... నేను అరబ్‌కు చెందిన అహ్మదీ మిత్రులందరికి ఇచ్చునట్టి సందేశమేమనగా, నేడు అల్లాహ్ ఏ ఇస్లాంతో, ఏ అనుగ్రహంతో మిమ్ములను సత్కరించాడో వాటిని మీరు ఇతరుల వరకు వ్యాపింప జేయండి. ప్రపంచం మొత్తానికి, విశ్వవ్యాప్తముగా అరబ్ మొత్తానికి ముహమ్మదియ్య మసీహ్ పాదాల చెంతకు చేర్చనంత వరకు మీరు అలసిపోయి కూర్చోవద్దు. ముహమ్మదీయ్య మసీహ్ చెంతకు చేర్చడం వలన కేవలం ముహమ్మదియ్య మసీహ్ ఒక్కరి గౌరవమే పెరుగకుండా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం పెరుగును మరియు హుజూర్ (స) పాదాల చెంతకు తీసుకవచ్చినట్లుగా భావించబడును. నేడు ఈ బాధ్యతను ప్రపంచం మర్చిపోయింది. ........27 మే ఖిలాఫత్ దినోత్సవన నేను అహ్మదీయులందరితో వాగ్దానం అనగా మీరందరు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటకు, అహ్మదియ్య ఖిలాఫత్‌ను పటిష్ట పర్చడం కోసం అన్ని రకాల త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉంటాము. ప్రపంచం మొత్తం మీద ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకంను ఎగర వేయనంత వరకు మేము విశ్రాంతి తీసుకోము అని తీసుకున్నాను. అల్లాహ్ తాలాతో దుఆ చేస్తున్నాను. అరబ్ ప్రపంచంలో నివసిస్తున్న మీలోని ప్రతి అహ్మదీయుడు నాకు గొప్ప సహాయకుడిగా నిలుస్తూ ఈ కార్యదీక్షలో చేయూతను అందిస్తారని నేను ఆశిస్తున్నాను. అల్లాహ్ తాలా మీకు ఇట్టి భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

### యన్‌సురుక రిజాలున్ నూహి ఇలహిం మినస్సమాయి:-

ఎంటిఏ అల్ అరబియ్య చానల్ ద్వారా ప్రచారానికి సంబంధించిన అనేక మార్గాలు తెరుచుకున్నప్పటికి మార్గదర్శకంను అందించడం అల్లాహ్ తాలా చేతిలో ఉన్నది. కావున అల్లాహ్ తాలా చాలా మంది సహృదయులకు సత్య స్వప్నాల ద్వారా సమయానికి ముందుగానే ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన సేవకుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి వైభవోపేతమైన ఖలీఫాల ఫోటోలను చూపిస్తున్నాడు. ఆ తరువాత వారు ఎంటిఏలో ఆయా ఫోటోలను చూసి ప్రత్యక్ష సాక్షులుగా నిలుస్తున్నారు. దేవుని మార్గదర్శకాల ప్రకారం ఈ విధముగా సన్మార్గంను పొందువారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ఉదాహరణ కోసం ఒక ఘటనను మీ ముందు ప్రస్తావించుతున్నాను.

కబాబీర్ నుండి ప్రసారమయ్యే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మజాలిస్ అజ్జికర్ సందర్భములో ఈజిప్ట్‌కు చెందిన ఒక మిత్రుడు ముకర్రం అబూ ముహమ్మద్ గారు ఫోన్ చేశారు. ఏడుస్తూ ఇలా అన్నారు. 5 నుండి 6 సంవత్సరాల క్రితం నేను ఒక కల చూశాను. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రావడం, నన్ను తమ దగ్గరికి తీసుకోవడం,

ఆపై గట్టిగా హత్తుకోవడం వంటివి చేసినట్లు నేను చూశాను. ఆ సమయంలో నాకు చలి వెస్తుంది. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను దగ్గరికి పిలుచుకొని ఒక ఖాళీ ప్రదేశానికి తీసుకవెళ్ళారు. ఆ సమయంలో నేను ఏదో కారణంగా చాలా కోపంగా ఉన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నాతో ఇలా అన్నారు. మన ముందు ఉన్నటు వంటి ఆ ఇంటిని చూడుము. అందుకు నేను ఆ ఇంటివైపు చూడగా అందులో నుండి అందవికారమైన రూపురేఖలతో ఒక దెయ్యం వంటి వ్యక్తి బయటికి రావడం కనిపించింది. అప్పుడు హుజూర్ (స) నాతో కోపంగా ఉన్నప్పుడు ఈ దైయ్యం మానవునిపై వచ్చి కూర్చుంటుంది. అందుకే నీవు ఎప్పుడు కోపగించుకోవద్దు అని నాకు హితోపదేశం చేశారు. హుజూర్ (స) మూడు సార్లు నాకు అదే విధముగా హితోపదేశం చేశారు. ఆ తరువాత నన్ను మరల హత్తుకొని వెళ్ళిపోయారు. నా ప్రియమైన హుజూర్ నాకు హితోపదేశం చేయడం కోసం వచ్చారు అని నేను పలుకుతూ మేలుకున్నాను.

కొంత కాలం తరువాత నేను టీవి చానల్స్‌ను మార్చుతున్నాను. నేను మన ప్రియమైన నాయకులు సయ్యదినా అహ్మద్ అలైహిస్సలాంను చూశాను. వెంటనే నేను వీరినే నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపంలో చూశాను అని సాక్ష్యమిచ్చాను. అంతకు ముందు కూడ నేను ఎన్నో సార్లు ఆ రూపాన్ని కలలో చూశాను. కాని గుర్తించలేక పోయాను. అప్పుడు వారు మన ప్రియతమ నాయకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారి రూపమే అని నాకు నమ్మకం కల్గింది. విషయం స్పష్టమైనా కూడ నేను నా పురాతన సిద్ధాంతాలను వదలిపెట్టలేక పోయాను. అందువలన నేను బైఅత్ చేయలేదు. ఇవన్నియు సుమారు 4 సంవత్సరాల క్రితం నాటి విషయాలు. ప్రస్తుతం ఒక వారం ముందు నేను నిద్రలో నుండి మేల్కొనగా నాకు ఒక పెద్ద శబ్దం వినిపించింది. ఆ శబ్దం ఇలా వినిపించింది. నీవు ప్రతీదానిని విశ్వసించుతున్నావు. కాని అల్లాహ్ తాలా ఆకాశం నుండి పంపినా మిర్జా గులాం అహ్మద్ సాహెబ్‌ను మాత్రం విశ్వసించడం లేదు. దేవుని ప్రమాణం ఇలాగే వినిపించింది. నేను వెంటనే లేచాను. నా భార్య పిల్లలతో ఇలా అన్నాను. ఈ రోజు నుండి మీరందరు అహ్మదీయులు. అహ్మదీయ్యత్‌ను స్వీకరించకుండానే మీకు మరణం సంభవించకూడదు అని వారికి నచ్చజెప్పాను.

## దారుల్ అమన్ (వెస్ట్ బెంక్ ఫలస్తీన్)

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 2000 శకపు మొదటి దశాబ్దంలో వెస్ట్ బెంక్ ఫలస్తీన్‌లో చాలా మంది సహృదయులు బైఅత్ చేసి జమాఅత్ పరంపరలో చేరినారు. ఖిలాఫతే ఖామిస గారి అద్భుత కాలంలో అరబ్‌లలో జమాఅత్ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని తెలుపడానికి జమాఅత్ వెస్ట్ బెంక్‌యే అందుకు ఉదాహరణ. నిజానికి వెస్ట్ బెంక్‌కు చెందిన చాలా ప్రాంతాలలో బైఅత్‌లు జరిగాయి. కాని తౌల్కరం నగరం మరియు దాని చుట్టు ప్రక్కల గ్రామాలలో బైఅత్‌లు ఎక్కువగా చేయబడ్డాయి. తౌల్కర్ నగర ఆధ్వర్యంలో కుఫర్ సూర్ అనే ఒక గ్రామం కూడ ఉన్నది. ఆ గ్రామంలో నాలుగవ ఖలీఫా గారి చివరి కాలంలో ముకర్రం అబ్దుల్ ఖాదిర్ ముదల్లల్ కుటుంబ సభ్యులు బైఅత్ చేశారు. నేడు ఐదవ ఖలీఫా కాలంలో ఆ ప్రాంతంలోని అనేక మంది ఇతర సభ్యులు కూడ బైఅత్ చేశారు. అందువలన ముకర్రం అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ గారు తన ఇంటిలోని కొంత భాగాన్ని మస్జిద్ మరియు మిషన్ హౌజ్‌కు కేటాయించారు. అచట అహ్మదీ మిత్రులు జుమా రోజున ఏకమై జుమా నమాజ్ చేసుకోవడంతో పాటు నెలకు ఒకసారి జల్సాను నిర్వహించుకుంటారు.

మరల ఎంటిఏ అల్ అరబియ్యా మరియు ప్రాంతీయ అహ్మదియ్య మిత్రులు నిర్వహించిన ప్రచార కార్యక్రమాల ద్వారా కూడ ఈ ప్రాంతంలో ఎక్కువ బైఅతులు జరుగుతున్నాయి. అందువలన అక్కడ ఒక శాశ్వతమైన కేంద్రీయ కార్యాలయాన్ని నిర్మించాలని నిశ్చయించుకున్నారు. వెస్ట్ బెంక్ ఫలస్తీన్‌లో మస్జిద్ మరియు మిషన్ హౌజ్‌లను నిర్మించడం ఇతర అరబ్ మరియు ముస్లిం దేశాలలో నిర్మించినంత సులువైన పని కాదు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. మస్జిద్ నిర్మించుకోలేక పోయినప్పటికి రెండు అంతస్థుల ఒక భవనాన్ని నిర్మించుకునే భాగ్యాన్ని అల్లాహ్ తాలా కల్పించాడు. ఈ క్రమంలోనే 18 ఏప్రిల్ 2012 తేదిన సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా నుండి పంపబడిన శుభప్రదమైన రాయితో భవనానికి శంఖుస్థాపన చేశారు. పనులు వేగవంతముగా కొనసాగాయి. అందుకు సరిపడిన ఖర్చును కబాబీర్‌కు చెందిన లజ్నా ఇమాఅల్లాహ్ వారు చెల్లించారు. ఫజజా హున్న అల్లాహు ఖైరుల్ జజా!.

వెస్ట్ బెంక్ ఫలస్తీన్ యొక్క మిషన్‌కు సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారు " దారుల్ అమాన్ " అని నామకరణం చేశారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ భవనం ఫలస్తీన్‌లో నే శాంతికి నిలయముగా నిలుస్తుంది. వివిధ జాతులకు చెందిన ఫలస్తీన్ ప్రజలు తమ ప్రాపంచిక కార్యకలాపాలను ప్రక్కనపెట్టి ఈ కేంద్రములో పదే పదే ఏకమవుచున్నారు. ఆపై శాంతి, సామరస్యతలను గూర్చి సంభాషించుకుంటున్నారు. నేర్చుకుంటున్నారు. ఇతరులకు కూడ నేర్పుచున్నారు.

## అల్ ఖలీల్‌లో జమాఅత్ స్థాపన:-

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 2019లో దక్షణ ఫలస్తీన్ అల్ ఖలీల్ ప్రాంతంలో కూడ ఒక క్రమబద్ధమైన జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఈ క్రమంలోనే సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: కబాబీర్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దక్షణ ఫలస్తీన్ నగరంలో కొన్ని సంవత్సరాలుగా అహ్మదీయ్యత్‌ను స్వీకరిస్తున్నారు కాని, అక్కడ నేటి వరకు ఒక నిర్ణయిత ప్రమానికంలో జమాఅత్ స్థాపించబడలేదు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సర మధ్యకాలంలో ఇక్కడ ఒక స్థిరమైన జమాఅత్‌ను స్థాపించడ జరిగింది. అల్ ఖలీల్ అనునది హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి ప్రాంతం. ఇక్కడ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ ఇస్‌హాఖ్ అలైహిస్సలాం, హజ్రత్ యాకూబ్ అలైహిస్సలాం మరియు వారి పవిత్ర సతీమణుల సమాధులు కూడ ఉన్నాయి. ఇది చాలా పురాతన మరియు చారిత్రాత్మక నగరం. ఈ నగరం మరియు దీని చుట్టు ప్రక్కల గ్రామాలలో 27 మంది మన అహ్మదీయులు ఉన్నారు. నిర్ణయిత ప్రామాణికం ప్రకారం జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఒక అహ్మదియ్య మిత్రుడు తన ఇంటిలోని కొంత భాగాన్ని అక్కడి వారు నమాజ్ సల్పడం కోసం మస్జిద్ కోసం కేటాయించారు.

(జుమా ప్రసంగం, 7 ఆగష్టు 2020)

అయినా కూడ అహ్మదీయులు వాటాల వారిగా ఒక్కొక్కరి ఇళ్ళలో జుమా నమాజ్‌ను సల్పుకుంటున్నారు. సమావేశాలు కూడ నిర్వహించుకుంటున్నారు.

### ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**ఇమామ్ వాఖ్యము.** క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందు కనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించ బడలేదు.

**SUFI AHMAD, Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

### మ[స్రూరు సెంటర్ కబాబీర్:-

జామిఎ సయ్యిదినా మహ్మూద్ కబాబీర్ ను గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. ఈ మస్జిద్ నిర్మాణ పనులు క్రమ క్రమంగా కొనసాగుతు వచ్చాయి. చివరికి రెండు ఎత్తైన మినారుల నిర్మాణం 1990వ దశకంలో పూర్తి అయింది. నేడు 15 సంవత్సరాల తరువాత మరల అల్లాహ్ తాలా కబాబీర్ ప్రజలకు " మస్రూర్ సెంటర్ " పేరుతో మరొక నిర్మాణంను చేపట్టుకునే భాగ్యమును కల్పించాడు. ఇది రెండంతస్థుల మరొక భవనం. ఇందులోని ఒక భాగంలో ఎంటిఏ స్టూడియోను ఏర్పాటు చేశారు. దీని అవసరం జమాఅత్‌కు చాలా ఎక్కువగా ఉన్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన క్రొత్త క్రొత్త టెక్నాలజీతో చాలా ఆధునాతమైన హంగులతో ఈ స్టూడియోను నిర్మించడం జరిగింది. మిగిలిన భాగాలలో సమావేశ ప్రాంగణం ఒకటి. ఆతిథ్య గది, కార్యాలయములు, సమావేశ గది, గ్రంథాలయం వంటి వాటిని ఏర్పాటు చేశారు.

### హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా వాక్కులో భవిష్యత్తును గూర్చిన శుభవార్తలు మరియు వాటి ప్రారంభ దృశ్యాలు.

దివి 5 జూన్ 2021 వ తేదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కబాబీర్ జమాఅత్‌తో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో హుజూర్ అన్వర్ " అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ ప్రగతి పథంలో నడుస్తుంది. జమాఅత్ విస్తరిస్తున్న విధానమును చూసినచో ప్రతి దేశంలో, ప్రతి దేశంలోని ఎన్నో నగరాలలో జమాఅత్ సంఖ్య పెరుగుతూపోతుంది. జమాఅత్ పట్ల అవగాహన కూడ కల్గుతుంది. ప్రపంచానికి చెందిన గొప్ప గొప్ప పార్లమెంట్ లలో కూడ జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయడం జరిగింది. కావున ఇన్షా అల్లాహ్ రాబోవు 20 నుండి 25 సంవత్సరాల కాలం జమాఅత్ యొక్క అభివృద్ధికి చెందిన చాలా ప్రధానమైన కాలం. అనేకులు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పతాకం క్రిందికి రావడాన్ని మీరు చూస్తుంటారు. లేదా ముసల్మానులలోనైన అధిక జనాబా అహ్మదియ్యత్‌యే నిజమైన ఇస్లాం అని స్వీకరించుటకు సిద్ధముగా ఉంటారు. "

హుజూర్ అన్వర్ తెలిపారు: " ఇన్షా అల్లాహ్ ముస్లిం సమాజం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పతాకం క్రింద ఖాన కాబాలో ప్రవేశించు ఒక రోజు కూడ తప్పక వచ్చును." అని తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ఈ వాక్యములను కబాబీర్‌కు చెందిన జమాఅత్ యొక్క భేటి సమయంలో పలికారు. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మీడియా మరియు ఇతర సాధనాల ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల పిలుపు అరబ్ దేశాలలో మరియు మధ్య ఆసియా దేశాలలో చాలా జోరుగా మారు మ్రోగుతుంది.

హ్యూమానిటి ఫస్ట్ శాఖ ద్వారా మధ్య ఆసియాలో జమాఅత్ పేరుతో మానవ సేవా కార్యక్రమాలను చాలా గొప్పగా చేపట్టుచున్నారు. ఫలస్తీన్‌లో రామ్ అల్లాహ్ నగరంలో కొన్ని రోజుల క్రితమే ఫలస్తీన్ ప్రభుత్వ అనుమతితో హ్యూమానిటి ఫస్ట్ యొక్క కార్యాలయమును ప్రారంభించు భాగ్యము లభించినది.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉప దేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

### ముగింపు పదాలు:-

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారి విప్లవాత్మక కాలంలో అరబ్ దేశాలలో దారి తప్పిన వేలాది బాటసారులు తమ గమ్యాన్ని చేరుకున్నారు. అలసత్వముతో నడిచే ఎంతో మంది బాటసారులు కూడ వేగంగా నడుస్తూ తమ గమ్యానికి చేరుకున్నారు. వందలాది మంది అరబ్‌లు వసియ్యత్ నిజాంలో పాల్గొన్నారు. అరబ్‌లలో నుండి జీవిత సమర్పితులు, ముబల్లిఘ్‌లు తయారు అయినారు. ఇంకా అవుతూనే ఉన్నారు. వఖ్ఫేనౌ తహ్రీక్‌లో కూడ పాల్గొనే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నది.

ఇంతటి పట్టుదల, దృఢ సంకల్పం గల ఈ ఖలీఫా గారి ఆకాంక్ష, తపన, ప్రయత్నాలను చూసినచో మనం ఆదిలో, అంతంలో గౌరవనీయులైన ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకం ప్రపంచపు పతాకంలన్నింటి కంటే ఎత్తులో ఎగురుతూ కనిపించే రోజు దూరంగా లేదనే సంపూర్ణ విశ్వాసం మనకు కల్గుతుంది. నేడు అరబ్ దేశాలన్నియు మరియు మధ్య ఆసియాలో ఉన్న వారందరు కూడ ఖుర్ఆన్ మజీద్ భాషలో నిరభ్యతరంగా **"వఖుల్ జాఅ అల్ హఖ్ఖు వజహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కానా జహూఖా"** అని గొంతెత్తి చాతుతున్నారు. మరియు కన్నులు **"యద్ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్వాజ"** దుశ్యాన్ని చూస్తున్నాయి.

---

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ
یَقُوْلُ اللهُ تَعَالٰی اَنَا عِنْدَظَنِّ عَبْدِیْ بِیْ وَاَنَا مَعَهٗ حِیْنَ یَذْ کُرُنِیْ فَاِنْ ذَ کَرَنِیْ فِیْ نَفْسِهٖ
ذَ کَرْتُهٗ فِیْ نَفْسِیْ وَاِنْ ذَ کَرَنِیْ فِیْ مَلَاٍ ذَ کَرْتُهٗ فِیْ مَلَاٍ خَیْرٍ مِنْهُمْ وَاِنِ اقْتَرَبَ اِلَیَّ شِبْرًا
اِقْتَرَبْتُ اِلَیْهِ ذِرَاعًا وَاِنِ اقْتَرَبَ اِلَیَّ ذِرَاعًا اِقْتَرَبْتُ اِلَیْهِ بَاعًا وَاِنْ اَتَانِیْ یَمْشِیْ اَتَیْتُهٗ
هَرْوَلَةً ۔ (ترمذی ابواب الدعوات، بحوالہ حدیقۃ الصالحین حدیث نمبر 80)

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు: అల్లాహ్ తాలా ఇలా తెల్పినట్లుగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: " నేను మానవుని ఊహానుసారముగా అతనితో వ్యవహరించెదను. నా దాసుడు నన్ను గుర్తు చేసుకున్న సమయంలో నేను అతని వెన్నంటి ఉంటాను. ఒకవేళ అతడు నన్ను మనస్సులో తలచుకున్నచో నేను కూడ అతనిని మనస్సులోనే తలుచుకుంటాను. ఒకవేళ అతడు నా గురించి ఏదేని సమావేశంలో మాట్లాడినచో నేను కూడ అతని గూర్చి అంత కన్న గొప్ప సమావేశంలో మాట్లాడుతాను. ఒకవేళ అతడు నా వైపు ఒక జాన దూరం వచ్చినచో నేను అతని వైపు ఒక మూర దూరం వచ్చెదను. ఒకవేళ అతడు నా వైపు ఒక మూర దూరం వచ్చినచో నేను అతని వైపు రెండు మూరల దూరం వచ్చెదను. ఒకవేళ అతడు నా వైపు నడుచుకుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకుంటూ వస్తాను."

(తిర్మిజి, అబూవాబు ద్దావత్, హదీఖతుస్సాలిహీన్, హదీస్ సంఖ్య 80).

| ఇమామ్ వాక్యము. | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు : *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

# ఆఫ్రికా ఖండంలో అహ్మదియ్య జమాఅత్ యొక్క అభివృద్ధి.

(బుకీనాఫాసూలో అహ్మదియ్య జమాఅత్ యొక్క అభివృద్ధి)

**బుకీనా ఫాసూలో అహ్మదియ్యత్ పరిచయం:-**

ఘానాకు చెందిన ఉత్తర దిశలోని వా అనే ప్రాంతానికి చెందిన ఒక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రుడు అల్ హాజ్ స్వాలిహ్ గారి ద్వారా (వీరు 1932లో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు) ఉవ్రూ ఉల్బా గ్రామానికి చెందిన వారికి 1950వ దశక ప్రారంభ సంవత్సరాలలో అహ్మదియ్యా సందేశం అందినది. ఆ సందేశాన్ని స్వీకరించిన ప్రథమ స్వచ్ఛమైన అహ్మదీయులకు ముసల్మానులు మరియు క్రైస్తవుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైనది.

బుకీనా ఫాసూలో ముకర్రం అబ్దుల్ వహ్హాబ్ బిన్ ఆదమ్ (మాజి అమీర్ జమాఅత్ ఘానా) గారి ప్రయత్నాల వలన 2 జనవరి 1986వ సంవత్సరంలో జమాఅత్ రిజిస్ట్రేషన్ పూర్తి అయింది. ఆ మధ్యకాలంలో ముబల్లిఘ్‌లు ఇక్కడి పర్యటనలకు వచ్చిపోయేవారు. ముందుగా బుకీనా ఫాసూ జమాఅత్ అమీర్ ముకర్రం ముహమ్మద్ ఇద్రీస్ షాహిద్ గారు జనవరి 1990లో ఇక్కడికి చేరుకున్నారు.

1990 నుండి 2004 వరకు ఉన్నటు వంటి సంవత్సరాలను తొలి దశక సంవత్సరాలుగా పిలుచుకుంటున్నారు. ఈ మధ్య కాలంలోనే మజ్లిస్ షూరఅ వ్యవస్థ అచరణలోకి వచ్చింది. జల్సా సాలానను ప్రారంభించడం జరిగింది. అదే విధముగా ఉపశాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. జమాఅత్ సందేశం బుకీనా ఫాసూ ప్రజలందరి వరకు చేరవేయడం జరిగింది.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటన: 2004**

1990లోముకర్రం ఇద్రీస్ సాహెబ్ (బుకీనా ఫాసూ అమీర్ గారు) హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారికి ఒక లేఖ వ్రాసారు. అందులో బుకీనాఫాసూకు చెందిన ఒక అహ్మదీయ మిత్రుని కలను గూర్చి వ్రాసారు. అందుకు సమాధానంగా ముకర్రం అమీర్ సాహెబ్ గారి పేరున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారు ఈ క్రింది సూచనలతో కూడిన ఒక లేఖను పంపారు.

"కల చాలా అభినందించదగినది. ఆ కల యొక్క అర్థమేమనగా, మీదేశ మట్టి స్వీకరించుటకు సిద్ధముగా సారవంతముగా ఉన్నది. నా పర్యటన తరువాత ఆ నేల ఇన్షాఅల్లాహ్ సత్యాన్ని స్వీకరించి తేజస్సుతో ప్రకాశించును. దేవుడు అలాగే చేయుగాకా!." (లేఖ ముకర్రం ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్ సాహెబ్ లండన్, టి. 3360, 19 జూన్ 1990)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు బుకీనాఫాసూ పర్యటనకు రాలేకపోయారు. కాని అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు వారి ఉత్తరాధికారి మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి 5వ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బుకీనాఫాసూ నేలపై తమ శుభప్రదమైన పాదాన్ని మోపారు. ఈ చారిత్రాత్మక మరియు శుభప్రదమైన పర్యటనల తరువాత బుకీనాఫాసూ నేల మార్గదర్శకపు తేజస్సుతో ప్రకాశించసాగింది. అహ్మదియ్యత్ యొక్క ఈ బృంధం వేగంగా ప్రగతి ప్రథంలో దూసుకపోసాగింది.

25 మార్చి 2004వ తేది ఈ దేశచరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. మొదటి సారిగా ఖలీఫతుల్ మసీహ్ శుభప్రదమైన పాదము ఈ నేలపై పడింది. హుజూర్ అన్వర్ గారి ఈ పర్యటన ఏప్రిల్ 4 వరకు కొనసాగింది. ఈ శుభప్రదమైన కాలంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వివిధ జమాఅత్‌ను పర్యటించారు. శంఖుస్థాపనలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ప్రతినిధులతో భేటీలు జరిపారు. జల్సా సాలాన బుకీనాఫాసూ నుండి ప్రసంగాలు ప్రసార మయ్యాయి. జాతీయ స్థాయి మజ్లిస్ ఆమిలా మరియు ముబల్లిఘ్‌లతో సమావేశం జరిగింది. బాలికలు మరియు బాలురు నేరుగా హుజూర్ అన్వర్ గారి తరగతులలో పాల్గొని తమ ప్రియతమ ఖలీఫా నుండి ప్రయోజనాన్ని పొందారు. అన్నింటిని మించి ఈ సుదూర ప్రాంతపు అహ్మదీయులు తమ ప్రియతమ ఖలీఫాను ప్రత్యక్షముగా చూడడం వలన వారిలో ఆధ్యాత్మికత పులకరించింది, ఈ పర్యటనను గూర్చిన సంక్షిప్త సమాచారం ఈ విధముగా గలదు:

26 మార్చి 2004వ తేదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బుకీనాఫాసూకు చెందిన ప్రధానమంత్రి పరమాంగ ఏర్నెస్ట్ యొల్లి తో భేటి అయ్యారు. ఈ సందర్భమున హుజూర్ అన్వర్ గారు ఇలా అన్నారు. బుకీనాఫాసూకు చెందిన ప్రజల కలవిడి మరియు ఆతిథ్యపు స్ఫూర్తిని చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను.

అదే రోజు 26 మార్చి 2004న బుకీనాఫాసూ రాష్ట్రపతి హిజ్ ఎక్సలెన్సీ బిలీస్ కంపావిరేను కూడ కలిసారు. హుజూర్ అన్వర్ రాష్ట్రపతి కార్యాలయానికి చేరుకోగా, రాష్ట్రపతియే స్వయముగా హుజూర్ అన్వర్ ను స్వాగతించుటకు ఎదురుగా వచ్చారు. హుజూర్ అన్వర్ గారు రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపై ఇలా అన్నారు. బుకీనాఫాసూకు చెందిన ప్రజల గుణగణాలు చాలా ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రాష్ట్రపతికి సలహా ఇస్తూ హుజూర్ అన్వర్ ఇలా అన్నారు. " ఒకవేళ మీరు పట్టుదలతో, న్యాయ బద్ధతతో పని చేసినచో అతి త్వరలో మీ దేశం ఆఫ్రికా ఖండంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పట్టిలో చేరుతుంది."

**జల్సా ప్రాంగణంలోకి ప్రవేశించడం.**

**బుకీనాఫాసూ నుండి మొదటి సారిగా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా జుమా ప్రసంగాన్ని ప్రసంగించడం:-**

26 మార్చి 2004వతేది చారిత్రాత్మక రోజు. బుకీనాఫాసూ భూభాగం నుండి మొదటిసారిగా ఒక ఖలీఫా గారు ఎంటిఏ ద్వారా జుమా ప్రసంగాన్ని ప్రత్యక్షముగా ప్రసంగించారు. ఈ జుమా ప్రసంగం టెలిఫోన్ లైన్ ద్వారా ప్రసారమయ్యింది. రేడియో ఇస్లామిక్ అహ్మదియ్య బూబూజలాసూ నుండి కూడ ఈ జుమా ప్రసంగం ప్రత్యక్షముగా వినడం జరిగింది. హుజూర్ అన్వర్ గారు వాగాదూగోమషన్‌లో ఏర్పాటు చేసిన జల్సా ప్రాంగణం నుండి జుమా ప్రసంగాన్ని ప్రసంగించారు. ఆ రోజున ఆ జల్సాలో 13000ల మంది పాల్గొన్నారు.

27 మార్చిన హుజూర్ అన్వర్ గారు జల్సా యొక్క ముగింపు ప్రసంగాన్ని ప్రసంగించి దుఆ చేయించారు. ఈ జల్సా సాలానలో ఆ దేశ 425 జమాఅత్‌ల నుండి 13755ల మంది సభ్యులు పాల్గొన్నారు. వారే గాకుండా నైజీరియా, అయివరీకోర్ట్ మరియు ఘానా నుండి కూడ సభ్యులు పాల్గొన్నారు.

28 మార్చి న కేంద్ర మిషన్‌హౌజ్‌లో ఉన్నటు వంటిబైతుల్ హుదా మస్జిద్‌లో హుజూర్ అన్వర్ ఫజర్ నమాజ్‌ను చదువించారు. ఆ నమాజ్‌తోనే ఆ మస్జిద్ ప్రారంభోత్సవం కూడ జరిగిపోయింది. 30 మార్చి 2004న కోడూరి జమాఅత్‌లో మొదటి అహ్మదియ్య ప్రైమరీ స్కూల్‌కు శంఖుస్థాపన చేశారు. 31 మార్చి 2004న హుజూర్ అన్వర్ గారు కాయా జమాఅత్‌లో మస్జిద్ హిదాను ప్రారంభించారు. ఆపై మిషన్ హౌజ్‌కు శంఖుస్థాపన చేశారు.

3ఏప్రిల్ 2004న హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని మర్యాద పూర్వకముగా కలవడానికి ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు వచ్చారు. ఆ భేటి తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వాగాదూలో నిర్మించిన అహ్మదియ్యా ఆసుపత్రిని ప్రారంభించారు. ఆ సందర్భమున హుజూర్ అన్వర్ గారితో ఆరోగ్య శాఖ మంత్రికూడ ఆసుపత్రి ఆవరణంలో మామిడి మొక్కను నాటారు.

**ఈ పర్యటన వలన గొప్ప గొప్ప ఫలితాలు వెదువడుతాయి:**

ఈ చారిత్రాత్మక పర్యటన తరువాత హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బుకీనాఫాసూ అమీర్‌కు ఒక లేఖ వ్రాసారు:

" అల్లాహ్ తాలా అనుగ్రహం వలన బుకీనాఫాసూ పర్యటన అద్భుతముగా, ఆనందమయముగా ముగిసింది. అల్‌హందులిల్లాహ్ అలా జాలిక్......... జమాఅత్ సభ్యులందరు పురుషులు, స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అందరు స్వచ్ఛతను స్వాభిమానంను చూపించారు. ..... బుకీనాఫాసూ భూభాగంపై అహ్మదియ్యత్ యొక్క మొక్కను నాట బడింది. ఆ మొక్క అతి త్వరలోనే శాశ్వత ఫలములను అందిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉన్నది. బుకీనాఫాసూ ప్రజలు నిజానికి గొప్ప ప్రజలు. అల్లాహ్ తాలా వారికి అహ్మదియ్యత్ యొక్క తేజస్సును ప్రసాదించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది. బుకీనాఫాసూ జమాఅత్‌లో ఉన్నటు వంటి ఉత్సాహాన్ని చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. రాబోవు రెండు మూడు సంవత్సరాలలోనే ఈ పర్యటన యొక్క గొప్ప గొప్ప ఫలితాలు వెలువడుతాయని, జమాఅత్ కూడ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని నేను విశ్వసించుతున్నాను. ఇన్షా అల్లాహ్. "

(టి. 9653/1.5.2004)

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా గారి శుభ ప్రదమైన పర్యటన తరువాత బుకీనాఫాసూ జమాఅత్ చాలా వేగవంతముగా నూతన అభివృద్ధి శకం వైపు దూసుకవెళ్ళుతుంది. ఈ సందర్భముగా సంక్షిప్తముగా బుకీనాఫాసూ జమాఅత్‌పై అల్లాహ్ తాలా వైపు నుండి కురుస్తున్న అనుగ్రహాలు మరియు శుభములను గూర్చి ప్రస్తావించెదను. ఈ శుభము లన్నియు అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క దయానుగ్రహాలు మరియు మార్గదర్శకాలు, దుఆల ప్రతిఫలమే. ఖలీఫాల వలనే అల్లాహ్ తాలా అనుగ్రహాలు విరివిగా కురుస్తున్నాయి. అందువలన ఈ సుదూర ఎడారి దేశాలు కూడ సారవంతమైన దేశాలుగా మారిపోయాయి. ఈ భూమండలం పై ఏకేశ్వరోపాసనపు ప్రార్థనల హక్కును చెల్లించునట్టి హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ప్రజలు అభిమానులైనారు. మరియు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రియులైనారు. ఈ స్వచ్ఛతా మూర్తులు అన్ని రకాల త్యాగాల కోసం సిద్ధముగా ఉన్నారు. రోజు రోజుకు స్వచ్ఛత, స్వాభిమానంలో వృద్ధి చెందుతూ పోతున్నారు.

**మస్జిద్‌లు మరియు మిషన్ హౌజ్‌ల నిర్మాణం**

**జమాఅత్‌ల సంఖ్య:-**

బుకీనాఫాసూలో ప్రతి సంవత్సరం మస్జిద్ మరియు మిషన్ హౌజ్‌ల నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. 2004 తరువాత ఈ పనులలో ఊహించని విధముగా వేగం పుంజుకున్నది. ప్రస్తుతం అన్ని రీజన్‌లలో జమాఅత్ స్థాపించబడి యున్నది. 2022 వరకు బుకీనాఫాసూ లోని అన్ని జమాఅత్‌లలో 493 మస్జిద్‌లు మరియు 132 మిషన్ హౌజ్‌లు నిర్మించ బడ్డాయి. బుకీనాఫాసూలో 741 జమాఅత్‌లు ఉన్నాయి.

**బుస్తాన్-ఏ మహ్దీ:-**

బుకీనాఫాసూ జమాఅత్‌పై అల్లాహ్ తాలా అనుగ్రహించిన అసంఖ్యాక అనుగ్రహాలలో బుస్తాన్-ఏ-మహ్దీ నికూడ ఒక అనుగ్రహముగానే చెప్పుకోవచ్చును. ఈ బుస్తాన్-ఏ- మహ్దీ వాగాదోగూ నగరంలో 37.5 ఎకరాల విస్తీర్ణంలో జమాఅత్ ఆధీనంలో ఉన్నది. ఈ విస్తీర్ణం వాగాదోఘూ నుండి ఘానా వైపు వెళ్ళుచున్న ప్రధాన జాతీయ్య రహదారిపై ఉన్నది.

ఈ మార్గం గుండానే 2004లో సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా ఘానా నుండి బుకీనాఫాసూకు వచ్చారు. ఈ జాతీయ రహదారిపై బుస్తాన్-ఏ- మహ్దీకి చెందిన బోర్డు నాటబడి యున్నది. ఇక్కడి నుండి ప్రయాణించు ప్రతి ఒక్కరికి నేటి కాలపు మహ్దీ యొక్క జమాఅత్ స్థాపన మరియు అభివృద్ధికి చెందిన మైలురాయి గాథలను ఈబోర్డు వినిపిస్తుంటుంది. బుస్తాన్-ఏ- మహ్దీలో జామిఅతుల్ ముబష్షిరీన్ గలదు. చిన్నపాటి, పరిశుభ్రమైన మస్జిద్ కూడ ఒకటి గలదు. ఆ మస్జిద్ యొక్క మినారులు రహదారి పై నుండే కనిపిస్తుంటాయి. ఇతర నిర్మాణాల విషయానికి వచ్చినచో మస్రూర్ కంటి ఆసుపత్రి, అతిథి గృహాలు, నివాస గృహాలు, హ్యూమానిటి ఫస్ట్‌కు చెందిన కళాశాల వంటివి ఉన్నాయి. బుకీనాఫాసూ జమాఅత్ యొక్క జల్సా ప్రాంగణం కూడ ఈ విస్తీర్ణంలోనే ఉన్నది.

**జల్సా సాలానా:-**

బుకీనాఫాసూలో జల్సా సాలాన యొక్క వ్యవస్థను పటిష్టం చేసిన తరువాత 1990లో మొట్ట మొదటి జల్సా సాలానను నిర్వహించడం జరిగింది. ఆ తరువాత నాటి నుండి నేటి వరకు ఈ వ్యవస్థలో జమాఅత్ అభివృద్ధి చెందుతూనే వస్తుంది. ఒకటి రెండు సంవత్సరాలను మినహాయించి ప్రతి సంవత్సరం క్రమంగా జల్సా సాలానను నిర్వహిస్తూనే వస్తున్నారు. 2016లో బుస్తాన్-ఏ- మహ్దీలో జల్సా సాలాన ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. గట్టి స్టేజిని, జల్సా సామాగ్రి నిల్వల కోసం స్టోర్ రూమ్‌లను, అతిథుల సౌకర్యార్థం శాశ్వితమైన స్నానపు గదులు, మరుగుదొడ్లను కూడ నిర్మించారు. 2022లో 30 వ జల్సా సాలానను నిర్వహించడం జరిగింది. ఈ జల్సాలో 10000లకు పైగా జమాఅత్ సభ్యులు పాల్గొన్నారు. సుమారు ప్రతి సంవత్సరం కేంద్రీయ అతిథులు కూడ జల్సా సాలానలో పాల్గొంటున్నారు. 2022లో నిర్వహించిన జల్సా సాలానలో ముఖ్య అతిథిగా ముకర్రం ముహమ్మద్ షరీఫ్ ఔదఅ గారు పాల్గొన్నారు.

**మజ్లిష్-ఏ-షూర:-**

మజ్లిష్-ఏ-షూర ఒక ప్రాథమిక స్థాయి కల్గిన వ్యవస్థ. బుకీనాఫాసూ లో ప్రప్రథమ జల్సా సాలాన నిర్వహణతో పాటు మజ్లిస్-ఏ-షూరను కూడ ప్రారంభించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ వ్యవస్థను ఉన్నతముగా తీర్చిదిద్దుతున్నారు. జూన్ 2022లో బుకీనాఫాసూలో 32వ మజ్లిస్ షూరా తమ ఆధ్యాత్మిక సాంప్రదాయాలతో సెంట్రల్ హౌజ్ సూమగాందే యొక్క మస్జిద్ బైతుల్ హుదాలో నిర్వహించారు.

**అహ్మదియ్య ప్రపంచం యొక్క మొదటి రేడియో స్టేషన్:**

అల్ హందులిల్లాహ్ డిసంబర్ 2002లో ప్రపంచ అహ్మదియ్య మొదటి రేడియో స్టేషన్ బుకీనాఫాసూలోని బాబూ జలా సూలో ప్రారంభించారు. నేటికి ఈ రేడియో స్టేషన్ ఖిలాఫతే అహ్మదియ్య యొక్క గళంగా మారి ఇస్లాంకు సేవలందిస్తుంది. 2004లో సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పర్యటనకు వచ్చినప్పుడు ఈ అహ్మదియ్య రేడియో స్టేషన్‌ను పరిశీలించారు. ఆ సమయంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ క్రింది సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందించారు.

"రేడియో ఇస్లామీక్ అహ్మదియ్య ను వింటున్న వారందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు. అల్లాహ్ తాలా మీ అందరిని తన సంరక్షణలో ఉంచుకొనునుగాకా!."

(అల్ ఫజల్ ఇంటన్నేష్నల్ 16 ఏప్రిల్ 2004)

ఆ తరువాత బుకీనాఫాసూలో మరికొన్ని రేడియో స్టేషన్లను స్థాపించారు. ఈ రేడియో స్టేషన్‌ల పేర్ల విషయానికి వచ్చినప్పుడు సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అన్నింటికి " రేడియో ఇస్లామిక్ అహ్మదియ్య " అని నామకరణం చేయమని సూచించారు.

(టి.10353, తేది 7 జులై 2007)

ప్రస్తుతం ఇక్కడ నాలుగు ఇస్లామిక్ అహ్మదియ్య రేడియో స్టేషన్‌లు నడుస్తున్నాయి. ఈ రేడియో స్టేషన్‌లు డోరి, లీవ్, దోగూ మరియు బాబూ జలాసూలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇవియే గాకుండా 33 ఇతర ప్రైవేట్ రేడియో స్టేషన్‌లలో కూడ జమాఅత్ సందేశాన్ని వివిధ భాషలలో రాత్రింభవళ్ళు ప్రసారం చేస్తున్నాయి. జల్సా సాలాన మరియు ప్రత్యేక సందర్భాల దృష్ట్యా ఏంటిఏ ప్రసారాలు, హుజూర్ అన్వర్ జుమా ప్రసంగాలను కూడ ప్రత్యక్ష ప్రసారం చేయు ఘనత అహ్మదియ్య రేడియో స్టేషన్‌లకు దక్కుతుంది. జల్సా సాలాన బుకీనాఫాసూ సందర్భములో "రేడియోలో జల్సా" అనే పేరుతో ఒక ఆప్‌ను తయారు చేసి దాని ద్వారా రేడియో స్టేషన్లను అన్నింటిని లింక్ చేసి జల్సా సాలాన కార్యక్రమాలన్నింటిని దేశ వ్యాప్తముగా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజల వరకు చేరవేయడం జరిగింది.

**ఆరోగ్య పరమైన సేవలు:**
**(అహ్మదియ్య ఆసుపత్రి వాగాదూగో)**

1997లో అద్దే భవనంలో సదుద్దేశంతో, మానవ సేవా దృక్పథంతో ఒక ప్రాథమిక డిస్పెన్సరీని ప్రారంభించడం జరిగింది. నేడు ఆ ప్రయాణం ఒక ఆసుపత్రి రూపాన్ని దాల్చి మన ముందు నిలబడింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 2004 నుండి ఈ ఆసుపత్రిని జమాఅత్ యొక్క స్వీయ ఆస్థి మరియు సెంట్రల్ మిషన్ హౌజ్ లో కొనసాగించడం జరుగుతుంది. 2004లో బుకీనాఫాసూ పర్యటనలో భాగంగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అహ్మదియ్య ఆసుపత్రిని ప్రారంభించారు.

**2021లో ఆసుపత్రి యొక్క నిర్వాహకం:**

కేవలం 2021లో ఆసుపత్రి యొక్క నిర్వాహణను గూర్చి సంక్షిప్తముగా ఇక్కడ పేర్కొనుచున్నాను. దీని ద్వారా ఈ ఆసుపత్రి ఏ స్థాయిలో మానవ సేవ చేస్తుందో అర్థమవుతుంది. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 9 మంది డాక్టర్లు, 16 మంది నర్సులు సేవలందిస్తున్నారు. వీరు గాకా 13 మంది మెటర్నటిలో పని చేస్తుండగా, ఫార్మసీలో పని చేయువారు, లెబర్టిలో పని చేయువారు కూడ అధిక సంఖ్యలో ఉన్నారు. వీరే గాకుండా 44 మంది పర్యవేక్షణ డాక్టర్లు ఉన్నారు. ఇప్పటి వరకు గైనకాలజీ శాఖలో 20772 కేసులను పరీక్షించి తగిన వైద్య చికిత్సలను అందించడం జరిగింది. 1273 డెలివరి కేసులలో మరియు 106 క్యాన్సర్ కేసులలో ఆపరేషన్ చేయడమైనది. 1950 మంది గర్భిణి మహిళలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. 4161 మంది నవజాతి శిశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం మొత్తం 77358 రోగులకు వైద్యం అందించడం జరిగింది.

**కరోనా వ్యాక్సినేషన్ సేంటర్లు:-**

దేశం మొత్తం మీద కేవలం 5 ఆసుపత్రులకు మాత్రమే కరోనా వ్యాక్సిన్ సెంటర్లను నిర్వహించు అనుమతిని ప్రభుత్వం ఇచ్చింది. ఈ 5 ఆసుపత్రులలో అహ్మదియ్య ఆసుపత్రి ఒకటికాగా మిగిలిన నాలుగు క్రైస్తవ మిషనరీలకు చెందిన ఆసుపత్రులు ఉన్నాయి.

**రక్తదాన శిభిరాలు:-**

ప్రతి సంవత్సరం బుకీనాఫాసూకు చెందిన అన్ని రీజన్లలో రక్త దాన శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణముగా ఈ ప్రత్యేక కార్యక్రమాలకు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఉప శాఖల వారు ఎల్లప్పుడు ముందుంటారు. ఈ సేవలలో బుకీనాఫాసూ జమాఅత్కు ఎంత గొప్ప పేరు ఉన్నదనగా, ప్రతి సంవత్సరం చుట్టు ప్రక్కల ఆసుపత్రి వారందరు వారికి రక్తం అవసరం వచ్చినప్పుడు జమాఅత్ అహ్మదియ్య ఆసుపత్రినే రక్తం కోసం సంప్రదిస్తారు. ప్రతి సంవత్సరం 500లకు పైగా రక్తపు ప్యాకెట్స్‌ను పంపిణి చేయడం జరుగుతుంది.

**ఉచిత కంటి ఆపరేషన్:-**

2005 చివరిలో ముకర్రం మహ్మూద్ నాసిర్ సాఖిబ్ గారు అమీర్ జమాఅత్ బుకీనాఫాసూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధికి ఒక లేఖ వ్రాస్తూ బుకీనాఫాసూలో 50 ఉచిత కంటి ఆపరేషన్లకు అనుమతిని కోరారు. అందుకు హుజూర్ అన్వర్ గారు 50కి బదులుగా 100 ఉచిత కంటి ఆపరేషన్లకు అనుమతిని ఇచ్చారు. ఏప్రిల్ 2006 వరకు 100 కంటి ఆపరేషన్లు పూర్తి అయినా తరువాత మరల మరో 100 కంటి ఆపరేషన్లకు అనుమతిని కోరగా హుజూర్ అన్వర్ గారు అనుమతిని ఇచ్చారు. ఆ తరువాత జల్సా సాలాన ఇంగ్లాండ్ సమయంలో కార్యాలయ భేటి సందర్భముగా సయ్యదినా హుజూర్ అన్వర్ గారు ముకర్రం అమీర్ సాహెబ్ గారికి ఆపరేషన్ల పరంపరను కొనసాగిస్తూ ఉండండి అని సూచనలు ఇచ్చారు. ఆ తరువాత నుండి నిరంతరం ఈ సేవ కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే వస్తున్నాము. నేటి వరకు 15000ల ఉచిత కంటి ఆపరేషన్లను పూర్తి చేయడం జరిగింది.

**(మస్రూర్ కంటి ఇన్స్టూట్యూట్)**

ఉచిత కంటి ఆపరేషన్లతో ప్రారంభమైన ఈ నిరంతర పుణ్య కార్యమును అల్లాహ్ తాలా ఎంతగా అనుగ్రహించాదనగా దాని ఫలితముగా ఒక పెద్ద కంటి ఆసుపత్రిని నిర్మించే కార్యాచరణకే శ్రీకారం చుట్టింది. ఈ ప్రణాళికను సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అమోదించి, అనుమతించారు. ఆపై ఈ నిర్మాణ బాధ్యతలను మజ్లిస్ అన్సారుల్లాహ్ యు.కేకు అప్పగించారు. 2017లో ప్రణాళిక ప్రకారం ఈ ఆసుపత్రి శంఖుస్థాపన బుస్తానే మహ్దిలో చేయడం జరిగింది. ఈ భవనాన్ని మస్రూర్ ఐ ఇన్స్టూట్యూట్ పేరున నిర్మించడం జరిగింది. ఈ ఆసుపత్రి ఈ ప్రాంతంలోనే తమ సేవల దృష్ట్యా చాలా పేరుగడించింది. అధునాత సౌకర్యాలతో తీర్చిదిద్దబడింది. బుస్తానే మహ్దిలోని 3 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంను ఈ ఆసుపత్రి కొరకు కేటాయించడం జరిగింది. ఆ విస్తీర్ణంలోనే ఒక అందమైన భవనాన్ని నిర్మించడం జరిగింది.

**హ్యూమానిటి ఫస్ట్ సేవలు:**

బుకీనా ఫాసూలో ఉగ్రదాడుల వలన లక్షలాది మంది నిరాశ్రయులై, ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల దయాదక్షణ్యాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆయా కుటుంబీకుల సహాయార్థం కోసం హ్యూమానిటి ఫస్ట్ ద్వారా బుకీనాఫాసూలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో వారిలో నిత్యవసరల వస్తువులను, అహార పదార్థాలను, దుస్తువులను పంచిపెట్టడం జరిగింది. ఇవియే గాకా వారి వారి అవసరాల దృష్ట్యా తగిన సమగ్రిని కూడ వారికి సమకూర్చడం జరిగింది. కేవలం రెండు సంవత్సరాలలోనే కొన్ని టన్నుల అహార పదార్థాలను మరియు ఇతర నిత్యవసర వస్తువులను అట్టి నిరాశ్రయులకు అందించడం జరిగింది.

**వాగాదూగోలో హ్యూమానిటి ఫస్ట్ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం:**

బుకీనాఫాసూ యొక్క రాజధాని నగరం వాగాదూలో హ్యూమానిటి ఫస్ట్ ఆధ్వర్యంలో 2002 నుండి కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరం మొత్తం ఈ కేంద్రములో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. వందలాది మంది పురుషులు, స్త్రీలు ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రము నుండి శిక్షణను పూర్తి చేసుకొని జీవనోపాధిని ఏర్పాటు చేసుకుంటున్నారు. 2004లో హుజూర్ అన్వర్ గారి పర్యటనలో భాగంగా హజ్రత్ భేగం సాహెబా మద్ద జల్లహ్ గారు వాగాదూగో లో 50 మందికి మరియు బూబూ జలాసూలో 10 మందికి కుట్టు మిషన్లను బహుమానంగా పంపిణి చేశారు.

హ్యూమానిటి ఫస్ట్ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రము కేవలం విజయ పథములో నడవడమే గాకుండా అభివృద్ధిలో దూసుకపోతుంది. కోవిడ్-19 సమయంలో నలువైపుల మాస్కులకు కొరత ఏర్పడగా, వాటిని నిలువ చేసుకున్న వారు అధిక ధరలకు విక్రయించసాగారు. ఇలాంటి పరిస్థితులలో హ్యూమానిటి ఫస్ట్ తరుపున ఈ శిక్షణా కేంద్రములో మాస్కులను కుట్టించే పనిని చేపట్టి ప్రజలకు ఉచితముగా ఆయా మాస్కులను పంచిపెట్టడం జరిగింది.

శిక్షణా కేంద్రము యొక్క పని ప్రామాణికతను, ప్యాకింగ్ విధానాన్ని చూసి కొన్ని సంస్థల వారు స్వచ్ఛంధ సంస్థల వారితో కలిసి మాస్కుల తయారికి ఆదర్డు కూడ ఇచ్చారు. శిక్షణా కేంద్రములోని వ్యక్తులు రాత్రింభవళ్ళు కష్టపడి వేలాది సంఖ్యలో అందమైన మాస్కులను తయారు చేసి వారికి సమయానికి అందించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ 2004 నాటి పర్యటనలో హ్యూమానిటి ఫస్ట్ పనులను పరిశీలించిన తరువాత విజిటింగ్ బుక్‌లో ఈ విధముగా వ్రాసారు:

"మాషా అల్లాహ్! హ్యూమానిటి ఫస్ట్ ద్వారా చాలా మంచి కార్యక్రమాలు చేపట్టుతున్నారు. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు గతంలో కన్న ఎక్కువగా మానవ సేవ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్. "

సమాప్తం.







జల్సా సాలాన ఇంగ్లాండ్ 2022 సం॥ను పురస్కరించుకొని దివి 05 ఆగష్టు 2022న హుజూర్ అన్వర్ గారు అహ్మదియ్య పతాకమును ఎగరవేస్తున్న దృశ్యం.

జల్సా సాలాన ఇంగ్లాండ్ 2022 సం॥ను పురస్కరించుకొని దివి 06 ఆగష్టు 2022న మధ్యాహ్నం సభికులను ఉద్దేశించి హుజూర్ అన్వర్ గారు ప్రసంగిస్తున్న దృశ్యం.







దివి 21 ఆగష్టు 2022 న ఇస్లామాబాద్, ఇంగ్లాండ్ నుండి ఎంటిఏ ఇంటర్నేషనల్ ద్వారా హుజూర్ అన్వర్ గారు జల్సా సాలాన జర్మనీయొక్క ముగింపు సమావేశంలో సభికులను ఉద్దేశించి ప్రసంగించుతూ మరియు దుఆ చేయించుతూ ఉన్న దృశ్యం.






దివి 13 మార్చి 2022న సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య టెక్సాస్ (అమెరికా) సభ్యులతో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశపు దృశ్యం.






దివి 22 మే 2022న మజ్లిస్ షురా ఇంగ్లాండ్ సభ్యులను ఉద్దేశించి హుజూర్ అన్వర్ ప్రసంగిస్తున్న దృశ్యం.

The God Summit 2022 కొరకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రత్యేక సందేశాన్ని అందిస్తున్న దృశ్యం.

EDITOR: SYED RASOOL NIYAZ
SUB-EDITOR: MUHAMMAD AKBAR
Mobile: +9199486 92101
e-mail: badarqadian@gmail.com
www.alislam.org/badr

Registered with the registrar of the newspapers for India at PUNTEL/2016/68817

ہفت روزہ بدر قادیان

**Weekly BADAR Qadian**

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 71 Thursday 22 - 29 - December - 2022 Issue. 51 - 52

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
SUBSCRIPTION
ANNUAL: Rs.650/-

Humanity First
*Serving Mankind*

ھو الشافی
We Treat Allah Heal
NOOR HOSPITAL
نور ہسپتال
QADIAN
1917 - 2017
100 Years Celebration
Serving Humanity Since Hundred Years

TAHIR HEART INSTITUTE

IAAAE
INTERNATIONAL ASSOCIATION OF AHMADI ARCHITECTS & ENGINEERS

FOOD SECURITY

GIFT SIGHT

ORPHAN CARE

WATER FOR LIFE

GLOBAL HEALTH

DISASTER RELIEF

COMMUNITY CARE

KNOWLEDGE FOR LIFE



Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Hafiz Syed Rasool Niyaz